నవతెలంగాణ
1
హన్మకొండ,వరంగల్, జయశంకర్, ములుగు, జనగామ, మహబూబాబాద్
ఆదివారం 30 ఏప్రిల్ 2023

ప్రతిమ హాస్పటల్ సేవలు అభినందనీయం



నవతెలంగాణ-రాయపర్తి

గ్రామీణ ప్రాంతాల్లో ప్రజలకు ప్రతిభ హాస్పిటల్ చేస్తున్న సేవలు అభినందనీయమని బిఆర్ఎస్ పార్టీ జిల్లా నాయకుడు బిల్లా సుధీర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రాగన్నగూడెం గ్రామంలో ప్రతిమ హాస్పిటల్ యాజమాన్యం మెడికల్ క్యాపు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ప్రతిమ హాస్పిటల్ నిర్వాహకులు ఇలాటి సేవ కార్యకర్తలు ఇకపై కూడా చేపట్టాలని సూచించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ రెంటాల గోవర్ధన్ రెడ్డి, తదితరులు పాల్గొన్నారు.

రాజకీయ పార్టీ ప్రతినిధులతో కలెక్టర్ సమీక్ష



నవతెలంగాణ-వరంగల్

ఎన్నికల కమిషన్ ఆదేశాలను పాటిస్తూ శనివారం రోజున కలెక్టర్ ఛాంబర్ లో జిల్లాలోని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులతో జిల్లా కలెక్టర్ ప్రావిణ్య సమావేశం ఏర్పాటు చేశారు.ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఫోటో సిమిలర్ ఎంట్రీస్ మరొకసారి సరి చూసుకొని సవరణలకు చర్యలు తీసుకుంటున్నట్లు వారికి తెలిపారు. మొదటి విడతలో మొత్తం 13526 డిలీషన్లు లో 3356 డూప్లికేట్, ఫొటో సిమిలర్ ఎంట్రీస్ డిలీట్ చేసినవి మరొక్క సారి చుడడం జరుగుతుందని చెప్పారు, త్వరలోనే పూర్తి చేయబడుతాయని పేర్కొన్నారు.రెండో విడత లో, ఫోటో సిమిలర్ ఎంట్రీస్ 19,505 వచ్చినవని ఫీల్డ్ వెరిఫికేషన్ జరుగుతుందని చెప్పారు. జిల్లాలో గల నియోజ కవర్గ స్థాయి అధికారులకు ఎలక్ట్రోలు రిజిస్ట్రేషన్ అధికారులను ప్రతివారం రాజకీయపార్టీ నాయకులతో సమావేశపరిచి సమస్యలు చర్చించు కోవాలన్నారు.1.1.1900 పుట్టు సంవత్సరం ఓటర్ల జాబితా కూడా మరల వెరిఫికేషన్ చేస్తున్నామని చెప్పారు.ఏప్రిల్ వరకు వచ్చిన క్లైమ్ అబ్జెక్షన్స్ కొత్త బీఎల్ఓ ఆప్‌లో అప్డేట్ చేయడం జరుగుతుందన్నారు. మరణించిన ఓటర్స్ ఎక్కువగా ఉన్నారని వారిని తొలగించాలని వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు కలెక్టర్ కి వివరించా రు. ఇలాంటి ఇతర డిలీషన్లకు అర్హత ఉన్న సమా చారము ఏమైనా వివిధ రాజకీ య పార్టీ ప్రతిని ధుల దష్టి కి వస్తె, వెంటనే తెలియజేయ వలసింది గా కలెక్టర్ కోరారు.1జూన్ 2023 నుండి ఈవీఎం ఫస్ట్ లెవెల్ చెకింగ్ వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధు ల సమక్షంలోచేయడం జరుగుతుందన్నారు. 2018 అసెంబ్లీ ఎన్నికలలో ఎక్కడైతే తక్కువ పెర్సెంటేజ్ ఓట్లు నమోదు అయిన పోలింగ్ కేంద్రాలను గుర్తిం చి సీప్ ఆక్టివిటీ ద్వారా చర్యలు తీసుకుంటున్నట్లు అందులో వివిధ రాజకీయ పార్టీ ప్రతినిధులు కూడా పాల్గొనాలని కోరారు.

కుక్కల నియంత్రణకు పటిష్ట ప్రణాళికలు

మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

వరంగల్ మహానగరంలో కుక్కలు దాడులు చేయకుండా నియంత్రించుటకు పటిష్ట కార్యాచరణ ప్రణాళికను రూపొందించడం జరిగిందని నగర మేయర్ గుండు సుధారాణి అన్నారు. శనివారం బల్దియా ప్రధాన కార్యాలయంలో చీఫ్ మెడికల్ అండ్ హెల్త్ ఆఫీసర్, వెటర్నరీ అధికా రులతో సమావేశమై ప్రణాలికను సమర్ధవంతంగా అమలు చేయుటకు పలు సూచనలు చేశారు. ఈ సందర్భంగా మేయర్ మాట్లాడుతూ ప్రస్తుతం గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా 37వేల కుక్కలు ఉన్నట్టు అంచనా వేయడం జరిగిందన్నారు.వీటి సంఖ్య పెరగకుండా నియంత్రించుటకు గాను చింతగట్టులోని కుక్కల కుటుంబ నియంత్రణ కేంద్రంలో నెలకు సుమారు 600 శస్త్ర చికిత్సలు చేయడం జరుగుతున్నదని, వీటీ సంఖ్యను పెంచుటకు గాను మరొక అనిమల్ బర్త్ కంట్రోల్ సెంటర్ ఏర్పాటుకు వెంటనే ప్రతిపాదనలు సిద్ధం చేయాలని ఇంజనీరింగ్ అధికారులను ఆదేశిం చారు.ప్రణాళిక బద్దంగా అన్ని కుక్కలకు యాంటీ రాబిస్ వ్యాక్సినేషన్ వేయాలన్నారు.చర్మ సంబంధ ఇతర వ్యాధిగ్రస్తులైన కుక్కల చికిత్స కొరకు ప్రత్యేకంగా కేర్ సెంటర్ ఏర్పాటు చేయాలన్నారు.గ్రేటర్ వరంగల్ వ్యాప్తంగా చర్మ ఇతర వ్యాధులుసోకిన కుక్కలను సంబంధిత కార్పొరేటర్ల సమన్వయంతో గుర్తించి కేర్ సెంటర్‌కు తరలించి చికిత్స చేయాలని ఆదేశించారు. వేస విలో అధిక సంఖ్యలో కుక్కలు ఉన్న ప్రాంతాల్లో, స్లం ఏరియాలల్లో వారి దాహం తీర్చు టకు నీటి తొట్టెలు ఏర్పాటు చేయాలన్నారు. ఈసమీక్షలో సీఎం హెచ్ ఓ డాక్టర్ రాజేష్, వెటర్నరీ అధికారి డాక్టర్ గోపాల్ రావు, డీఈ రవికుమార్ తదితరులు పాల్గొన్నారు.

నగర సమస్యలపై పోరాడాలి



నవతెలంగాణ-మట్టెవాడ

దినదినాభివద్ధి చెందుతున్న వరంగల్ పట్టణంలో రెక్కాడితే డొక్కాడని పేదల సంఖ్య విపరీతంగా పెరుగుతున్నదని భారత మార్క్సిస్టు కమ్యూనిస్టు పార్టీ (ఐక్య)- ఎంసిపిఐ(యు) వరంగల్ నగర కార్యదర్శిగా కామ్రేడ్ సుంచు జగదీశ్వర్ కేంద్ర కమిటీ సభ్యులు గోనె కుమారస్వామి, జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్‌లు అన్నారు. ఎంసిపిఐ(యు) వరంగల్ నగర కమిటీ సమావేశం కామ్రేడ్ గోరంటాల శరత్ బాబు అధ్యక్షతన వరంగల్ అండర్ బ్రిడ్జి ప్రాంతంలోని ఓంకార్ భవన్‌లో శనివారం నిర్వహించారు ఈ కార్యక్రమాన్ని ఉద్దేశించి వారు మాట్లాడుతూ రోజురోజు నగరం పెరిగిపోతుందని కానీ సమస్యల పరిష్కారం మాత్రం రోజురోజుకు తగ్గిపోతున్నదని, మరోవైపు పాలకుల విధానాల మూలంగా నిత్యావసర వస్తువుల ధరలు సైతం భారీగా పెరిగాయని ఇలాంటి స్థితిలో ఎంత కష్టపడ్డా నగర పేదమధ్యతరగతి ప్రజల కనీస అవసరాలు తీరడం గగనంగా మారిందని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు ఎన్నికల ముందు అనేక హామీలు ఇచ్చి అమలు విస్మరించారని ఇలాంటి పరిస్థితుల్లో వరంగల్ నగర అభివద్ధి కోసం ప్రజా సమస్యల పరిష్కారం కోసం ప్రజా ఉద్యమాలే ఏకైక శరణ్యమని అందుకోసం పార్టీ వరంగల్ నగర కమిటీ కషి చేయాలని పిలుపునిచ్చారు. అనంతరం ఇప్పటివరకు నగర కార్యదర్శిగా పనిచేసిన కామ్రేడ్ గడ్డం నాగార్జునను రిలీవ్ చేస్తూ నూతన కార్యదర్శిగా కామ్రేడ్స్ సుంచు జగదీశ్వర్ ను ఏకగ్రీవంగా ఎన్నుకున్నట్లు పార్టీ జిల్లా కార్యదర్శి పెద్దారపు రమేష్ ప్రకటించారు. ఈ సమావేశంలో పార్టీ జిల్లా సహాయ కార్యదర్శి నర్ర ప్రతాప్ రాష్ట్ర కమిటీ సభ్యులు గడ్డం నాగార్జున నగర కార్యదర్శి చెంచు జగదీశ్వర్ జిల్లా నగర కమిటీ సభ్యులు ఐతం నాగేష్ రాయినేని ఐలయ్య

ప్రభుత్వ ఆస్తులను అమ్ముతున్న కేంద్ర ప్రభుత్వం

సామాన్యుడు ప్రయాణించలేని స్థితిలో రైల్వే

రైల్వే పరిశ్రమల ఏర్పాటుకు ఉద్యమిస్తాం

ప్రభుత్వ చీఫ్‌విప్ దాస్యం వినయ్‌భాస్కర్



నవతెలంగాణ-కాజీపేట

కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వం ప్రైవేట్ వ్యక్తులకు ప్రభుత్వ రంగ సంస్థలను అమ్ముతుందని, రైల్వే ప్రైవేటీకరణ ద్వారా సామాన్యుడు రైళ్లలో ప్రయాణించలేని స్థితిలో రైల్వే ఉందని రాష్ట్ర ప్రభుత్వ చీఫ్ విప్ దాస్యం వినయ్ భాస్కర్ అన్నారు. శనివారం కాజీపేట రైల్వే జంక్షన్ మీదుగా వెళుతున్న గంగా పుష్కరాల యాత్ర భారత్ గౌరవ్ పర్యటన రైలును ఎమ్మెల్యే వినయ్భాస్కర్ జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ భారతదేశ చారిత్రాత్మకమైనదని, దేశంలో నదులు దేవాలయాలు ప్రసిద్ధి చెందిన ప్రాంతాలు ఉన్నాయని, ప్రజల సందర్శన కోసం ఏర్పాటుచేసిన గంగా పుష్కర యాత్ర భారత్ గౌరవ్ రైలులో సందర్శించవచ్చన్నారు. కేంద్రంలో ఉన్న బిజెపి ప్రభుత్వ రంగ సంస్థలను పరిరక్షించాల్సిన బాధ్యత తీసుకోవాల్సిందిపోయి రైల్వే తో పాటుగా ప్రభుత్వ రంగ సంస్థలను అంబానీ ఆదానిలకు అమ్ముతున్నారని, రైల్వే ప్రైవేట్ చేయడంతో రైల్వే స్టేషన్లలో రైళ్లను రద్దు చేయడం బాధాకరమన్నారు. సామాన్యుడు ప్రయాణించలేని పరిస్థితిలో ప్రస్తుతం రైల్వే ఉందన్నారు. ఆనాటి ప్రభుత్వాలు తీసుకున్న నిర్ణయాలతో కాజీపేట ప్రాంతానికి అన్యాయం జరుగుతూ కాజీపేట రైల్వే జంక్షన్ విలవిల బోతుందన్నారు. తెలంగాణ విభజన చట్టంలో కాజీపేట ప్రాంతానికి కోచ్ ఫ్యాక్టరీ అంశాన్ని పొందుపరచగా పరిశ్రమ కేటాయింపు విషయంలో బిజెపి ప్రభుత్వం నిర్లక్ష్యం వహిస్తుందన్నారు. కాజీపేటలో రైల్వే పరిశ్రమల ఏర్పాటు కొరకు దేవాదాయ శాఖ భూమిని కేటాయించి రైల్వేకు అప్పగించిందన పనులను ప్రారంభించడం లేదన్నారు. కోచ్ ఫ్యాక్టరీ ఏర్పాటు కొరకు రాష్ట్ర ప్రభుత్వం అవసరమైన భూమిని కేటాయించడానికి సిద్ధంగా ఉందని, ముఖ్యమంత్రి కెసిఆర్ సారథ్యంలో రైల్వే పరిశ్రమల ఏర్పాటు కొరకు, ఉమ్మడి వరంగల్ జిల్లాకు రావాల్సిన హక్కుల కొరకు కేంద్ర ప్రభుత్వం పై పోరాటం చేస్తామన్నారు. కాజీపేట ప్రాంతానికి పూర్వ వైభవం తీసుకొచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం కృషి చేస్తుందన్నారు. భారత్ గౌరవ్ రైలులో కాజీపేట నుండి 65 మంది ప్రయాణికులు బయలుదేరారని, 700 మంది రైలులో ప్రయాణిస్తారు, తొమ్మిది రోజులపాటు యాత్ర ఉంటుందన్నారు. ఈ కార్యక్రమంలో నగర మేయర్ గుండు సుధారాణి, గ్రంథాలయ చైర్మన్ అజీజ్ ఖాన్, కార్పొరేటర్ సంకు నర్సింగ్ రావు, మాజీ కార్పొరేటర్ జోరిక రమేష్, నాయకులు నార్లగిరి రమేష్ దువ్వ కనకరాజు, ఆర్టిఏ నెంబర్ కాటపురం రాజు, మహిముద్, సోనీ, స్టేషన్ మేనేజర్ తదితరులు పాల్గొన్నారు.

స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 పనులు

పకడ్బందీగా నిర్వహించాలి

జిల్లా కలెక్టర్ డాక్టర్ భవేశ్ మిశ్రా



నవతెలంగాణ-భూపాలపల్లి

జిల్లాలో గ్రామీణ ప్రాంతాల్లో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్-2023 సంబంధించి ధృవీకరణ పనులు పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ భవేశ్ మిశ్రా అన్నారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 పై శనివారం ప్రగతి భవన్‌లో మండల ప్రత్యేక అధికా రులు, ఎంపిడిఓ, ఎంపిఓలతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం నిర్దేశించిన 4అంశాలను మన జిల్లాలోని ప్రతి గ్రామంలో వందశాతం అమలు చేస్తున్నామని, వీటిని పరిశీలించేందుకు కేంద్ర బృందాలు జూలై మాసంలో వచ్చే అవకాశం ఉందని, ఎంపీడీవోలు, ఎంపీఓలు క్షేత్రస్థాయిలో గ్రామాలలో తనిఖీలు నిర్వహించి ఏవైనా చిన్న, చిన్న లోపాలు ఉంటే సరిచేయాలని సూచించారు. స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ 2023 క్రింద సాలిడ్ వేస్ట్ మేనేజ్మెంట్, గ్రే వాటర్ మేనేజ్మెంట్, విజువల్ క్లీన్లినెస్ పై ప్రజలకు అవగాహన కల్పించడం వంటి అంశాలను పరిశీలించి మార్కులు అందించడం జరుగుతుందని, కేంద్ర ప్రభుత్వ మార్గదర్శకాలు మేరకు జిల్లాలోని గ్రామాలలో స్వీయ అంచనా ప్రకారం మనం గ్రామీణ ప్రాంతాల్లో చేసిన పనుల వివరాలు అప్లోడ్ చేశామని తెలిపారు.

కేంద్ర ప్రభుత్వం మూడు విభాగాలుగా గ్రామాలను విభజించిందని, రెండు వేల కంటే తక్కువ ఇల్లు ఉన్న గ్రామాలు, 2 వేలు నుంచి 5 వేల ఇండ్లు ఉన్న గ్రామాలు, 5 వేలకు పైగా ఇండ్లు ఉన్న గ్రామాలుగా విభజించిందని అన్నారు. మండల స్థాయిలో ప్రతి విభాగం నుంచి మొదటి 5 గ్రామాలను ఎంపిక చేసి జిల్లాకు ప్రతిపాదించాలని, అదే రీతిలో జిల్లా స్థాయి గ్రామాలను రాష్ట్రానికి, రాష్ట్రంలో ఎంపిక చేసిన ఉత్తమ గ్రామాలను కేంద్రానికి పురస్కారాల కోసం ప్రతిపాదనలు పంపడం జరుగుతుందని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం బృందాల తనిఖీ సమయంలో గ్రామాలలో ఎలాంటిపొరపాట్లురాకుండా జాగ్రత్త వహించాలని, ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణపైఅవగాహన కార్యక్రమాలు నిర్వహించాలని, గ్రామాలలో చేపట్టిన పనులపై ప్రతి ఒక్కరికి అవగాహన కలిగి ఉండాలని తెలిపారు. జిల్లాలో ఉన్న 241 గ్రామపంచాయతీలలో తడి, పొడి చెత్త వేరు, వేరుగా సేకరిస్తున్నా మని, ట్రాక్టర్ ద్వారా ప్రతిరోజూ చెత్త సేకరణ జరుగుతుందని, సేగ్రిగేషన్ షెడ్ నిర్మించామని, సామూహిక, వ్యక్తిగత ఇంకుడు గుంతలు, కిచెన్ గార్డెన్ ఏర్పాటు చేశామని, గ్రామాలలో స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్ పై అవగాహన కల్పించే విధంగా వాల్ పెయింటింగ్స్ వంటి అనేక కార్యక్రమాలను జిల్లాలో విజయవం తంగా అమలు చేశామని కేంద్ర బందాల తనిఖీ సమ యంలో వీటిని పకడ్బందీగా ప్రజెంట్‌చేయాల్సిన అవసరం ఉంటుందని అధికారులకు తెలిపారు. కేంద్ర ప్రభుత్వం ఓడిఎఫ్ ప్లస్ అంశంపై నిర్వహిం చిన శిక్షణ వీడియోను ప్రతి గ్రామంలో కనీసం 6 మంది అవగాహన కలిగి ఉండాలని, ప్రభుత్వ సిబ్బంది సంపూర్ణ అవగాహన కలిగి ఉండే విధంగా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులకు సూచించారు.ప్రతి మండల పరిధిలో వెంటనే సర్పంచులు, పంచాయతీ కార్యదర్శులు సిబ్బందితో సమావేశం నిర్వహించి స్వచ్ఛ సర్వేక్షన్ గ్రామీణ్2023పై అవగాహన కల్పించాలని, ఆదేశించారు. ఈ సమావేశంలో జిల్లా గ్రామీణ అభివద్ధి అధికారి పురుషోత్తం, జెడ్పీ సి.ఈ.ఓ. విజయలక్ష్మి, మండల ప్రత్యేక అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీఓలు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

జేఈఈ (మెయిన్)-2023 లో ఎస్సార్ ప్రభంజనం

ఎస్సార్ విద్యాసంస్థల చైర్మన్ వరదారెడ్డి



నవతెలంగాణ-హన్మకొండ

దేశంలోకెల్లా అత్యంత ప్రతిష్టాకరమైన జేఈఈ (మెయిన్స్) 2023లో ప్రవేశానికి శనివారం వెలు వడిన ఫలితాలలో ఎస్సార్ విద్యాసంస్థలకు చెందిన విద్యార్థులు అద్భుతమైన విజయాలు సాధించి జాతీయ స్థాయిలో మరోసారి ప్రభంజనం సృష్టించా రని ఎస్సార్ విజయపతాకాన్ని ఎగురవేశారని తమ విద్యార్థులు అద్భుతంగా రాణించి తమ సత్తాచాటారని ఎస్ఆర్ విద్యాసంస్థల చైర్మన్ ఎనగందుల వరదారెడ్డి తెలిపారు. శనివారం జేఈఈ 2023 ఫలితాలు ప్రకటించిన అనంతరం హనుమకొండ కాకాజీ కాలనీ లోని ఎస్సార్ కాలేజీ ఆవరణలో వరదరెడ్డి విలేకరుల సమావేశంలో మాట్లాడారు.

ముందుగా జేఈఈ ఫలితాల్లో అద్భుత విజయాలను సాధించిన విద్యార్థులను అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ఎస్సార్ విద్యా సంస్థల విద్యార్థులు ఎస్ఎస్సి నుండి మొదలుకొని ఇంటర్మీడియట్, బీటెక్, నీట్, ఐఐటి మొదలైన ఫలితాల్లో అద్భుత విజయాలు సాధిస్తున్నారని ఈ రోజు వెలువడిన ఫలితాల్లో ఎస్సార్ విద్యాసంస్థలకు చెందిన చెందిన బి సమీత్ (REGINO:230310369648) జాతీయస్థాయిలో రిజర్వేషన్ కేటగిరిలో 7వ ర్యాంకు సాధించాడని మరియు సాత్విక్ (REGI NO:230310130537) రిజర్వేషన్ కేటగిరిలో 20వ ర్యాంకు మరియు చవన్ అఖిల (REGI NO:230310445942) రిజర్వేషన్ కేటగిరిలో 22వ ర్యాంకు సాధించాలని కె.శ్రీవర్షిత్ (REGI NO:230310487026) రిజర్వే షన్ కేటగిరిలో 34వ ర్యాంకు సాధించి ఎస్సార్ కీర్తి ప్రతిష్టలను జాతీయ స్థాయిలో నిలబెట్టారని, జూన్ 4న జరిగే జేఈఈ అడ్వాన్స్ 2023 ఇప్పటి వరకు 2786 మందికి పైగా విద్యార్థులు అర్హత సాధించి ఎస్సార్ విజయ పతాకాన్ని ఎగరవేశారు అని అన్నారు. వీటితోపాటు ఓపెన్ మరియు అన్ని కేటగిరీలు కలిపి జాతీయస్థాయిలో వరుసగా 44 ,48 ,92 109, 118 ,167, 167, 203 ,232, 322 ,343, 357 ,372 ,403, 419, 458 ,481 ,497, 522 528 ,557 ,563 ,634, 651, 679, 728 ,747 770 ,780,784 మరియు ఎన్నో ర్యాంకులు సాధించారని అన్నారు.

ఈ అద్భుత విజయాలకు అధ్యాపకుల కషి, విద్యార్థుల ప్రతిభ, తల్లిదండ్రుల నమ్మకమే కారణమని ఈ సందర్భంగా అధ్యాపకులకు కూడా కృతజ్ఞతలు తెలిపారు. ఈ సమావేశంలో ఎస్సార్ విద్యాసంస్థల డైరెక్టర్లు మధుకర్ రెడ్డి సంతోష్ రెడ్డి మరియు కాలేజీ అధ్యాపకులు విద్యార్థుల తల్లిదండ్రులు పాల్గొన్నారు.

కార్యకర్తల కుటుంబాలకు అండగా ఉంటా

పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి



నవతెలంగాణ-ఆత్మకూర్

బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే కార్యకర్తల,నాయకుల కుటుంబాలను ఆర్థికంగా ఆదుకుంటు అండగా ఉంటామని పరకాల ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్నారు. శనివారం ఆత్మకూరు మండలానికి చెందిన బిఆర్ఎస్ నాయకులు జన్ను సాంబయ్య సతీమణి రమాదేవి అనారోగ్యంతో మరణించిన విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి హుటాహుటిన చేరుకొని మతురాలి భౌతిక దేహం పై పూల మల వేసి నివాళులు అర్పించారు.జన్ను సాంబయ్య ను ఓదార్చి ప్రగాఢ సంతాపాన్ని తెలియచేస్తూ మీ కుటుంబానికి అండగా ఉంటా ఆర్థికంగా ఆదుకుంటానని ఎమ్మెల్యే భరోసా ఇచ్చారు. బిఆర్ఎస్ పార్టీ కోసం పనిచేసే నాయకులు, కార్యకర్తల కుటుంబాల కష్ట సుఖాలలో పాలుపంచుకొని ఆర్థికంగా ఆదుకొని అండగా ఉంటానని అన్నారు. ఎవరికీ ఏ కష్టం వచ్చిన 24 గంటలు అందుబాటులో ఉండి ప్రజా సేవ చేయడమే నా ధ్యేయంగా పెట్టుకున్నానని అన్నారు.ఎమ్మెల్యే తో పాటు బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు ఎనుకతల్లా రవీందర్,మండల పార్టీ అధ్యక్షులు లేతాకుల సంజీవ రెడ్డి,రాష్ట్ర యువ నాయకులు వంగాల భగవాన్ రెడ్డి, వైస్ ఎంపీపీ సుధాకర్ రెడ్డి,ఆత్మకూరు మార్కెట్ కమిటీ చైర్మన్ బొల్లబోయిన రధా రవి యాదవ్, సర్పంచ్ అర్షం బలరాం,ఎంపీటీసీలు అర్షం వరుణ్ గాంధీ,గ్రామ అధ్యక్షులు పాపని రవీందర్,మండల నాయకులు పెరుమాండ్ల బిక్షపతి,నత్తి దేవేందర్, రేవూరి ప్రవీణ్ రెడ్డి,పొగాకుల సంతోష్ తదితరులు ఉన్నారు.

ప్రభుత్వ పథకాలను ప్రజల్లోకి తీసుకువెళ్లాలి

సమీక్షలో ఎమ్మెల్యే నన్నపునేని నరేందర్



నవతెలంగాణ-మట్టెవాడ

డివిజన్ల వారీగా కార్పొరేటర్లు కార్యకర్తలను సమన్వయ పరుచుకుంటూ ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజల్లోకి తీసుకు వెళ్లాలని వరంగల్ తూర్పు ఎమ్మెల్యే నాన్నపునేని నరేందర్ కార్పొరేటర్లకు సూచించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలోని అన్ని డివిజన్ల కార్పొరేటర్లతో సమీక్ష సమావేశాన్ని శనివారం ఏ ఎస్ ఎం కళాశాల వద్దనున్న నూతన క్యాంపు కార్యాలయంలో నిర్వహించారు. వరంగల్ తూర్పు నియోజకవర్గంలో పూర్తయిన,పూర్తికావస్తున్న,చేపట్టాల్సిన అభివద్ధి పనుల,పార్టీ బలోపేతం,లీడర్ కార్యకర్తల మధ్య సమన్వయం, ప్రభుత్వ పథకాలు, డివిజన్ల వారిగా నియోజవర్గంలో జరిగిన అభివద్ధిని ప్రజల్లోకి తీసుకెళ్తూ పార్టీ బలోపేతానికి చేపట్టాల్సిన చర్యలు,కార్యకర్తల సమన్వయం,అభివద్ధి పనులు ప్రజలకు వివరించాల్సిన తీరుపై కార్పొరేటర్లతో ఎమ్మెల్యే ఖులంకషంగా చర్చించి దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ డివిజన్ల వారీగా ఏవైనా సమస్యలు ఉంటే త్వరగా పరిష్కరించుకునేలా ముందుకు వెళ్లాలని అభివృ ద్ధి కార్యక్రమాలను ఎట్టి పరిస్థితుల్లో ఆపకూడదని ఆదేశించారు. ఏవైనా సమస్య లు ఉంటే వెంటనే తన దృష్టికి తీసుకువచ్చి సమస్యలు పరిష్కారం చేసుకునే విధంగా నడుచుకోవాలని అభివృద్ధి పనులు కొనసాగిస్తూనే చేసిన అభివద్ధిని ప్రజల్లోకి బలంగా తీసుకువెళ్లాలని పార్టీ కార్యకర్తలను కాపాడుకుంటూ వారిని సమన్వయ పరుచుకుంటూ ముందుకు వెళ్లాలని అన్నారు ఈ కార్యక్రమంలో వివిధ డివిజన్ల కార్పొరేటర్లు టిఆర్ఎస్ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

నిరుపేదలకు అండగా రాష్ట్ర ప్రభుత్వం : ఎమ్మెల్యే

జీవో నెం.58 ద్వారా అర్హులందరికీ ఉచితంగా ఇళ్ల పట్టాలు



నవతెలంగాణ-కాజీపేట

నిరుపేదల సంక్షేమమే లక్ష్యంగా, బడుగుబలహీనవర్గాల అభివద్దే ధ్యేయంగా తెలంగాణ ప్రభుత్వం, ముఖ్యమంత్రి కేసీఆర్ కషి చేస్తున్నారని వర్ధన్నపేట నియోజకవర్గ శాసనసభ్యులు అరూరి రమేష్ అన్నారు. నియోజకవర్గ పరిధిలోని 46వ డివిజన్ మడికొండ ఎమ్మెన్నార్ నగర్‌లలో ఎమ్మెల్యే అరూరి రమేష్ శనివారం పర్యటించారు. ప్రభుత్వ స్థలలో గుడిసెలు వేసుకొని నివాసం ఉంటున్న ప్రజలను సమస్యలు అడిగి తెలుసుకున్నారు.అనంతరం ఆయన మాట్లాడుతూ పేద ప్రజలకు అండగా బిఆర్ఎస్ ప్రభుత్వం ఉంటుందన్నారు. ప్రభుత్వ స్థలాల లో గత కొన్ని సంవత్సరాలుగా గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ప్రజలందరికీ జీవో 58 ద్వారా ఉచితంగా ఇండ్లపట్టాలు అందిస్తామన్నారు. అర్హులైన ప్రతి ఒక్కరు ఇళ్లపట్టాల కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.

కాలనీలలో సిసి రోడ్లు, డ్రైన్లు, ఇంటిం టికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు, ఇంటి నెంబర్లు ఏర్పాటు చేసినట్లు తెలిపారు. రాష్ట్రంలో అన్నివర్గాల ప్రజల కళ్లల్లో ఆనందం చూడాలనే సంకల్పంతో తెలంగాణ ప్రభుత్వం పని చేస్తోందని, గుడిసెవాసుల సొంత ఇంటి కళను సాకారం చేసే దిశగా తమ వంతు కషి చేస్తానన్నారు. గత కొన్ని సంవత్సరాలుగా ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకొని నివసిస్తున్న ఎమ్మెన్నార్ ప్రాంతాన్ని సందర్శించడం జరిగింది అన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ మునిగల సరోజన కరుణాకర్, డివిజన్ అధ్యక్షులు బొల్లికొండ వినోద్ కుమార్, మెట్టుగుట్ట చైర్మన్ దువ్వనవీన్, నాయకులు ఉపేందర్, కష్ణమూర్తి, కుమార్‌బాబు, రవీందర్, కుమార్‌రాజ్, రాజన్ బాబు తదితరులు పాల్గొన్నారు.

పోరుబాటలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు



నవతెలంగాణ-ఖానాపురం

రాష్ట్రంలోని గ్రామపంచాయతీలో పనిచేయుచున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు వారి ఉద్యోగాలను క్రమబద్ధీకరించాలని ప్రభుత్వంపై పోరుబాటకు దిగారు. 2018లో నోటిఫికేషన్ ద్వారా పరీక్ష నిర్వహించి 2019 సంవత్సరం ఏప్రిల్ నెలలో అర్హులైన జూనియర్ పంచాయతీ కార్యదర్శులను మూడు సంవత్సరాల ప్రొహిబిషన్ పిరియడ్ అగ్రిమెంట్ తో ప్రభుత్వం వారిని ఉద్యోగాలలోకి తీసుకున్నారు. ప్రొహిబిషన్ సమయంలో 15000 గౌరవ వేతనం తీసుకొని గ్రామాలలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా తమ విధులు నిర్వర్తించారు. గ్రామాల అభివృద్ధిలో పంచాయతీ కార్యదర్శి కీలక పాత్ర పోషించి, పల్లెలన్నీ పచ్చదనంతో, పరిశుభ్ర వాతావరణంతో వెలుగులోకి వచ్చాయి. ఇటీవల కాలంలో రాష్ట్రం జాతీయ పంచాయతీ అవార్డులను పొందుటలో పంచాయతీ కార్యదర్శిల పాత్ర ఎంతో ఉంది. కాగా ప్రభుత్వం మూడు సంవత్సరాల ప్రొహిబిషన్ కాల వ్యవధి పూర్తి కావడంతో మరొక సంవత్సరం ప్రొహిబిషన్ పిరియడ్‌ని పెంచుతూ ఉత్తర్వులు జారీచేసింది. నాలుగేళ్ల ప్రొహిబిషన్ కాలవ్యవధి కూడా గత నెల 11న పూర్తయినప్పటికీ ప్రభుత్వం నుండి ఉద్యోగాల కమబద్దీకరణ విషయమై ఎటువంటి స్పందన లేకపో వడంతో జేపీఎస్‌లు సమ్మెబాట పట్టారు. వారి న్యా యమైన డిమాండ్లను పరిష్కరించాలని వారం రోజులుగా అధికారులకు ప్రజాప్రతినిధులకు వినతి పత్రాలు అందించారు. ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం ప్రొహిబిషన్ కాల వ్యవధి పూర్తి చేసుకున్న ప్రతి జూనియర్ పంచాయతీ కార్యదర్శి గ్రేడ్ 4 ఉద్యోగులుగా గుర్తించి వారి న్యాయమైన డిమాండ్లను అమలు చేయాలని సమ్మెలోకి దిగారు. వారి సమ్మెకు స్థానిక ఎంపీడీవో, ఎంపీఓ, ఏపీవో, సీనియర్ పంచాయతీ కార్యదర్శులు, ఈజీఎస్ సిబ్బంది, సంఘీభావం తెలిపారు.

మనువాదం మానవాళికే ప్రమాదం : డీహెచ్‌పీఎస్



నవతెలంగాణ-ఎల్కతుర్తి

రాజ్యాంగ వ్యవస్థకు విఘాతం కలిగిస్తూ ఫాసిస్టు పాలన కొనసాగిస్తున్న బిజెపికి వ్యతిరేకంగా దేశ వ్యాప్తంగా పోరాడుదామని దళిత హక్కుల పోరాట సమితి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారుపాక అనిల్ కుమార్ పేర్కొన్నారు. శనివారం విలేకరుల సమావేశంలో మారుపాక అనిల్‌కుమార్ మాట్లాడుతూ రాజ్యాంగం ప్రసాదించిన లౌకిక వ్యవస్థకు విఘాతం కలిగిస్తూ, హిందూ మతాన్ని హిందుత్వంగా మారుస్తున్నారని విమర్శించారు. ఇతర మతస్తులను ద్వితీయ శ్రేణి పౌరులుగా పరిగణిస్తూ, దేశ సమగ్రత, సమైక్యతను విధ్వంసం చేస్తున్నారని విమర్శించారు. అంబేద్కర్ రచించిన రాజ్యాంగ స్థానంలో మనువాద రాజ్యాంగాన్ని అమలు చేయాలని బిజెపి ప్రయత్నాలు చేస్తుందని విమర్శించారు. మతాలు, కులాలు, భా షల పేరుతో విద్వేశాలు రెచ్చగొడుతున్నారని విమర్శించారు. ఒకే జాతి,ఒకే మతం, ఒకే భాష, ఒకే సంస్కృతి, ఒకే సాంప్రదాయము, ఒకే ఎన్నికలాంటి నిరంకుశ భావజాలాన్ని, వివిధ సంస్కృతులు, భాషలు, విశ్వాసాల పేరుతో ఉన్న భారతంలో ఏమి తినాలి, ఏ బట్టలు కట్టాలి అనే విషయం దగ్గర నుంచి అనేక అంశాల్లో కూడా నిరంకుశ విధానాలపై పోరాడాలని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రజా వ్యతిరేక విధానాలను నిరసిస్తూ ప్రజా పోరాటాలు ఉధతం చేయాలని పిలుపునిచ్చారు. గతకొన్ని సంవత్సరాలుగా పంచరాగి భూములను సాగు చేసుకుంటున్నా దళితులకు ధరిని పట్టా బుక్కులు ఇవ్వాలని ప్రభుత్వాన్ని ఆయన డిమాండ్ చేశారు.

ఈ సమావేశంలో డిహెచ్ పి ఎస్ జిల్లా కో కన్వీనర్ నిమ్మల మనోహర్, నాయకులు శనిగరం రాజకుమార్, అంబాల స్వామి, కామెర లక్ష్మణ్, ఎర్ర ప్రకాష్ తదితరులు పాల్గొన్నారు.





ఐకేపీ వీవోఏల వినూత్న నిరసన

నవతెలంగాణ-మల్హర్‌రావు

ఐకెపి విఓఎల సమస్యలను పరిష్కారం చేయాలని కోరుతూ మండలంలోని అన్ని గ్రామాల సమాఖ్య విఓఏలు శనివారం 13వ రోజు అక్కల ప్రమిలా అధ్యక్షతన నిరవధిక సమ్మెను చేపట్టారు.ఈ సందర్భంగా నోట్లో ఆకులను పెట్టుకొని వినూత్న నిరసన చేపపట్టి మాట్లాడారు అనేక సంవత్సరాలుగా తమకు తక్కువ వేతనాలు ఇచ్చి వెట్టి చాకిరి చేయించుకుంటున్నారని ఆవేదన వ్యక్తం చేశారు.గౌరవ వేతనం వద్దని, కనీస వేతనం రూ.26వేలు ఇవ్వాలని డిమాండ్ చేశారు.విఓఏలను సెర్ప్ ఉద్యోగులుగా గుర్తించాలని,ఉద్యోగ భద్రత కల్పించాలని, సాధారణ బీమా రూ.10 లక్షలు, ఆరోగ్య బీమా కల్పించాలని డిమాండ్ చేశారు.ప్రతి నెల వేతనాలు వ్యక్తిగత ఖాతాల్లో వేయాలని, సెర్ప్ నుంచి గుర్తించి కార్డులు ఇవ్వాలని డిమాండ్ చేశారు.

రూ.50 లక్షల ఎక్స్‌గ్రేషియా చెల్లించాలి

నవతెలంగాణ-మల్హర్‌రావు

విధుల్లో మరణించిన జేపీఎస్,ఒపిఎస్ పంచాయతీ కార్యదర్శులకు ప్రభుత్వం వెంటనే రూ.50లక్షల ఎక్స్ర్గేషియా ప్రకటించాలని కార్యదర్శులు డిమాండ్ చేశారు.మండల కేంద్రమైన తాడిచ ర్ల మండల పరిషత్ కార్యాలయం ముందు కార్యదర్శులు శనివారం రెండోరోజు నిరవధిక దీక్షను కొన సాగించారు.ఈ సందర్భంగా మాట్లాడారు తమ ఉద్యోగాన్ని రెగ్యులరైజేషన్ కొరకు రాష్ట్ర వ్యాప్తంగా చేపట్టిన నిరవధిక సమ్మె 2వ రోజుకు చేరికాదన్నారు.కార్యాచరణలో భాగంగా, వివిధ కారణాల వలన మరణించిన జేపీఎస్,ఒపిఎస్ పంచాయతీ కార్యదర్శి మిత్రులకు రెండు నిమిషాలు"మౌనం పాటించి నివాళులర్పించారు.మరణించిన పంచాయతీ కార్యదర్శుల కుటుంబంలో ఒకరికి కారుణ్యా నియమకాల ద్వారా ఉద్యోగం కల్పించాలని డిమాండ్ చేశారు.

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం

నగర మేయర్ గుండు సుధారాణి



నవతెలంగాణ-వరంగల్

ప్రతి ఉద్యోగికి పదవి విరమణ సహజం అని నగర మేయర్ గుండు సుధారాణి అభిప్రాయ పడ్డా రు.శనివారం బల్దియా ప్రధాన కార్యాలయం లో జేఏసీ కార్యనిర్వహణ అధ్యక్షులు ధర్మరాజు, గ్యాంగ్ కూలి అనసూర్య పదవి విరమణ కార్య క్రమం సందర్భగా ఏర్పాటు చేసిన కార్యక్రమానికి మేయర్ ముఖ్య అతిధిగా హాజరై పదవి విరమణ పొందిన ఉద్యోగులను ఎమ్మెల్సీ బస్వరాజు సార య్య తో కలిసి సన్మానించారు.ఈ సందర్భంగా జేఏసీ అధ్యక్షులు గౌరీ శంకర్ అధ్యక్షతన సమా వేశం నిర్వహించారు.ఈ కార్యక్రమంలో మేయర్ మాట్లాడుతూ ధర్మరాజు తో సుదీర్ఘ పరిచయం ఉందని యూనియన్ నాయకులుగా సేవలు అందించడం హర్షణీయం అని, అన్నారు.ఎమ్మెల్సీ బస్వరాజు సారయ్య మాట్లాడు తూ ధర్మ రాజు వారి కుటుంబ సభ్యులతో తనకు అనుబంధం ఉన్నదని,నమ్మిన సిద్ధాం తం కోసం పోరాడే వ్యక్తి అన్నారు.ఈ కార్యక్రమం లో ఉప మేయర్ రిజ్వా నా మసూద్ షమీమ్, కార్పొరేటర్ బస్వరాజు శిరీష శ్రీమాన్,సిఎంహెచ్ ఓ డాక్టర్ రాజేష్,ఉప కమిషనర్ లు అనిసుర్ రషీద్, శ్రీనివాస రెడ్డి, బయోలోజీస్ట్ మాధవరెడ్డి, డీఎఫ్ ఓ శంకర్ లింగం, జేఏసీ నాయకులు బాకం సంతోష్, రాజరపు భాస్కర్, బోట్ల రమేష్ తదితరులు పాల్గొన్నారు.

పభుత్వ ఆరోగ్య కార్యక్రమాలు అమలు చేయాలి

జిల్లా వైద్యాధికారి కె.వెంకటరమణ



నవతెలంగాణ-నల్లబెల్లి

కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వా లు అమలు చేస్తున్న ఆరోగ్య కార్యక్రమాలు 100శాతం అ మ లు చేయాలని జిల్లా వైద్య అధికారి డాక్టర్ కె రమణ తెలి పారు. మండల కేంద్రంలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని అకస్మాత్తుగా తనిఖీ చేసి సిబ్బందికి తగు సూచనలు చేశారు. మండలంలో నిర్వహిస్తున్న కంటి వెలుగు ప్రోగ్రాంలో కంటి సమస్యలు ఏర్పడిన వారికి అద్దాలను వెంటనే అందించాలని అన్నారు. ప్రతి నెలలో గర్భిణీ స్త్రీల నమోదు సక్రమంగా నిర్వహించాలని ప్రతి గర్భిణీని ప్రభుత్వ దావకానాలలో డెలివరీ అయ్యేవిధంగా ప్రోత్సహించాలని స్థానిక వైద్య అధికారి డాక్టర్ ఆచార్య, సిబ్బందికి సూచించారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు అమలు చేస్తున్న ప్రతి ఆరోగ్య పథకాలు 100% నిర్వహించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో ప్రాథమిక ఆరోగ్య కేంద్ర సిబ్బంది ఫార్మసిస్టు రంగారావు, పి హెచ్ న్ రజిని, హెచ్ వి హెప్సీబా ఏఎన్ఎం, ఆశాలు, ఇతర సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి సరైంది కాదు

టీపీసీసీ సభ్యులు గండ్ర సత్యనారాయణ రావు



నవతెలంగాణ-మొగుళ్ళపల్లి

పల్లెల అభివద్ధికి అను నిత్యం కషి చేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల,ఔట్ సోర్సింగ్ కార్యదర్శుల పట్ల అవలంబిస్తున్న రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్య వైఖరి సరైంది కాదని టిపిసిసి సభ్యులు, నియోజకవర్గ ఇంచార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలకేంద్రంలో రెండో రోజు కొనసాగుతున్న జేపీఎస్, ఓపీఎస్ ల నిరవధిక సమ్మెకు గండ్ర సత్యనారాయణ రావు మద్దతు తెలిపారు.అనంతరం ఆయన మాట్లాడుతూ జేపీఎస్, ఓపీఎస్ లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని నాలుగేళ్ల ప్రొబేషనరీని సర్వీస్ కాలంగా గుర్తించాలన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకం జరిగి నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ ముగిసిందని గుర్తు చేశారు. ఐనప్పటికీ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న సుమారు 9వేల మంది జూనియర్ పంచాయతీ కార్యదర్శులు (జేపీఎస్), ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు(ఓపీఎస్) లను రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరమన్నారు. రాష్ట్ర ప్రభుత్వ జీవో నంబర్ 26 ప్రకారం వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. గ్రామాలల్లో గత నాలుగేళ్లుగా ప్రభుత్వ కార్యక్రమాలైన వంద రోజుల పనులు, డంపింగ్ యార్డు, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, పల్లె ప్రకతి వనాలు, క్రీడా ప్రాంగాణాలు, స్వచ్ఛ్ భారత్ లాంటి తదితర ఎన్నో కార్యక్రమాలు కార్యదర్శులు చేస్తున్నట్లు గుర్తు చేశారు. గ్రామాలను అభివద్ధి పథంలో నడిపిస్తూ, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అవార్డులు అందుకోవడంలో ముఖ్య భూమిక పోషించిన జేపీఎస్, ఓపీఎస్ లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో ఆయన వెంట కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు ఆకుతోట కుమారస్వామి, టౌన్ ప్రెసిడెంట్ క్యాతరాజు రమేష్, మండల మాజీ కో ఆపరేటివ్ ఛైర్మన్ పోలినేని లింగారావు, చిట్యాల మాజీ జడ్పీటీసీ ఒరం సమ్మయ్య, ముఖ్య నాయకులు నడిగోటి రాము,రఫీ, ప్రసాద్, పడిదల ప్రకాష్ రావు తదితరులు ఉన్నారు.

కార్మికులు వేసవికాలంలో జాగ్రత్తలు తీసుకోవాలి

సింగరేణి వైద్యాధికారి రవికుమార్

నవతెలంగాణ-గణపురం

సింగరేణి కార్మికులు వేసవికాలంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని సింగరేణి వైద్యాధికారి డాక్టర్ రవికుమార్ పేర్కొన్నారు. శనివారం కేటీకే ఓసి త్రీ ప్రాజెక్ట్ ఎస్ వి ఈ సి క్యాంప్ నందు సమ్మర్ అవేర్నెస్ ప్రోగ్రాం జరిగినది. ఈ కార్యక్రమానికి సింగరేణి వైద్యాధికారి రవి కుమార్ హాజరై మాట్లాడారు. ఎండా కాలంలో తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. ఎండ ఎక్కువగా ఉన్న సమయంలో బయటకు ఎవరు ఎండలో తిరగరాదన్నారు. అత్యవసరం అయితే తప్ప బయటకు రాకూడదని ఆయన సూచించారు. బయటకు రావాల్సి వస్తే వాటర్ బాటిల్ వైట్ క్యాప్ మరియు టవల్ వెంట ఉంచుకొనవలన్నారు. లూజు బట్టలు ధరించాలని ఎండాకాలంలో మాంసాహారం తక్కువగా తీసుకొని శాఖా హారం పండ్లు జ్యూస్ ఎక్కువ తీసుకోవాలన్నారు. ఎండాకాలంలో మద్యం సేవిం చడం తగ్గించవలన్నారు. ఎవరికైన వడదెబ్బ తగిలితే వారిని చల్లని ప్రదేశంలో ఉంచి బట్టలు లూజుచేసి చల్లని బట్టతో శరీరాన్ని తుడుస్తూ టెంపరేచర్ తగ్గించ వలన్నారు. తొందరగా దగ్గరలో ఉన్న హాస్పిటల్ కు తరలించాలన్నారు. కార్మికు లకు ఆరోగ్యం పై పలు రకాల సూచనలు చేశారు. ఈ కార్యక్రమానికి ప్రాజెక్టు మే నేజర్ శ్రీనివాస్, సేఫ్టీ ఆఫీసర్ కుమారస్వామి. వర్క్ మెన్ ఇన్స్పెక్టర్ సుదర్శన్. ఫిట్ సెక్రటరీలు మురళీకష్ణ. కష్ణారెడ్డి. క్యాంప్ ఇంచార్జ్ వెంకటేశ్వర్లు. శ్రీకాంత్. మల్లికార్జున్. సూపర్వైజర్స్ కార్మికులు పాల్గొన్నారు.



అట్టడుగు వర్గాల అభ్యున్నతే ప్రభుత్వ లక్ష్యం



'దళితబంధు' పరిశ్రమల ఏర్పాటుకు ప్రణాళికలు సిద్ధం చేయాలి

ఎస్సీ కార్పొరేషన్ ద్వారా 170 మందికి రూ.50 వేల చొప్పున పంపిణీ

16 దళిత కుటుంబాలకు 22-17 ఎకరాల భూ పంపిణీ

భూపాలపల్లి జిల్లా కలెక్టర్ భవేష్ మిశ్రా

నవతెలంగాణ-భూపాలపల్లి

అట్టడుగువర్గాల అభ్యున్నతే లక్ష్యంగా రాష్ట్ర ప్ర భుత్వం పటిష్ట చర్యలు తీసుకుంటుందని జిల్లా కలె క్టర్ భవేష్‌మిశ్రా అన్నారు. శనివారం జిల్లా కేంద్రం లోని ఇల్లందు క్లబ్‌హౌస్‌లో ఎకనామిక్ సపోర్ట్ స్కీమ్ లో భాగంగా లబ్దిదారులకు చిన్న యూనిట్ల పంపిణీ, మూడెకరాల భూ పంపిణీ కార్యక్రమాలలో స్థానిక ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణారెడ్డి తో కలిసి కలెక్టర్ జ్యోతి ప్రజలనుచేసి అంబేద్కర్ చిత్రపటానికి పూల మాలవేసి కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సంద ర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ సమాజంలో ఆర్థికంగా వెనుకబడిన వర్గాలు, దళితుల అభ్యున్నతి కోసం ప్రభుత్వం ప్రత్యేకంగా కార్యక్రమాలను అమ లు చేస్తుందన్నారు. ఎస్సీ కార్పొరేషన్ ద్వారా చిన్న వ్యాపారాలు ప్రారంభించేందుకు తోడ్పాటు అందించ డానికి ప్రభుత్వం 170 మంది లబ్దిదారులకు 50 వేలచొప్పున 85 లక్షల నిధులు మంజూరు చేసిందని, ప్రభుత్వం అందించిన సబ్సిడీతో లబ్ధిదారుల కోరిన విధంగా యూనిట్ల ఏర్పాటు చేసి అందిస్తున్నామని తెలిపారు. ఎస్సీ లబ్దిదారులు తమకు అనుభవం ప్రా వీణ్యం ఉన్న యూనిట్లను ఎంపిక చేసుకున్నారని, ప్రభుత్వం అందించిన సబ్సిడీతో లబ్దిదారులు 46 కిరాణా దుకాణాలు, 4 చికె న్ సెంటర్లు, 3 చెప్పుల దు కాణాలు, 9 కూరగాయల దుకాణాలు, 9పూజా సా మాగ్రి దుకాణాలు, 1 బ్యాండ్ మేళా యూనిట్, 24 కుట్టు మిషన్ యూనిట్లు, 4 సైకిల్ రిపేర్ యూనిట్లు, 18గాజుల దుకాణాలు ఏర్పాటు చేసుకోవడం జరిగిం దని తెలిపారు. దళితులకు మూడెకరాల భూ పంపి ణీ కార్యక్రమంలో భాగంగా ఎస్సీ కార్పొరేషన్ ద్వారా ఎంపిక చేసిన 16మంది లబ్దిదారులకు కోటి 56 లక్ష ల 52 వేల 650 రూపాయల విలువ గల 22 ఎకరా ల 17 గుంటల భూమి కొనుగోలు చేసి లబ్దిదారు లకు పూర్తి ఉచితంగా పట్టాలు పంపిణీ చేస్తున్నామని తెలిపారు.

భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకట రమణారె డ్డి మాట్లాడుతూ ప్రపంచంలో ఎక్కడా లేనివిధంగా ఎత్తైన అంబేద్కర్ విగ్రహాన్ని సీఎం కేసీఆర్ హైదరా బాద్ నడిబొడ్డున నిర్మించారని, మన రాష్ట్రానికే గర్వ కారణంగా నిలిచిన సచివాలయ భవనానికి సైతం అంబేద్కర్ పేరు పెట్టి వారి స్ఫూర్తి ఆశయాల సాధన దిశగా ప్రభుత్వం పని చేస్తుందని తెలిపారు. దళితు లు ఆర్థికంగా ఎదగాలని ఉద్దేశంతో ప్రభుత్వం దళిత బంధు పథకం ప్రవేశపెట్టిందని, హుజురాబాద్ నియోజకవర్గం లో, రాష్ట్రంలోని మరో నాలుగు మండలాలలో 100శాతం అమలు చేసిందని, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న ప్రతి నియోజకవర్గంలో 100 మందికి పైలెట్ ప్రాజెక్టు కింద కార్యక్రమం అమలు పూర్తయిందని ఎమ్మెల్యే తెలిపారు.

ప్రభుత్వం ఇటీవల నిర్వహించిన క్యాబినెట్ సమావేశంలో ప్రతి నియోజకవర్గానికి 1100 దళిత బం ధు యూనిట్లను మంజూరు చేసిందని, త్వరలోనే లబ్ధిదారుల ఎంపిక చేపట్టి కార్యక్రమం అమలు చేస్తామని తెలిపారు. దళిత బంధు అమలు కార్యక్ర మం ప్రారంభించిన సంవత్సరం పూర్తయిన నేపథ్యం లో లబ్ది పొందిన వారి స్థితిగతులపై నివేదిక తయా రు చేయాలని, భవిష్యత్తులో మంజూరయ్యే లబ్ధిదా రులు ఏ వ్యాపారాలు ప్రారంభిస్తే లాభదాయకంగా ఉంటుందో వివరాలతో సంపూర్ణ నివేదిక తయారు చేయాలని అధికారులకు సూచించారు. సిరిసిల్ల ని యోజకవర్గంలో కొంతమంది దళిత బంధు లబ్దిదా రులు కలిసి రైస్‌మిల్లుల, పెట్రోల్ పంప్, కోళ్ల ఫారా లను ఏర్పాటు చేశారని, అదేవిధంగా భూపాలపల్లి జిల్లాలో సైతం ఇతర కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల పథకాలను అనుసంధానం చేస్తూ వినూత్న వ్యాపారాలు ప్రారంభించేందుకు గల అవకాశాలను వివరిస్తూ సంపూర్ణ ప్రణాళిక తయారు చేయాలని ఎమ్మెల్యే కోరారు.

ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్‌పర్సన్ వెంకట్రాణి సిద్దు, గ్రంథాలయ సంస్థ చైర్పర్సన్ బి. రమేష్, జెడ్పిటిసిలు, ఎంపిపిలు, ఎంపిటిసిలు, మున్సిపాలిటీ కౌన్సిలర్లు, లబ్దిదారులు, సంబంధిత అ ధికారులు తదితరులు పాల్గొన్నారు.

గిరిజన శిక్షణ కేంద్రాన్ని సందర్శించిన ఐటీడీఏ పీఓ

నవతెలంగాణ- కాటారం

విద్యార్థి యువత తమబంగారు జీవితానికి మె రుగైన నైపుణ్యాలను అభివద్ధి చేసుకోవాలని ఏటూరు నాగారం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి అంకిత్ అన్నారు శనివారం ఆయన జయశంకర్ భూపాలపల్లి జిల్లాలో ని కాటారంలో గల గిరిజన శిక్షణ కేంద్రాన్ని ఆకస్మికం గా సందర్శించారు ఈ సందర్భంగా శిక్షణా ర్థులతో కూలంకషంగా చర్చించారు వసతి సౌకర్యా లను ఆ యన క్షుణ్ణంగా పరిశీలించారు. వేసవి శిబిరం విద్యార్థులకు కొత్త నైపుణ్యాలను అన్వేషించడానికి, నేర్చుకోవడానికి ఒక వేదికను కల్పిస్తుందని, వేసవి శిబిరంప్రధాన లక్ష్యం తదుపరి పుస్తకానికి మించి జీవిత నైపుణ్యాలను అందించడం ,వారి కమ్యూని కేషన్, నాయకత్వాన్ని మెరుగుపరచడానికి అవకాశా లను అందించడం. సజనాత్మక మరియు సహకార నై పుణ్యాలు అని వివరించారు.అన్ని ఇతివత్తాలపై పూర్తి గా దృష్టి కేంద్రీకరించండి. క్యాంపు పూర్తయిన తర్వా త ఎప్పటికప్పుడు ఆచరణాత్మకంగా ఉండండి, ఇళ్లలో కూడా శారీరక శ్రమను అలవాటు చేసుకోండి అని వి ద్యార్థులందరినీ అభ్యర్థించారు. అనంతరం కాటారం ట్రైబల్ వెల్ఫేర్ అప్‌గ్రేడ్ రెసిడెన్షియల్ బాలికల, బాలు ర జూనియర్ కళాశాల లను సందర్శించారు.

ఏప్రిల్ 22 నుండి మే 6 వరకు (15) రోజుల క్యాంపు కోసం ప్రారంభించబడిన రెండుసంస్థల్లో బాలికలు, బాలుర కోసం విడివిడిగా సమ్మర్ క్యాంప్ 2023 స్పార్కిల్‌ని పరిశీలించారు, క్యాంప్ కోసం కేటాయించిన మొత్తం విద్యార్థులపై, ప్రతి సంస్థలో ప్రాక్టీస్ చేస్తున్న కార్యకలాపాలు, విద్యార్థులు ఏ జిల్లా ల నుండి వచ్చారు మొదలైనవి సంబంధిత ప్రిన్సిపా ల్‌లు, వైస్ ప్రిన్సిపాల్‌లను విచారించారు.

బాలికల కళాశాల ప్రిన్సిపాల్ శ్రీమతి లలితా దేవి, వైస్ ప్రిన్సిపాల్ అనిత మాట్లాడుతూ శిబిరంలో మొత్తం 200 మంది విద్యార్థులు మరియు 200 మంది విద్యార్థులు హాజరవుతున్నారని, ట్రైటర్ మైండ్స్, వెస్టర్న్ డ్యాన్స్, లైఫ్ స్కిల్స్,ఫన్ సైన్స్, కోచిం గ్ కోసం మొత్తం 4 టీమ్‌లు/కార్య కలాపాలు ఏర్పా టు చేశామని, పూర్వ వరంగల్ జిల్లా బీసీ సంక్షేమ సంస్థలు ట్రైబల్ వెల్ఫేర్, సోషల్ వెల్ఫేర్ నుండి విద్యార్థులు హాజరవుతున్నారని నివేదించారు. పూర్వ వరంగల్, ఖమ్మం, ఆదిలాబాద్‌జిల్లాల నుంచి మొత్తం 90మంది విద్యార్థులను కేటాయించామని, ఈ సంస్థ లో కేవలం హ్యాండ్ బాల్‌కోచింగ్ ఇస్తున్నా మని బాలు ర కళాశాల ప్రిన్సిపాల్ హెచ్.రాజేందర్, వైస్ ప్రిన్సి పాల్‌ఎస్.శ్రీనివాస్ తెలిపారు. రెండు సంస్థల్లోని టీ చింగ్,నాన్‌టీచింగ్ స్టాఫ్ హాజరు రిజిస్టర్‌లను పరిశీ లించారు. రెండు సంస్థల్లోని కిచెన్ షెడ్‌లను పరిశీ లించి, మార్గ దర్శకాల ప్రకారం మె నూ, స్వీపింగ్, శానిటేషన్ ఏజె న్సీలు సక్రమంగా పని చేస్తున్నాయా లేదా అనేదానిపై విచారణ జరిపి, కిచె న్ ఏరియా, డార్మిటరీలు టాయిలెట్ బ్లాక్‌లలో ఎటు వంటి స్కోప్ లేకుండా శుభ్రంగా ఉంచాలని ఆదేశించారు.

నర్సరీలకు సంరక్షణ చర్యలు చేపట్టాలి : అడిషనల్ డీఆర్‌డీఓ

నవతెలంగాణ-మల్హర్‌రావు

పల్లెప్రగతి,మహాత్మాగాంధీ జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకంలో భాగంగా మండలంలో అన్ని గ్రామపంచాయతీల్లో పల్లెప్రకతి వనాలు, నర్సరీలు పచ్చదనంతో ఉండేలా సంరక్షణ చర్యలు చేపట్టాలని భూపాలపల్లి జిల్లా అడిషనల్ డిఆర్డీఓ అవినాష్ పంచాయతీ, ఉపాధి హామీ పథకం అధికారులను ఆదేశించారు. శనివారం ఏపీఓ హరీష్ తో కలిసి మల్లారం గ్రామంలోని నర్సరీని పరిశీలించి



పలు సూచనలు, సలహాలు ఇచ్చారు. వనాలు, నర్సరీలు వాడిపోతే అధికా రులపై శాఖాపరమైన చర్యలు తప్ప వని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో ఉపాధి ఫీల్డ్ అసిస్టెంట్ సుమలత, నర్సరీ సిబ్బంది పాల్గొన్నారు.

ఐదుగురు మాజీ మావోయిస్టుల అరెస్ట్



వివరాలు వెల్లడించిన ఎస్పీ సురేందర్ రెడ్డి

నవతెలంగాణ-భూపాలపల్లి

జయశంకర్ భూపాలపల్లి జిల్లా కాళేశ్వరం పోలీసులు ఐదుగురు మాజీ మావోయిస్టులను అరెస్ట్ చేయగా, నిదితుల వివరాలను శనివారం జిల్లా పోలీసు కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్పి జె. సురేందర్ రెడ్డి వివరాలు వెల్లడించారు. వివరాల్లోకి వెళితే ఈనెల 26న కాలేశ్వరం సర్పంచ్ వద్దకు ముగ్గురు నిందితులు వచ్చి రెండు బొమ్మ పిస్టల్, ఒక లెటర్ చూపించి 50 లక్షల రూపాయలు డబ్బు మావోయిస్టు పార్టీకి విరాళంగా ఇవ్వాలని డిమాండ్ చేసి ఇవ్వకపోతే పరిణామాలు తీవ్రంగా ఉంటాయని హెచ్చరించి వెళ్లిపోయారు. మహాదేవపూర్ మండలం అంబటిపల్లి గ్రామానికి చెందిన వావిళ్ళ జనార్ధన్, భూపాలపల్లి లోని కారల్ మార్క్స్ కాలనీలో ఆర్ఎప్పిగా గా పని చేస్తూ జీవిస్తున్నాడు,1987లో రాడికల్ స్టూడెంట్స్ పనిచేసినాడు, మావోయిస్టు పార్టీ సిద్ధాంతాలకు ఆకర్షితుడై 1989 నందు మహదేవ్ పూర్, ఎటూరునాగారం ఏరియా కమిటీ దళ సభ్యునిగా మావోయిస్టు పార్టీలో జాయిన్ అయి1991 ఎటునాగారం పోలీస్ స్టేషన్ లిమిట్స్ లో చెలుబాక బ్లాస్టింగ్ లో పాల్గొన్నాడు.1992లో ఆరోగ్యం బాగాలేక ట్రీట్మెంట్ కోసం వస్తుంటే ఏటూరు నాగారం పోలీసులు అరెస్టు చేసినారు,1995 సంవత్సరంలో బయటికి వచ్చి మరల పార్టీలో చేరి చతిస్గడ్ లోని మావోయిస్టులకు మరియు గిరిజనులకు ఆర్ఎంపీ గా ట్రీట్మెంట్ చేశారు. 2003 సంవత్సరంలో పోలీసులు అరెస్ట్ చేయగా, జైలు జీవితం గడిపి, 2010 లో బయటకు వచ్చాడు. 2012 తిరిగి పార్టీలోకి వెళ్లి అనంతరం 2015 సంవత్స రంలో వాజేడు ఏరియా కమిటీలో పనిచేస్తుండగా దళంపై జరిగిన ఎదురుకా ల్పుల్లో టీం సభ్యులు ఆరుగురు చనిపోగా 2016 సంవత్సరంలో భూపాలపల్లి ఎస్పీ ఎదుట లొంగిపోయినాడు. అప్పటి నుండి భూపాలపల్లి తో పాటు పలు పోలీసు స్టేషన్లలో కేసులు ఉన్నవి. జనార్ధన్ మావోయిస్టు పార్టీలో పనిచేస్తున్న దళ సభ్యులు అప్పుడపుడు వైద్యం కోసం వస్తే, వైద్యం చేయించి, సహకరించేవాడు. అజాంనగర్ కు చెందిన, పులిగంటి సతీష్ , బీరెల్లి నరసయ్య అను, మాజీలు, పరిచయం కాగా జనార్ధన్ కు వరసకు బామ్మర్ది అయిన పెండెం రాజేంద్రప్రసాద్.

ప్రస్తుతం భూపాలపల్లి లో అతని రూమ్ ప్రక్కన కిరాయికి ఉన్న అల్లెం సమ్మయ్య ఐదుగురు కలిసి ఈనెల 22న భూపాల పల్లిలో జనార్ధన్ ఇంట్లో సమావేశమై అందరికీ డబ్బులు అవసరం ఉన్నందున ఎలాగైనా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశ్యంతో మావోయిస్టు టార్గెట్ పర్సన్స్ అయిన కాలేశ్వరం సర్పంచ్ భర్త వెన్నపురెడ్డి మోహన్ రెడ్డిని మరియు నాగారం సర్పంచ్ అయినా పిన్ రెడ్డి రాజిరెడ్డిని ఇద్దరినీ వారి వద్ద ఉన్న బొమ్మ తుపాకీ మరియు ఇంకా జనార్ధన్ దగ్గర ఉన్న మావోయిస్టు బెదిరింపు లెటర్స్ ను, చూపించి వారిని బెదిరించి డబ్బులు వసూలు చేయాలని పథకం వేసుకొన్నారు. దానికి అనుగుణంగా జనార్ధన్ మావోయిస్ట్ పార్టీ పేరుతో లెటర్

మీద "నీవు ఇదివరకే టార్గెట్ గా ఉన్నావు అని, టార్గెట్ నుండి నీ పేరును తొలగించాలంటే నీవు మాకు 50 లక్షల రూపాయలను ఇవ్వాలని ఒకవేళ మాకు ఇవ్వకపోతే నిన్ను చంపుతమని" జనార్ధన్ వ్రాసినాడు. వారి పథకంలో భాగంగా ఈనెల 24న జనార్ధన్, బీరెల్లి నరసయ్య మరియు పులిగంటి సతీష్ లు కలిసి కార్ లో కాలేశ్వరం వచ్చి సర్పంచ్ ఇంటిని రెక్కి చేసుకొని, అక్కడి నుండి భూపాలపల్లి మ మండలం నాగారం సర్పంచ్ పిన్ రెడ్డి రాజిరెడ్డి ఇంటిని రెక్కీ చేసుకొని, ముగ్గురు తిరిగి భూపాలపల్లికి వెళ్ళినారు. తర్వాత ఈనెల 26న జనా ర్దన్, పులిగంటి సతీష్, పెండెం రాజేంద్రప్రసాద్ మరియు ఆలం సమ్మయ్య లు కలిసి కాలేశ్వరం చేరుకుని మోహన్ రెడ్డి ఇంటికి వెళ్ళి మోహన్ రెడ్డిని సతీష్, రాజేంద్ర ప్రసాద్, నర్సయ్య, బొమ్మ తుపాకి మావోయిస్టుల పేరున రాసి ఇచ్చిన, లెటర్ లెటర్ చూపించి, బెదిరించి,50 లక్షల రూపాయల కొరకు రెండు రోజుల సమయం ఇస్తున్నాము. ఆ రెండు రోజులలో మొత్తం డబ్బులు ఇవ్వమని, లేనిచో ఇవ్వకుంటే ప్రాణ నష్టం ఉంటుందని, రాజేంద్ర ప్రసాద్, సమ్మయ్య రాజిరెడ్డికి లెటర్ చూపించి, ఐదు లక్షల రూపాయలు డబ్బులు కావాలని, బెదిరించి అక్కడనుండి జనార్ధన్తో కారులో భూపాలపల్లికి వెళ్లి అక్కడి నుండి ఇంటికి వారు వెళ్లిపోయినారు.

ఈనెల 27న జనార్ధన్ పల్సర్ బండిమీద జనార్ధన్, సతీష్ సమ్మయ్య ముగ్గురు కలిసి ఏటూరునాగారం ఊరి దగ్గరలో గల కోనంపేట రోడ్లో ఉండి సతీష్ ఫోన్ నుండి నాగారం సర్పంచ్ రాజిరెడ్డి కి ఫోన్ చేసి, మేము చెప్పిన విధంగా ఐదు లక్షల రూపాయలు తీసుకొని వెంటనే కోనంపేట ఎక్స్-రోడ్డుకు రావా లి అని చెప్పగా రాజిరెడ్డి రాకపోవడంతో అక్కడి నుండి వెళ్ళి పోయినారు. ఈనెల 29న కాలేశ్వరం వెళ్లి మోహన్ రెడ్డిని కలిసి ఎలాగైనా డబ్బులు వసూలు చేసుకుని వెళ్దామని ఉద్దేశంతో సతీష్ కారు నడుపుతుండగా జనార్ధన్ మరియు చిన్న నరసయ్య కారులో ఉండగా, మోటార్ సైకిల్ పైన రాజేంద్రప్రసాద్ మరియు ఆలం సమ్మయ్య కలిసి కాలేశ్వరం వస్తున్న క్రమంలో వాహన తనిఖీలు నిర్వహిస్తున్న పోలీసు వారు నిందితులను పట్టుకున్నారని ఎస్పీ వెల్లడించారు. నిందితులైన వావిళ్ళ జనార్ధన్, పులిగాను సతీష్, బీరెల్లి నరసయ్య , పెండెం రాజేంద్రప్రసాద్, ఆలెం సమ్మయ్య, అరెస్టు చేసి డిమాండ్ తరలించారు నిందితుల నుండి 2 బొమ్మ పిస్టల్ లు, మారుతి సుజుకి స్విఫ్ట్ డిజైర్ కారు. పల్సర్ ద్విచక్ర వాహనం 4 జిలెటెన్ స్టిక్స్, 5 సెల్ ఫోన్ లను స్వాధీనం చేసుకున్నారు.

నేరస్తులను పట్టుకోవడంలో నూతన సాంకేతిక పరిజ్ఞానాన్ని ఉపయోగించి చాకచక్యాన్ని ప్రదర్శించిన మహదేవ్ పూర్ సిఐ టి. కిరణ్, కాలేశ్వరం ఎస్సై లక్ష్మణ్ రావు, ఎస్సై భవాని సేన్ హెడ్ కానిస్టేబుల్ రాజేందర్, కానిస్టేబుల్లు బాల్ సింగ్, తిరుపతి, కిరణ్, శ్యామ్, మధు, అన్వేష్, రాజశేఖర్, దనుంజయ,ఐటీ కోర్ టీమ్ వేణు లను జయశంకర్ భూపాలపల్లి జిల్లా ఎస్.పి. జె. సురేందర్ రెడ్డి అభినందించారు.

ఈ సందర్భంగా ఎస్పి మాట్లాడుతూ ప్రజలు మావోయిస్టు కానీ వారి సానుభూతిపరులకు గాని సహకరించిన చట్ట వ్యతిరేక కార్యపలాపలకు పాల్పడిన, వారిపై చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు, ఎవరయినా జన జీవనానికి ఇబ్బంది కలిగిస్తే తగిన చర్యలు ఉంటాయని హెచ్చరించారు. ఈ సమావేశంలో కాటారం డిఎస్పీ జీ. రామ్ మోహన్ రెడ్డి, భూపాలపల్లి డిఎస్పీ రాములు మహదేవ్ పూర్ సిఐ టి. కిరణ్, కాళేశ్వరం ఎస్సై లక్ష్మణ్ రావు పాల్గొన్నారు.

కార్యదర్శి గదికి తాళం వేసి సర్పంచ్ నిరసన



నవతెలంగాణ-గణపురం

మండలంలోని లక్ష్మారెడ్డి పల్లి గ్రామ సర్పంచ్ ఓద్దుల విజ య అశోక్‌రెడ్డి శనివారం పంచా యతీ కార్యదర్శి రూమ్ కు తాళం వేసి నిరసన తెలిపారు. జూని యర్ పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించడంలో ప్ర భుత్వం విఫలమైందన్నారు. పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరేషన్ చేసి వారి డిమాండ్లు పరిష్కరించాలన్నారు.పంచాయతీ కార్యదర్శులకు తమ మద్దతు పూర్తి గా ఉంటుందన్నారు. రెగ్యులర్ జాబ్ పొంది గ్రామ పంచాయితీలో అడుగు పెట్టా లని అప్పటి వరకు ఈ తాళాలు ఇలానే ఉంటాయన్నారు. త్వరలో అన్ని డిమాండ్లు నెరవేరాలని, సర్పంచ్ ల పెండింగ్ బిల్లులు చెల్లించాలన్నారు.

ఆర్ఎంపి కుటుంబానికి చేయూత

నవతెలంగాణ-గణపురం

మండలంలోని బుద్ధారంకు చెందిన డాక్టర్ కమురుద్దీన్ రోడ్డు ప్రమాదంలో మృతి చెందగా మృతుని కుటుంబానికి తోటి ఆర్ఎంపీ వైద్యులు రూ.25 వేలను శనివారం అందించారు ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు కూతురు రమణ మాజీ జిల్లా అధ్యక్షులు లక్ష్మీనారాయణ ప్ర ధానకార్యదర్శి రాములు, ఉపాధ్య క్షులు శంకరన్న, కోశాధికారులు వెంకన్న పాల్గొన్నారు.

రెండవ రోజుకు చేరిన కార్యదర్శుల సమ్మె

నవతెలంగాణ-గణపురం

పంచాయతీ కార్యదర్శుల సమస్యలు పరిష్కరించాలని చేస్తున్న సమ్మె శనివారం నాటికి రెండవ రోజుకు చేరుకుంది. పంచాయతీ కార్యదర్శుల సమస్యల పరిష్కరించడంలో ప్రభుత్వం విఫలమైందన్నారు. గత నాలుగు సంవత్సరాలుగా తమను వెట్టి చాకిరి చేయించుకుని నేటికి రెగ్యులరేషన్ చేయకపోవడం విడురమ న్నారు. ఇప్పటికైనా ముఖ్యమంత్రి కేసీఆర్ స్పందించి తమను రెగ్యులరేషన్ చేసి తమ డిమాండ్ పరిష్కరించాలని వారు వేడుకున్నారు. ఈ సమ్మె కార్యక్రమంలో శరత్ పుప్పాల శ్రీకాంత్, ముక్కెర హేమంత్, సాయిని రమేష్, శఫీ, రాజు, అజయ్, నరేష్, రాకేష్, నవీన్, శ్రావణి, దివ్య శ్రీ, సరిత, గౌతమి తదితరులు పాల్గొన్నారు.

జేపీఎస్, ఓపీఎస్ లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలి



నవతెలంగాణ-చిట్యాల

పల్లెల అభివద్ధికి అనునిత్యం కషిచేస్తున్న జేపీఎస్, ఓపీఎస్ ల పట్ల రాష్ట్ర ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదు అని వారిని వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ భూపాలపల్లి నియోజకవర్గ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. శనివారం మండలంలోని మండల పరిషత్ కార్యాలయంలో రెండవ రోజు శాంతి యుత నిరవధిక సమ్మె కార్యక్రమంలో ఆయన పాల్గొని పంచాయతీ కార్యద ర్శులకు మద్దతు పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల అభివృ ద్ధికి అనునిత్యం కషిచేస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు నాలుగేళ్ల ప్రొబే షనరీని సర్వీస్ కాలంగా గుర్తించి తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తెలంగాణ వ్యాప్తంగా ఉన్న సుమారు 9వేలకు పైగా ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శులు (జేపీఎస్), ఔట్ సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు(ఓపీఎస్) ఉన్నారన్నారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నియామకం జరిగి 2023 ఏప్రిల్ 12 నాటికే నాలుగేళ్ల ప్రొబేషనరీ పీరియడ్ ముగిసిందని ఆయన గుర్తు చేశారు. ఐనప్పటికీ, రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న పంచా యతీ కార్యదర్శు లను రెగ్యులరైజ్ చేయకపోవడం బాధాకరమని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వ జీవో నంబర్ 26 ప్రకారం వారిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలని అన్నారు. గ్రామాలల్లో గత నాలుగేళ్లుగా ప్రభుత్వ కార్యక్రమాలైన గ్రామాలను అ భివృద్ధి పథంలో నడిపిస్తూ, జాతీయ, రాష్ట్ర, జిల్లా స్థాయిల్లో అవార్డులు అందుకో వడంలో ముఖ్య భూమిక పోషించిన జేపీఎస్, ఓపీఎస్ లను వెంటనే రెగ్యులరైజ్ చేయాలని ఆయన డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శు ల మండల అధ్యక్ష కార్యదర్శులు వినోద్ రెడ్డి దేవేందర్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గూట్ల తిరుపతి, జిల్లా నాయకులు గుమ్మడి శ్రీదేవి, మోకిరాల మధువంశీకష్ణ, ఓరం సమ్మయ్య, చిలుకల రాయకోమురు, దొడ్డి కిష్టయ్య, బానోత్ శ్రీనివాస్ నాయక్‌లతో పాటు పలువురు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సైబర్ నేరాలపై పోలీసుల అవగాహన

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలంలోని ఇప్పలగూడెం జడ్పీహెచ్ఎస్ పాఠశాలలో ఎస్సై చంద్రగిరి శ్రీనివాస్ ఆధ్వర్యంలో శనివారం సైబర్ నేరాలపై అవగాహన కార్యక మం నిర్వహించారు. అపరిచిత వ్యక్తులకు బ్యాంక్ ఖాతా వివరాలు, ఓటిపి వివరా లు షేర్ చేయకూడదని అన్నారు. స్మార్ట్ ఫోన్లు వినియోగించేవారు సైబర్ నేరాల విషయంలో మరింత అప్రమత్తంగా ఉండాలన్నారు. స్మార్ట్ ఫోన్ లోకి వచ్చే అనవ సర లింకులు, మెసేజ్లకు స్పందించవద్దని, లేనిపక్షంలో ఆర్థికంగా నష్టపో యే అవ కాశం ఉందని ఆయన హెచ్చరించారు. వాహనదారులు తప్పనిసరిగా ట్రాఫిక్ ని బంధనలు పాటించాలని సూచించారు. రోడ్డుపై ప్రయాణించే వాహ నాదారులు అన్ని పత్రాలతో పాటు హెల్మెట్ తప్పనిసరిగా ఉపయోగించాలని అ న్నారు. ఈ కార్యక్రమంలో పోలీస్ సిబ్బంది వెంకటేష్, మాధవి, లక్ష్మీ రాజ్ ఉన్నారు.

విస్తృతంగా వాహనాల తనిఖీ

నవతెలంగాణ-రేగొండ



మండలంలోని మైలారం సమీపంలో శనివారం రేగొండ ఎస్సై శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో వాహనాల తనిఖీలను చేపట్టారు. సందర్భంగా భూపాలపల్లి పరకాల వైపు వెళ్లే కార్లను, ద్విచక్ర వాహనాలను ఆపి క్షుణ్ణంగా పరిశీలించారు. వాహనాల రిజిస్ట్రేషన్ పేపర్లను లైసెన్స్ కాగితాలను పరిశీలించారు. ఎస్సై శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ వాహనదారులు విధిగా ట్రాఫిక్ నియమ నిబంధన లను పాటిస్తూ, వాహన కాగితాలను, డ్రైవింగ్ లైసెన్స్ ను కలిగి ఉండాలని మ ద్యం సేవించి వాహనాలు నడిపి ప్రమాదాలకు గురికా వద్దని అన్నారు. రోడ్డుపై అతివేగంతో వెళ్లరాదని వాహనదారులను హెచ్చరించారు.

రాములోరి తలంబ్రాల పంపిణీ

నవతెలంగాణ-కాటారం

భద్రాద్రి శ్రీ సీతారాముల కళ్యాణం తలంబ్రాలను కాటారం మం డలం గారేపల్లికి చెందిన శ్రీనివాస ప్రింటింగ్ ప్రెస్ యజమాని వడకంటి అంజలి ప్రకా ష్ గుప్తా దంపతుల ఆధ్వర్యంలో పం పిణీ కార్యక్రమం చేపట్టారు. శనివారం కాటారంలోని శ్రీఆంజనేయస్వామి దే వాలయంలో అర్చకులు నిఖిల్ శర్మ, గారెపల్లిలోని శ్రీ ధర్మశాస్త్ర అయ్యప్ప స్వామి దేవాలయంలో భాను శర్మ అ ర్చకుల మంత్రోచ్చరణల మధ్య రాము లోరి తలంబ్రాలను నిక్షిప్తం చేసి భక్తు లకు అంజలిప్రకాష్ దంపతులు వితర ణ కార్యక్రమం చేపట్టారు. చెల్పూర్ కు చెందిన రామదాసు తిరుపతి తిరుపత మ్మల స్వంత వరి పొలంలో పండిం చిన వడ్ల గింజలను చేతి గోటి వేళ్ళతో విప్పి నేరుగా సాక్షాత్తు శ్రీ సీతారామ చంద్రస్వామి వారి తలంబ్రాలకు ఉప యోగించిన వాటిని భక్తులకు అందజే శారు. ఈ కార్యక్రమంలో శ్రీ కాళేశ్వర ముక్తేశ్వర స్వామి దేవస్థానం ధర్మకర్త అనంతుల రమేష్ బాబు, అల్లాడి శ్రీనివాస్, ఏపూరి శ్రీనివాస్, ఈర్నాల సుమన్, అడవాల సమ్మయ్య, ముక్కెర నవీన్, తోట కష్ణ, నరేష్ లు పాల్గొన్నారు.

నవతెలంగాణ
3
జనగామ, మహబూబాబాద్, ములుగు
ఆదివారం 30.03.2023

అంగన్వాడీ కేంద్రంలో ఈసీసీఈ డే కార్యక్రమం



నవతెలంగాణ-తరిగొప్పుల

మండల కేంద్రంలో గల అంగన్వాడీ కేంద్రంలో శనివారం ఈసీసీఈ డే ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ఐసిడిఎస్ సూపర్వైజర్ వసంత హాజరై పిల్లలకు అబ్జర్వేషన్ కార్డ్స్ అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ పిల్లల మానసిక, శారీరక, అభివృద్ధి గురించి తల్లిదండ్రులకు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి భాగ్య లక్ష్మి,అంగన్వాడి వర్కర్స్ సంతోష, అంజమ్మ లక్ష్మి, ఉమ, శారద, సౌందర్య పాల్గొన్నారు.

భాదితులకు 2 లక్షల ఎల్‌వోసీ చెక్ అందజేత



నవతెలంగాణ-గార్ల

మండలంలోని చిన్న కిష్టాపురం పంచాయతీ సర్వాన్ తండాకు చెందిన మాలోత్ సునీతకు సీఎం సహాయ నిధి క్రింద మంజూరైన 2 లక్షల రూపాయల ఎల్‌వోసి చెక్‌ను ఇల్లందు ఎమ్మెల్యే క్యాంప్ కార్యాలయంలో శనివారం మార్కెట్ కమిటీ చైర్మన్ బానోత్ హరిసింగ్‌నాయక్ చేతుల మీదుగా బాధితురాలకు అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సీఎం సహాయనిధి క్రింద ఆపద సమయాల్లో వైద్య ఖర్చుల నిమిత్తం అందిస్తున్న సహాయాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. చెక్కు మంజూరుకు కృషి చేసిన ఎమ్మెల్యే బానోత్ హరిప్రియాకు, పెద్ద కిష్టాపురం ఎంపిటీసి అశోత్ ఫరేంగన్ రాంసింగ్ నాయక్‌లకు బాధితురాలు సునీత కృతజ్ఞతలు తెలిపారు.

అభివృద్ధి నిరంతర ప్రక్రియ : ఎమ్మెల్యే రాజయ్య



నవతెలంగాణ-లింగాలఘనపురం

అభివద్ధి అనేది నిరంతర ప్రక్రియ, బీఆర్ఎస్ ప్రభుత్వం అభివృద్ధి కోసం అక్షయ పాత్ర ప్రోత్సహిస్తుందని ఎమ్మెల్యే రాజయ్య అన్నారు. శనివారం మండలంలోని పటేల్ గూడెం వద్ద రోడ్డు నుండి పటేల్ గూడెం వరకు ఎంఆర్ఆర్ నిధుల నుండి రూ.16 లక్షల అంచనా వ్యయంతో సీసీ రోడ్డు పునరుద్ధరణ పనులకు తెలంగాణ తొలి మాజీ ఉపముఖ్యమంత్రి, ఎమ్మెల్యే రాజయ్య శంఖుస్థాపనలు చేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనకు సిఎం కేసీఆర్ ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తున్నదని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపిపి చిట్ల జయశ్రీ ఉపేందర్ రెడ్డి, ఎంపిటిసి సిద్దులు,సర్పంచ్ దేవేంద్ర మోహన్ రెడ్డి, మండల పార్టీ అధ్యక్షుడు శ్రీనివాస్, వర్కింగ్ కమిటీ చైర్మన్ నాగేందర్, దిశ జిల్లా కమిటీ సభ్యురాలు భాగ్యలక్ష్మి, మార్కెట్ డైరెక్టర్ ఆంజనేయులు, మాజీ ఎంపిపి శిరిషరాజు, ప్రజాప్రతినిధులు, ఇతర నామినేటెడ్ పదవుల్లో, ముఖ్య నాయకులు, పార్టీప్రతినిధులు, అధికారులు పాల్గొన్నారు.

కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయండి



నవతెలంగాణ-జఫర్‌గడ్

మండలంలోని తమ్మడపల్లి (ఐ) గ్రామంలోని మహిళ పొదుపు సంఘం సభ్యులు, సర్పంచ్ గడెపాక అనిత సుధాకర్ బాబు శనివారం హనుమకొండలోని కడియం శ్రీహరి నివాసంలో మర్యాదపూర్వకంగా ఎమ్మెల్సీ కడియం శ్రీహరిని కలిసి గ్రామంలోని మహిళా పొదుపు సంఘం సభ్యులకు నూతన మహిళ కమ్యూనిటీ భవనానికి నిధులు మంజూరు చేయాలని కోరడం జరిగింది. ఎమ్మెల్సీ కడియం శ్రీహరి సానుకూలంగా స్పందించి నెల రోజుల లోపు నిధులు మంజూరు చేపిస్తానని హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా గ్రామ సర్పంచ్ గాదెపాక అనిత సుధాకర్ బాబు గారు గ్రామంలోని మహిళలందరు కడియం శ్రీహరి గారికి ప్రత్యేక కతజ్ఞతలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో పీఏసీఎస్ డైరెక్టర్ కొత్త సాంబరాజు, వార్డ్ మెంబర్లు ముచ్చర్ల రజిత రాజు, గంగుల యాదవరెడ్డి, గ్రామంలోని మహిళా సంఘం నాయకురాలు రడపాక సుమలత, కదురు రజిత, నామోజు కవిత, ఆకారపు ఈరమ్మ కొన్నే కోమల, ఆగాభోయిన రజిత తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతన్నలకు నష్టపరిహారం చెల్లించాలి



నవతెలంగాణ-కొత్తగూడ

గత వారం రోజులుగా కురుస్తున్న అకాల వర్షాల వల్ల, రాళ్ల వానలతో నష్టపోయిన రైతన్నలందరికీ నష్ట పరిహారం చెల్లించాలని అఖిల భారత రైతుకుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి యాదగిరి యుగంధర్ డిమాండ్ చేశారు. మండలంలోని కొత్తపెల్లి, కొత్తగూడ గ్రామాలలోని వర్షాల కారణంగా నేలరాలిన పంటలను శనివారం ఏఐకేఎంఎస్ మండల కమిటీ ఆధ్వర్యంలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ముఖ్యంగా వరి మొక్కజొన్న పంటలు నేలరాలిపోవడంతో పెట్టిన పెట్టుబడి వస్తుందో రాదోనని పంటల వద్ద రైతులు లబోదిబోమంటూ రోధిస్తున్నారన్నారు. ఒక్కో రైతుకు రెండు ఎకరాల నుండి పది ఎకరాల వరకు తీవ్ర నష్టం జరిగిందని దీనిని ప్రభుత్వ అధికారులు, వ్యవసాయ అధికారులు తక్షణమే సర్వే జరిపి నష్టపోయిన రైతులను ఆదుకునే విధంగా ప్రభుత్వం దష్టికి తీసుకువెళ్లాలని కోరారు. నష్టపోయిన రైతు కు ఒక ఎకరాకు 50,000 చొప్పున నష్టపరిహారం ఇవ్వాలన్నారు. నష్టపోయిన రైతులందరికీ ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం అందజేయాలని డిమాండ్ చేశారు. ఆరుగాలం కష్టపడి పండించిన పంట నోటి కాడికి అందినట్టే అంది వర్షాలకారణంగా పాడైపోవడంతో ఎకరాకు 30 నుండి 35 వేల వరకు పెట్టుబడి పెట్టి, పంట చేతికి రాక అప్పుల ఊబిలోకి కురుకుపోతున్నారన్నారు. కనక ప్రభుత్వం తక్షణమే స్పందించి పట్టాలు ఉన్నా లేకపోయినా అధికారులు చేసిన సర్వే ప్రకారం నష్టపోయిన రైతులందరికీ నష్ట పరిహారం చెల్లించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. లేని పక్షంలో అఖిల భారత రైతుకూలీ సంఘం ఆధ్వర్యంలో దశల వారి పోరాటాలు చేస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అఖిల భారత రైతు కూలీ సంఘం మండల సహాయ కార్యదర్శి జిట్టబోయిన రామచంద్రు, ఐఎఫ్‌టియు ఏరియా కార్యదర్శి పసునూరి రాజమల్లు,మండల నాయకులు సిద్ధ బోయిన జీవన్, పి వై ఎల్ నాయకులు వల్లెపు సాంబరాజు, ముస్మి ఉప సర్పంచ్ మోహన్ రావు,జి వెంకన్న, గొగ్గల రాంబాబు తదితరులు పాల్గొన్నారు.

నేడు 100వ ఎపిసోడ్ 'మన్ కీ బాత్' ను వీక్షించాలి

నవతెలంగాణ-పెద్దవంగర

ప్రధాన మంత్రి నరేంద్ర మోదీ 'మన్ కీ బాత్' 100వ ఎపిసోడ్ నేడు ఉదయం 11 గంటలకు ప్రసారం కానుందని, ప్రతి ఒక్కరూ వీక్షించాలని బీజేపీ మండల అధ్యక్షుడు బొమ్మరబోయిన సుధాకర్ యాదవ్ కోరారు. శనివారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నెలవారీ రేడియో ప్రోగ్రాం 'మన్ కీ బాత్' 100వ ఎడిసోడ్ ఈసారి ఇండియాతో పాటుగా, ప్రపంచ వ్యాప్తంగా ప్రసారం కానుందని తెలిపారు. ప్రధాని 100 ఎపిసోడ్ 'మన్ కీ బాత్' కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు.

టీబీ రోగులకు న్యూట్రిషన్ కిట్ల అందజేత



నవతెలంగాణ-ములుగు

నిక్షయ్ మిత్ర కార్యక్రమం ద్వారా డాక్టర్ అప్పయ్య తన సొంత ఖర్చులతో జిల్లా వైద్య ఆరోగ్య శాఖ కార్యాలయంలో శనివారం ఆరుగురు టీబి రోగులకు అదనపు పోషకాహర ప్యాకిట్స్ అందించారు.గుగులోతు భాష గ్రామం సర్వాపూర్, గుర్రం అజ్జయ్య గ్రామం వెంకటాపూర్, పాలెం రవి గ్రామం బుస్సాపూర్, మొలకల అరుణ గ్రామం పసర, నాలి పాపయ్య గ్రామము బంధాల,పాలెం లక్ష్మీపతి గ్రామము మేడారం, వీరికి అదనపు పోషకాహరము పాకెట్స్ ఇచ్చిన దానికి కొనసాగింపుగా ఈ ఆరవ చివరి విడత కూడా పోషకాహార ప్యాకెట్లను టిబి రోగులకు అందజేశారు.ఈ న్యూట్రిషన్ కిట్ ఆరు నెలలు వాడడం ద్వారా టిబి వ్యాధి నయమవడం జరిగిందన్నారు. ఈ న్యూట్రిషన్ కిట్‌లో ఉండే వస్తువుల వివరాలు 30 కోడిగుడ్లు,ఒకకిలో నూనె,రెండు కిలోల పప్పు,5 కిలోల బియ్యం అందించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్ వెంకటేశ్వరరావు ప్రోగ్రామ్ ఆఫీసర్, డాక్టర్ నరేష్, డాక్టర్ నిఖిల్, డిఈఎంఒ తిరుపతయ్య, సిహెచ్ఒ సంపత్ రావు ,హెచ్ఈ సంపత్, భాస్కర్ ,వైద్య సిబ్బంది, డిపిపిఎం సమ్మయ్య, ఎస్టిఎస్ రాజు, ఆశా కార్యకర్తలు సిబ్బంది పాల్గొన్నారు.

సమస్యలు పరిష్కరించకుంటే ఉద్యమాలు చేపడతాం

నవతెలంగాణ-నెల్లికుదురు

వివోఎల సమస్యలను పరిష్కరించకుంటే వివోఎల అందరం కలిసి ప్రభుత్వం పై తిరగబడి గద్దె దిగేంతవరకు ఉద్యమాలు చేపడతామని వివోఏల సంఘం అధ్యక్షుడు బిరు యాకయ్య,మండల అధ్యక్షుడు గుగులోతు హనుమంతు సమ్మె అధ్యక్షురాలు ప్రభుత్వాన్ని హెచ్చరించినట్లు తెలిపారు. మండల కేంద్రంలోని వివోఏల సమ్మె శనివారం రోజు ఆకులు తెలుపుకుంటూ నిరసన చేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మేము గొంతమ్మ కోరికలు కోరుకుంటున్నామని మేము బ్రతకడం కోసం మా పిల్లలను పోషించుకోవడం కోసం మేము చేస్తున్న కష్టాన్ని గుర్తించాలని చేస్తున్న ఉద్యమాన్ని గుర్తించి మా సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు.ప్రభుత్వం దృష్టికి వెళ్లినప్పటికీ ఎందుకు పరిష్కరించడం లేదని వారు ప్రశ్నించారు. మమ్ములను సర్ప్ ఉద్యోగులుగా ప్రకటించి సర్ప్ ఐడి కార్డులు మంజూరు చేసి బీమా సౌకర్యం కల్పించాలని అర్హులైన వివోఏలను సీసీలుగా పదోన్నతులకు అవకాశం కల్పించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక మంలో వివోఏలు నశియాత్, హైమ, స్వప్న, సరిత, ఉష, రాము, శ్రీను, బాలాజీ, ఆదిలక్ష్మి, విజయలక్ష్మి, రాధిక, ఇందిరా, శ్వేత, సరిత, యాకమ్మ రాము, లింగయ్య, మంజుల, సుమతి, రేణుక, లక్ష్మి పాల్గొన్నారు.

జేపీఎస్‌లను రెగ్యులర్ చేస్తూ జీవో విడుదల చేయాలి






నవతెలంగాణ-కొత్తగూడ

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల ప్రొబిషనరీ సమయం పూర్తయినా ప్రభుత్వం రెగ్యులర్ చేయడంలో కాలయాపన చేస్తుందని వెంటనే జేపీఎస్‌లను రెగ్యులర్ చేస్తూ జీవోను విడుదల చేయాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల అధ్యక్షులు గట్టి ప్రశాంత్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలనే ప్రధాన డిమాండ్‌తో సమ్మె బాట పట్టిన జూనియర్ పంచాయితీ కార్యదర్శులు శనివారం కొత్తగూడ మండల కేంద్రంలోని మండల పరిషత్ కార్యాలయం ముందు చేపట్టిన శాంతియుత నిరవధిక సమ్మెలో నల్ల బ్యాడ్జీలతో మౌన దీక్ష చేపట్టి నిరసన తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం తమ పని చేసిన నాలుగు సంవత్సరాల ప్రొబిషనరీ కాలాన్ని సర్వీస్ కాలంగా పరిగణించాలని, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులకు వెంటనే జూనియర్ పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించి క్రమబద్దీకరించాలని డిమాండ్ చేశారు. ఉద్యోగ భద్రత కల్పిస్తామని హామీ ఇచ్చిన రాష్ట్ర ప్రభుత్వం నేటికీ నెరవేర్చలేదన్నారు. ఇప్పటికైనా ఇచ్చిన హామీని నెరవేర్చి జెపిఎస్‌లను రెగ్యులరైజ్ చేయాలన్నారు. విధి నిర్వహణలో ప్రాణాలు కోల్పోయిన వారి కుటుంబాలకు ఎక్స్ గ్రేషియా ప్రకటించాలని, వారి కుటుంబాలలో ఒకరికి ప్రభుత్వ ఉద్యోగం ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం స్పందించే వరకు తమ నిరవధిక సమ్మె కొనసాగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో మండల ప్రధాన కార్యదర్శి గట్టి నిరోష, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సుమన్ రెడ్డి, శ్రీనివాస్, వెంకట్, కవిలాల్, కళ్యాణి, ఇంద్రజ, భవాని,కళ్యాణి, జ్ఞానేశ్వరి పాల్గొన్నారు.

పెద్దవంగర : జూనియర్ పంచాయతీ కార్యదర్శులు ఎదుర్కొంటున్న పలు సమస్యలను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సంఘం మండల ప్రధాన కార్యదర్శి మహేష్, ఉపాధ్యక్షురాలు పావని డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు సంబంధించి రెగ్యులరైజేషన్ జీవోను వెంటనే విడుదల చేయాలని కోరుతూ చేపట్టిన నిరవధిక సమ్మె శనివారం రెండవ రోజుకు చేరుకుంది. జేపీఎస్ నిరవధిక సమ్మెకు ఎంపీడీఓ వేణుగోపాల్ రెడ్డి సంఘీభావం తెలిపారు. ఈ సందర్భంగా జేపీఎస్ మండల నాయకులు మాట్లాడుతూ సీఎం కేసీఆర్ అసెంబ్లీలో చేసిన ప్రకటన ప్రకారంగానే పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేసి, గ్రేడ్ 4 పంచాయతీ కార్యదర్శులుగా గుర్తించాలన్నారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు మణికుమార్, గీత, రమాదేవి, మురళి, అశోక్, సురేందర్, రాజు పాల్గొన్నారు.

కేసముద్రం రూరల్ : తెలంగాణ రాష్ట్రంలో పంచాయతీరాజ్ విభాగంలోని గ్రామపంచాయతీలలో విధులు నిర్వహిస్తున్నటువంటి జెపిఎస్, ఓపిఎస్‌లను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన మాటకు కట్టుబడి తక్షణమే రెగ్యులరైజేషన్ చేస్తూ వారికి ఉద్యోగ భద్రతను కల్పించాలని నేషనల్ హ్యూమన్ రైట్స్ సోషల్ జస్టిస్ సోషల్ సర్వీస్ ఫర్ చేంజ్ ఆఫ్ ఇండియా వ్యవస్థాపక అధ్యక్షుడు మంగళంపల్లి హుస్సేన్ డిమాండ్ చేశారు. శనివారం కేసముద్రం మండల కేంద్రంలోని పంచాయతీ కార్యదర్శుల దీక్షా శిబిరాన్ని సందర్శించి వారికి సంఘీభావం తెలుపుతూ మద్దతు తెలపడం జరిగింది. ఈ సందర్భంగా జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ పానుగంటి విష్ణువర్ధన్ మాట్లాడుతూ రాష్ట్రవ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్నటువంటి న్యాయపరమైన సమ్మెకు నేషనల్ హ్యూమన్ రైట్స్ తమ సంపూర్ణ మద్దతు తెలుపుతుందని ఆయన అన్నారు. ఈ కార్యక్రమంలో ఆర్టిఐ స్టేట్ జాయింట్ సెక్రెటరీ అనపర్తి శ్యామ్, జిల్లా కమిటీ సభ్యులు శ్రీకాంత్, జిల్లా ఎగ్జిక్యూటివ్ మెంబర్ శీలం లింగమూర్తి, కొనకటి మహేందర్ రెడ్డి, పోతుల రవి, జూనియర్ పంచాయతీ కార్యదర్శులు తదితరులు పాల్గొన్నారు.

నెల్లికుదురు : జూనియర్ పంచాయతీ కార్యదర్శులను తక్షణమే పర్మినెంట్ చేయాలని సీపీఎం మండల కార్యదర్శి పెరుమాళ్ళ తిలక్ బాబు ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నెల్లికుదురు మండల కేంద్రంలో ఎంపీడీవో కార్యాలయంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిరవధిక సమ్మెకు సిపిఎం మండల కార్యదర్శి పెరుమాండ్ల తిలక్ సిఐటియు మండల కార్యదర్శి ఇసంపల్లి సైదులు సంఘీభావాన్ని శనివారం కలిపి అనంతరం వారు మాట్లాడుతూ జూనియర్ పంచాయతీ కార్యదర్శులను అర్హులైన వారికి పదోన్నతి కల్పిస్తూ నిరుద్యోగులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శుల జిల్లా అధ్యక్షులు ప్రవీణ్, శరత్, అశ్విని, గణేష్, రాజమణి, విప్లవ సాగరిక అరుణ, ప్రియాంక, రవి తేజ, చందన, మణిదీప్, సారిక, రాకేష్, గ్రామాల జూనియర్ పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

గార్ల :పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం క్రమబద్ధీకరించి వారికి ప్రభుత్వం ఇచ్చిన మాటను నిలుపుకోవాలని సిపిఐ రాష్ట్ర సమితి నాయకులు కట్టెబోయిన శ్రీనివాస్, మద్దివంచ సర్పంచ్ కుసిని బాబురావులు డిమాండ్ చేశారు. జూనియర్ పంచాయతీ కార్యదర్శులను క్రమబద్ధీకరించాలని రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేపడుతున్న సమ్మెకు శనివారం సిపిఐ, న్యూడెమోక్రసి నాయకులు సంఘిబావం తెలిపి మాట్లాడారు. సమ్మెలో పాల్గొన్న వారిలో పంచాయతీ కార్యదర్శులు కిషన్ నాయక్,క్రాంతి, లలితా, సరిత,సరస్వతి, వెంకటేశ్వర్లు, రమేష్, కిరణ్, రామ కృష్ణ,వెంకటేష్,నరసింహారావు,కుమార్,మంగిలాల్, అభిలాష్, అనిల్, మహేష్, సురేందర్,రాజేందర్, కిషోర్ ఉన్నారు.




ములుగు : పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలనీ కల్లు గీత కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి గుండెబోయిన రవిగౌడ్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గ్రామాల అభివృద్ధికి నిరంతరం పంచాయతీ కార్యదర్శులు తోడ్పతున్నారన్నారు. ప్రభుత్వం కార్యదర్శులులతో చర్చలు జరిపి వారి సమస్యలు పరిష్కారం చేయాలన్నారు. రెండో రోజు శనివారం కేంద్రంలోని ఎంపీడీఓ కార్యాలయ ఆవరణలో జరుగుతున్న నిరవధిక సమ్మెకు మద్దతు ప్రకటించారు.

వివోఏల వినూత్న నిరసన





నవతెలంగాణ-కొత్తగూడ

మండల కేంద్రంలో వివోఏలు చేపట్టిన నిరవధిక సమ్మె 13వ రోజుకు చేరుకుంది. ఈ సందర్భంగా శనివారం వివోఏలు తమ సమస్యలు పరిష్కరించాలని పచ్చి ఆకులు తింటూ వినూత్నంగా నిరసన తెలిపారు. ఈ కార్యక్రమంలో వివోఏలు సమ్ములాల్, సురేష్, దేవ్ సింగ్, రాజేశ్వర్, పద్మ పాల్గొన్నారు.

గార్ల : గత 13 రోజులుగా వివోఏలు తమ సమస్యలను పరిష్కరించాలని నిరవధిక సమ్మె చేస్తున్న ప్రభుత్వానికి చీమకుట్టినట్లు కూడా లేదని వారి సమస్యలను పట్టించుకోకుండా సమ్మెను మరింత జఠిలం చేసేందుకు ప్రభుత్వం కుట్రలు పన్నుతుందని సిఐటియు మండల కన్వీనర్ కందునూరి శ్రీనివాస్, ఐకెపి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షురాలు కందుల శోభలు అన్నారు. తెలంగాణ ఐకెపి ఉద్యోగుల సంఘం సిఐటియు అనుబంధం ఆధ్వర్యంలో గత రెండు వారాల నుండి చేస్తున్న నిరవాధిక సమ్మె శనివారం 13వ రోజుకు చేరుకున్న సందర్భంగా పట్టణం లో బిక్షాటన చేపట్టి వినూత్న రీతిలో నిరసన వ్యక్తం చేశారు. ప్రస్తుతం పెరిగిన నిత్యవసర వస్తువుల ధరలకు అనుకూలంగా వారికి నెలకు 26 వేల రూపాయల వేతనం చెల్లించి వారికి ఉద్యోగ భద్రత, ఇన్సూరెన్స్, గుర్తింపు కార్డులు మంజూరు చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. తక్షణమే ప్రభుత్వం తమ సంఘం రాష్ట్ర నాయకులతో చర్చించి సమస్యల పరిష్కారానికి కషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు సిహెచ్. మౌనిక, మండల నాయకులు బి. ఉమా, వినోద, టి.రమా,అనిత,వీరలక్ష్మి,సరోజ, కల్పన, మనోహర్,స్వప్న, శ్రీజ,అరుణ,శ్రీను, సురేష్, వెంకటేష్,సైదులు తదితరులు ఉన్నారు.

మహబూబాబాద్ : 13 రోజులుగా రాష్ట్ర వ్యాప్తంగా నిరవధిక సమ్మె చేస్తున్నటువంటి ఐకెపి వివోఏలకు సంపూర్ణ మద్దతు ప్రకటించినట్లు ఆమ్ ఆద్మీ పార్టీ విద్యార్థి విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మాలోతు సురేష్ బాబు తెలిపారు. శనివారం మానుకోట పట్టణంలో తాహసీల్దార్ కార్యాలయం ముందు నిర్వహిస్తున్న సమ్మె శిబిరానికి చేరుకొని ఐకెపి వివోఏ ఉద్యోగులతో మాట్లాడటం జరిగింది. ఈ సందర్భంగా సురేష్ బాబు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం వివోఏ ఉద్యోగులను బానిసలుగానే చూస్తుంది తప్ప వారి హక్కులను ఏమాత్రం పట్టించుకోవడంలేదని వారు మండిపడ్డారు.తక్షణమే వారి సమస్యలను పరిష్కరించాలనీ లేనియెడల ప్రభుత్వం మెడలు వంచినైనా వారి హక్కుల సాధనలో ఆమ్ ఆద్మీ పార్టీ నిలబడుతుందని తెలిపారు.

జర్మనీ ఉద్యోగాల కొరకు ఆన్లైన్లో దరఖాస్తు చేసుకోవాలి

ఉపాధి కల్పనాధికారి కుమారస్వామి

నవతెలంగాణ-ములుగు

తెలంగాణ ఓవర్సీస్ మ్యాన్ పవర్ కంపెనీ లిమిటెడ్ (టామ్ కామ్), తెలంగాణ ప్రభుత్వంలోని కార్మిక, ఉపాధి శిక్షణ, కర్మాగారాల శాఖ క్రింద ఒక రిజిస్టర్డ్ రిక్రూట్ మెంట్ ఏజెన్సీ మన తెలంగాణ నుండి అర్హత కలిగిన నైపుణ్యం కలిగిన, సెమీ స్కిల్డ్ కార్మికులను విదేశాలలో ఉపాధి కొరకు సహాయం చేస్తున్నదని జిల్లా ఉపాధి కల్పన అధికారి కుమారస్వామి శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ప్రస్తుతం జర్మనీలో సాఫ్ట్ వేర్ డెవెలపర్స్, సాఫ్ట్ వేర్ ఇంజనీర్స్, సిస్టమ్ అడ్మినిస్ట్రేటర్స్, ప్రాజెక్ట్ మేనేజర్స్, కన్సల్టెంట్‌లుగా పనిచేయుటకు సురక్షిత మైన చట్టబద్ధమైన వలస మార్గాల ద్వారా ఉపాధి పొందడంలో అభ్యర్థులకు సహాయం చేస్తుందన్నారు.ఆసక్తి గల అభ్యర్థులు మా వెబ్‌సైటు www.tomcom.telagana.gov.in లేదా మొబైల్ యాప్‌లో నమోదు చేసుకోగలరు లేదా మీ రెజ్యూమను hrm-tomcom-letf@telangana.gov.inకి మెయిల్ చేయగలరని, మరిన్ని వివరాలకు 9100798204, 7893566493 నంబర్లకు ఫోన్ చేయాలని ఆయన తెలిపారు.

ప్రహ్లాద్ పరామర్శ



నవతెలంగాణ-మంగపేట

మండలంలో ములుగు మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ అజ్మీర ప్రహ్లాద్ శనివారం సుడిగాలి పర్యటన చేశారు. తన అనుచరులతో కలిసి మండలంలోని పలు గ్రామాల్లోని బాదితులను కలిసి తను భరోసా ఇచ్చారు. కమలాపురంకు చెందిన పార్టీ నాయకుడు అన్నపురెడ్డి రాణాప్రతాపరెడ్డి అన్న ప్రతాపరెడ్డి ఇటీవల మృతి చెందగా ఆ కుటుంబాన్ని పరామర్శించారు. కోమటిపల్లికి చెందిన పార్టీ నాయకుడు యాక్సిడెంట్‌తో కాలు విరగి చికిత్స పొందుతున్న రామదాసుని పరామర్శించారు. పసుపులేటి సుబ్బారావు రోడ్డు ప్రమాదంలో గాయపడగా ఆయనను పరామర్శించారు. మండల కేంద్రానికి చెందిన గ్రామపంచాయతీ కార్మికుడు యాకూబ్ పాషా ఇటీవల మృతి చెందగా ఆయన తల్లిని కలిసి పరామర్శించి అండగా ఉంటానని భరోసా ఇచ్చారు. ఆయన వెంట నాయకులు రైతుబంధు జిల్లా సభ్యుడు పచ్చా శేషగిరిరావు, సిద్ధంశెట్టి వై కుంఠం, సామ మోహన్ రెడ్డి, ఆత్మ మాజీ చైర్మన్ పగిడిపల్లి వెంకటేశ్వర్లు, ఇంతి యాజ్(బుట్టో), శ్రీనివాసాచారి, ఆళ్ల రాణి, మహమ్మద్ అయూబ్, యలవర్తి శ్రీనివాసరావు, అటిక ముత్తయ్య, గఫార్ ఖాన్, ప్రశాంత్,రాజేష్, రమేష్, రాజు పాల్గొన్నారు

కార్యదర్శుల సమ్మె న్యాయమైనది : ఎంపీడీవో



నవతెలంగాణ-గోవిందరావుపేట

జూనియర్ పంచాయతీ కార్యదర్శుల సమ్మె న్యాయమైనదని పరిష్కరించాల్సిన అవసరం ప్రభుత్వంపై ఎంతైనా ఉందని ఇన్చార్జి ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ అన్నారు. శనివారం మండల కేంద్రంలో మండల పరిషత్ కార్యాలయం ముందు నిరవధిక సమ్మె చేస్తున్న జూనియర్ కార్యదర్శులకు సత్యాంజనేయ ప్రసాద్ సంపూర్ణ మద్దతు ప్రకటించారు. ఈ సందర్భంగా ఎంపీడీవో సత్యాంజనేయ ప్రసాద్ మాట్లాడుతూ మూడు సంవత్సరాల ఒప్పందం మీద విధుల్లో చేరినప్పటికిని మరో సంవత్సరం పొడిగించిన విధులను చక్కగా నిర్వర్తించి ప్రభుత్వ ప్రతిష్టను అంచెలంచెలుగా పెంచి విధినిర్వహణలో క్రమశిక్షణతో కొనసాగుతున్న పంచాయతీ కార్యదర్శుల న్యాయమైన డిమాండ్‌ను ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలన్నారు. పల్లె ప్రకృతి వనం సిగ్రిగేషన్ షర్ప్ నిర్వహణ హరితహారం స్మశాన వాటికలు జనన మరణల నమోదు ఇంటి పన్ను వసూలు పారిశుద్ధ్య నివారణ ఉపాధి హామీ పనులలోను అన్నింట అద్భుతంగా రాణిస్తూ ఫలితాలను సాధిస్తున్న కార్యదర్శుల న్యాయమైన డిమాండును నెరవేర్చి సమ్మెను విరమింపజేయాలని అన్నారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శులు భూక్య సారయ్య, పోలేపల్లి అశోక్, అంజన్ కుమార్, భారతి, స్వాతి, రోజా,రజిత, లలిత, శ్రీతేజ, ఆమని,సాజియా, ఉస్మాన్, క్రాంతి కుమార్ తదితరులు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలతో రైతులకు లాభం





నవతెలంగాణ-మంగపేట

మాక్స్ దాన్యం కొనుగోలు కేంద్రాలకు దాన్యం తరలించి ప్రభుత్వ మద్దతు ధర పొందాలని రైతు సమన్వయ సమితీ జిల్లా కన్వీనర్ పల్లా బుచ్చయ్య అన్నారు. శనివారం మండలంలోని నర్సాపురం బోరు గ్రామంలో ఏర్పాటు చేసిన మాక్స్ దాన్యం కొనుగోలు కేంద్రాన్ని బుచ్చయ్య ప్రారంబించి మాట్లాడారు. దేశంలోని 29 రాష్ట్రాల్లో ఎక్కడా లేని విధంగా తెలంగాణలో దాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించి రైతుల ధాన్యం కొనుగోలు చేస్తున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో బీఆర్ఎస్ నాయకులు నేలపట్ల రామచంద్రారెడ్డి, కుడుముల లక్ష్మీనారాయణ, పచ్చా శేషగిరిరావు, సామ మోహన్ రెడ్డి సిద్ధంశెట్టి వైకుంఠం, రైతులు మన్నె నాగేవ్వరరావు, పూసాల కనకం, శివ కేశవ్, వడ్లకొండ లక్ష్మీనర్సయ్య, బొల్లె రాములు, చిట్టి పోతుల సారయ్య, రాము, సెంటర్ ఇంచార్జ్ నేలపట్ల నవీన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చిన్నగూడూరు : రైతులు దళారులను నమ్మి మోసపోవద్దని ఎంపీపీ వల్లూరి పద్మ వెంకట్ రెడ్డి, జెడ్పీటీసీ మూల సునీత మురళీధర్ రెడ్డి అన్నారు. శనివారం మండలంలోని గుండంరాజుపల్లి, ఉగ్గంపల్లి, జయ్యారం గ్రామంలో ఐకేపీ ఆధ్వర్యంలో వరి ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రారంభించారు. ఈ సందర్భంగా వాళ్లు మాట్లాడుతూ రాష్ట్రంలో రైతులు ఎలాంటి నష్టం కలుగకుండా ముఖ్యమంత్రి కేసిఆర్ అన్ని విధాలుగా ఆదుకునే మార్గాలను తయారు చేసి రైతుకు అండగా నిలిచారని కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎమ్మార్వో రామకృష్ణ వరప్రసాద్, మండల కోఆప్షన్ సభ్యులు మోసీన్ బేగ్, సర్పంచ్‌లు రాధా ముత్తయ్య, పట్ల సలీమా, పూలమ్మ మల్లేష్, ఎంపీటీసీలు ఉదయమ్మ కొమిరెల్లి, మమత శ్రీను, యువ నాయకులు చెన్నారెడ్డి, మంగీలాల్, ఎపివొ పాపయ్య, మార్కెట్ కమిటీ డైరెక్టర్ శ్రీనివాస్ రెడ్డి, సిఎలు శ్రీరాములు, రైతులు, ప్రజాప్రతినిధులు పాల్గొన్నారు.

వెంకటాపురం : ధాన్యం దళారులకు విక్రయించి మోసపోకుండా ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో విక్రయించి ప్రభుత్వం నిర్ణయించిన మద్దతు ధర పొందాలని పిఏసీఎస్ అధ్యక్షులు చిడెం మోహనరావు రైతులకు సూచించారు.శనివారం సహకర సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని వెంకటాపురంలో 2, బర్లగూడెం, అలుబాక, శివాపురం ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఆ సంఘం అధ్యక్షులు చిడెం మోహనరావు ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో జడ్పీటీసీ పాయం రమణ మండల తహశిల్దార్ నాగరాజు, సంఘ ఉపాధ్యక్షుడు చిట్టెం ఆదినారాయణ, సంఘం సిఈఓసత్యనారాయణ తదితరులు పాల్గొన్నారు.



తొర్రూర్ రూరల్ : ప్రభుత్వం ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను రైతులు సద్వినియోగం చేసుకోవాలని తొర్రూరు ఎంపీపీ తూర్పాటి చిన్న అంజయ్య అన్నారు.శనివారం మండలంలోని ఫతేపూరం, వెంకటాపురం గ్రామంలో ఐకేపి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన దాన్యం కొనుగోలు కేంద్రాలను సర్పంచ్లు శీలం లింగన్న గౌడ్, గూడెల్లి సోమ నర్సమ్మలతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఇట్టే శ్యాంసుందర్ రెడ్డి, మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్.కె అంకూస్,బీఆర్ఎస్ మండల ప్రధాన కార్యదర్శి నలమాస ప్రమోద్, ఏపీఎం ఉపేందర్, ఉప సర్పంచ్‌లు ఇట్టే మల్లారెడ్డి, రవి, నాయకులు మోహన్, రామకృష్ణ, కరణ్‌సింగ్,వెంకట్రాములు,నాగిరెడ్డి, యాకయ్య, సీసీలు రేణుక, వివోఏలు రజిత, కవిత, యమున, సంధ్య, సంఘం కార్యదర్శి మాధవి, రైతులు తదితరులు పాల్గొన్నారు.

నష్టపోయిన రైతులందరికీ నష్టపరిహారం అందిస్తాం : మంత్రి ఎర్రబెల్లి

నవతెలంగాణ-జనగామ

అకాల వడగళ్ల వర్షం ద్వారా పంట నష్టపోయిన రైతులకు,కౌలు రైతులందరికీ నష్టపరిహారం అందించేందుకు ప్రభుత్వం చర్యలు తీసుకుంటుందని పంచాయతీరాజ్, గ్రామీణ అభివృద్ధి, గ్రామీణ మంచినీటి సరఫరా శాఖ, మిషన్ భగీరథ చైర్మన్ ఎర్రబెల్లి దయాకర్ రావు అన్నారు. అకాల వర్షాలు, పంటల నష్టాలు, ధాన్యం కొనుగోలు వంటి పలు అంశాల మీ ద జనగామ జిల్లా కలెక్టరేట్‌లోని సమావేశ మందిరంలో శనివారం సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ దెబ్బతిన్న పంటల నష్టాలను వెంటనే అంచనా వేసి ప్రభుత్వానికి పంపించినష్టపోయినరైతులకు పరిహారం అందేలా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు.జిల్లాలో పంట నష్టపోయిన ప్రతి రైతుకు, కౌలు రైతుకు సమానంగా నష్టపరిహారం ప్రభుత్వం అందిస్తుందన్నారు. పంట నష్టము ధాన్యం కొనుగోలు కేంద్రాల నిర్వహణ కోసం వ్యవసాయ, రెవెన్యూ శాఖ సంబంధిత విభాగాల సిబ్బంది అప్రమత్తంగా ఉండి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా చర్యలు తీసుకోవాలన్నారు. ఈ సందర్భంగాజిల్లా కలెక్టర్ సిహెచ్.శివలింగయ్య మాట్లాడుతూ జిల్లాలో వడగండ్ల వానవల్ల జరిగిన పంట నష్టం వరిపంట 44 166 ఎకరాలు, మామిడి 3297 ఎకరాలు, మొక్కజొన్న 430 ఎకరాలు, కూరగాయలు 93 ఎకరాలు,19 గృహాలు కూలడం జరిగినట్లు అంచనా వేయడం జరిగిందన్నారు. అట్టి ప్రతి పాదనలు వెంటనే సిద్ధం చేయడానికి ప్రత్యేక బృందాలను నియమించామన్నారు. జిల్లాలో వరి ధాన్యం కొనుగోలుకు అన్ని ఏర్పాట్లు చేసి రైతులకు ఎలాంటి ఇబ్బందులు లేకుండా సంబంధిత అధికారులకు ఆదేశాలు జారీ చేశామని ఆయన తెలిపారు. ఈ సమావేశంలోజనగామ ఎమ్మెల్యే ముత్తిరెడ్డి యాదగిరి రెడ్డి మాట్లాడుతూ జిల్లాలో వడగళ్ల వాన వల్ల నష్టపోయిన ప్రతి రైతుకు పరిహారం అందేందుకు కషి చేస్తామని కౌలు రైతు కూడా సమానంగా నష్టపరిహారం అందిస్తామన్నారు. పంట నష్ట వివరాలు సంబంధిత అధికారులు కచ్చితంగా నిర్వహించాలని ఆయన సూచించారు.ఈ సమీక్ష సమావేశంలో జనగామ జడ్పీ చైర్మన్ పాగాల సంపత్ రెడ్డి, అడిషనల్ కలెక్టర్ ప్రఫుల్ దేశాయ్, మున్సిపల్ చైర్ పర్సన్ పోకల జమున, మార్కెట్ కమిటీ చైర్మన్ బాల్దే సిద్దిలింగం, డిఆర్డిఓ ప్రాజెక్ట్ డైరెక్టర్ జి రామిరెడ్డి, ఆర్డిఓ కృష్ణవేణి, డిఏఓ వినోద్ కుమార్, సిపిఓ ఇస్మాయిల్, డిఎస్ఓ ఎం.రోజారాణి, డిఎం సంధ్యారాణి, సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

మే 1న కార్మిక ఆత్మీయ సంబరాలు

జిల్లా కార్మిక శాఖ అధికారి వినోద

నవతెలంగాణ-ములుగు

మే డే ప్రపంచ కార్మిక దినోత్సవాన్ని పురస్కరించుకొని రాష్ట్ర ప్రభుత్వం ఆదేశాల మేరకు మే1వ తేదీన సోమవారం జిల్లా కేంద్రంలో కార్మిక ఆత్మీయ సంబరాలు ములుగు జిల్లా పంచాయతీ రైతు వేదిక వద్ద ఉదయం 10 గంటలకు నిర్వహించనున్నట్లు జిల్లా కార్మిక శాఖ అధికారిని వినోద శనివారం ఒక ప్రకటనలో తెలిపారు.కార్మిక శాఖ ద్వారా జిల్లాలో నమోదు కాబడిన 38,429 మంది లేబర్ కార్డు కలిగిన భవన, ఇతర నిర్మాణ కార్మికులకు, మే, 1వ తేదీ నుండి మే 3 వ తేదీ వరకు వైద్య ఆరోగ్య పరీక్షలు, జిల్లా కేంద్రంలోని గ్రామపంచాయతీ కార్యాలయంలో నిర్వహించనున్నట్లు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. ఈ సదవకాశాన్ని జిల్లాలోని కార్మికులు సద్వినియోగం చేసుకోవాలని ఆమెకోరారు.కార్మిక ఆత్మీయ సంబరాల కార్యక్రమంలో కార్మికులకు సంబంధించిన సంక్షేమ పథకాల పై అవగాహన కార్యక్రమం ఉంటుందని జిల్లా కార్మిక శాఖ అధికారిని వినోద్ ఈ ప్రకటన ద్వారా తెలిపారు.పూర్తి వివరాలకు సెల్ నెం.9492555282.ఆ వివిధ కార్మిక సంఘాల నాయకులకు ఆమె కోరారు.

బాధితుడిని పరామర్శించిన పోరిక గోవింద్ నాయక్

నవతెలంగాణ-ములుగు




ములుగు మండలం కొత్తూరు గ్రామంలోని గొత్తెల పెంపకం సంఘానికి చెందిన సభ్యులు పోతరాజు సమ్మయ్య కొద్ది రోజుల క్రితం నుండి అనారోగ్యన్నికీ గురై కాళ్లకి ఇన్ఫెక్షన్ వలన నడవలేని స్థితిలో ఉండి ములుగు జిల్లా ఆసుపత్రిలో చేరి చికిత్స పొందుతుండగా శనివారం జిల్లా గ్రంధాలయ చైర్మన్ పోరిక గోవింద్ నాయక్,మాజీ పిఏసి ఎస్ చైర్మన్ వేల్పూరి సత్యనారాయణ రావు సమ్మయ్య అరోగ్య పరిస్తితి చికిత్స వివరాల గురించి అడిగి తెలుసుకున్నారు. డాక్టరుతో మాట్లాడి మంచి ట్రీట్మెంట్ అంధిచే విధంగా కృషి చేస్తామని, ఏమీ అధైర్య పడవద్దు అని భరోసా కల్పించారు.



అనుదినం జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక





అపరిచితులకు ఆశ్రమం ఇవ్వద్దు : ఎస్సై శ్రావణ్ కుమార్

నవతెలంగాణ-తాడ్వాయి

అపరిచితులకు, సంఘ విద్రోహ శక్తులకు ఆశ్రమం ఇవ్వద్దని తాడ్వాయి అటాచ్డ్ ఎస్సై శ్రావణ్ కుమార్ అన్నారు. శనివారం మండలంలోని కొండపర్తి లక్ష్మయ్య గుంపు గుత్తి కోయ గూడెంలో సివిల్, సిఆర్పిఎఫ్ పోలీస్ బలగాలతో కమ్యూనిటీ కాంటాక్ట్ ప్రోగ్రాం(కార్డన్ సెర్చ్) నిర్వహించారు. ఉదయమే గొతికొయ గూడానికి చేరుకొని గుడిసెలలో సోదాలు నిర్వహించారు. ప్రతి వ్యక్తికి, మహిళలకు, యువతకు కౌన్సిలింగ్ ఇచ్చారు.ఈ సందర్భంగా అటాచ్డ్ ఎస్సై శ్రావణ్ కుమార్ మాట్లాడుతూ సంఘవిద్రోహ శక్తులకు, అపరిచితులకు ఆశ్రమం కల్పించ వద్దని తెలిపారు.ఎలాంటి అసాంఘిక కార్యకలాపాలకు పాల్పడిన వారిపై చట్టపరమైన కఠిన చర్యలకు, శిక్షాఅర్హులవుతారని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎస్సై గన్మెన్ అప్పల రమేష్, పూజారి రమేష్, సీఆర్పీఎఫ్,సివిల్ పోలీసులు తదితరులు పాల్గొన్నారు.

గ్రామ పంచాయతీలకు నిధులు సమకూర్చేది కేంద్ర ప్రభుత్వమే

నవతెలంగాణ-కొత్తగూడ

గ్రామపంచాయతీలలో చేపట్టే అన్ని అభివృద్ధి కార్యక్రమాలకు నిధులు మొత్తం సమకూర్చేది కేంద్ర ప్రభుత్వమేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, భద్రాచలం పాలక్ యాప సీతయ్య, బిజెపి గిరిజన మోర్చా రాష్ట్ర అధికార ప్రతి నిధి తాటి కృష్ణలు అన్నారు. శనివారం మండలంలో మండల కేంద్రానికి చెందిన వార్డు మెంబర్ మల్లెల రామయ్య, సాదిరెడ్డిపల్లి గ్రామానికి చెందిన రిటైర్డ్ ఏఎస్ఐ వాసం సారయ్య, వాసం వెంకటేష్, ఆలూరి వీరస్వామిలు బిజెపి మండల అధ్యక్షులు వాసం మునిందర్ ఆధ్వర్యంలో బిజెపిలో చేరగా వారికి బీజేపీ కండువాలు కప్పి పార్టీలోకి ఆహ్వానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం చేపట్టే అభివృద్ధి కార్యక్రమాలు ప్రజల్లోకి బలంగా దూసుకెళ్తున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో బిజెపి జిల్లా కార్యదర్శి భూపతి తిరుపతి, మండల ప్రధాన కార్యదర్శులు యాదగిరి మురళి, తోటకూరి మధు, గిరిజన మోర్చా జిల్లా ప్రధాన కార్యదర్శి ఈసం నరేష్, బిజెపి మండల కోశాధికారి తుపాకుల పరుశురాం, బీజేవైఎం మండల అధ్యక్షులు కొట్టే శ్రీనివాస్,సాదిరెడ్డిపల్లి శక్తి కేంద్రా ఇన్చార్జి మంచాల సారయ్య, పెనుక రామయ్య,ఈక రామన్న, ధనసరి రంజిత్ పాల్గొన్నారు.

రైతులకు ఆదుకునేందుకే న్యాయ సేవా సంస్థ

నవతెలంగాణ-మంగపేట

రైతులను అన్ని విధాలుగా ఆదుకునేందుకే జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ పని చేస్తుందని జిల్లా న్యాయ సేవా అధికార సంస్థ, జిల్లా ప్రధాన న్యాయమూర్తి పీవీపీ.లలిత శివ జ్యోతి అన్నారు. శనివారం రాష్ట్ర న్యాయ సేవా అధికార సంస్థల సూచన మేరకు అగ్రి లీగల్ ఎయిడ్ క్లినిక్‌ను మండల కేంద్రంలోని రైతు వేధికలో ప్రారంభించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన పివిపి లలిత శివ జ్యోతి మాట్లాడుతూ రైతుల సమస్యలను ఈ క్లినిక్ ద్వారా పరిష్కరిస్తామన్నారు. కార్యక్రమంలో టీ.మాధవి కార్యదర్శి కమ్ సీనియర్ సివిల్ జడ్జి జిల్లా న్యాయ సేవ అధికార సంస్థ ములుగు, ఎన్.శ్రీధర్ అసిస్టెంట్ డైరెక్టర్ ఆఫ్ అగ్రికల్చరల్ ఏటూరు నాగారం, వ్యవసాయాధికారి ఎన్.చేరాలు, వ్యవసాయ విస్తరణ అధికారి మౌనిక, జిల్లా రైతుబంధు సమితి అధ్యక్షులుపల్లా బుచ్చయ్య, సొసైటీ చైర్మన్ తోట రమేష్, రైతుబంధు సభ్యులు పచ్చ శేషగిరిరావు, మండల రైతు బంధు సమితి అధ్యక్షులు సామ మోహన్ రెడ్డి, ఎస్సై షేక్ తహర్ బాబా పాల్గొన్నారు.

బిల్ట్ పీఎఫ్ కార్మికులను ఆదుకోవాలి

నవతెలంగాణ-మంగపేట

30 సంవత్సరాలుగా బిల్ట్‌లో పని చేసిన పీఎఫ్ క్యాజువల్ కార్మికులను ఆదుకోవాలని పీఎఫ్ జేసీ నాయకులు శనివారం ప్రకటనలో కోరారు. బిల్ట్ నిర్మాణ దశ నుండి మూతపడే వరకు పని చేసిన తమకు 10 సంవత్సరాలుగా జీవనోపాధి లేక కుటుంబాలు రోడ్డున పడ్డాయని ఆవేదన వ్యక్తం చేశారు. కర్మాగారంలో పని చేసిన కాలంలో తమకు రావాల్సిన బెనిఫిట్స్‌ను వెంటనే ఇప్పించి ఆదుకోవాలని యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు.

ఎకరానికి 30,000 ఇయ్యాలి : షర్మిలా

నవతెలంగాణ-మహబూబాబాద్

అకాల వర్షాల మూలంగా నష్టపోయిన రైతులకు ఎకరానికి 30వేల రూపాయలు ఇయ్యాలని వైయస్సార్ తెలంగాణ పార్టీ అధ్యక్షురాలు వైయస్ షర్మిల డిమాండ్ చేశారు. శనివారం కురవి మండలం అయ్యవారి పల్లె గ్రామంలో జరిగిన పంట నష్టాన్ని షర్మిల పరిశీలించారు.ఈ సందర్భంగా షర్మిల మాట్లాడారు. మహబూబాబాద్ జిల్లాలో రెండుసార్లు వచ్చినాకాల వర్షాల వలన 30 వేల ఎకరాల్లో పంట నష్టం జరిగిందని అన్నారు. వరి,మొక్క జొన్న,మామిడి పంటలు దారుణంగా దెబ్బ తిన్నాయి అన్నారు.వడగండ్ల పడితే సీఎం గాలి మోటార్‌లో వచ్చిఎకరాకు 10 వేలు ఇస్తామని అబద్ధపు హామీ ఇచ్చాడు అని విమర్శించారు. ఎకరానికి 10000 ఇస్తానని మాట ఇచ్చి నెల రోజులు దాటింది పది రూపాయలు కూడా ఇవ్వలేదని అన్నారు.పంట నష్టం జరిగితే పరిహారం ఇవ్వలేని స్థాయిలో మన ముఖ్యమంత్రి ఉన్నారని విమర్శించారు. రైతులను ఆదుకోలేని ముఖ్యమంత్రి ఉండి దండుగ అని అన్నారు. చేతికొచ్చిన పంట నేల పాలు అయ్యిందని రైతులు బోరున విలపిస్తుందని ఆవేదన వ్యక్తం చేశారు. కిసాన్ ప్రభుత్వం,రైతు రాజ్యం అని చెప్తున్నారు..ఇదేనా రైతు రాజ్యం అని ప్రశ్నించారు. గత నెల రోజులుగా రాష్ట్రంలో పడిన వర్షాలకు 9.50లక్షల ఎకరాల్లో పంట నష్టం జరిగింది అన్నారు. టిఆర్ఎస్ అధికారంలోకి వచ్చిన 9 ఏళ్లలో 14 వేల కోట్ల పంట నష్టం జరిగింది అన్నా ఇప్పటి వరకు ఒక్క రూపాయి ఇచ్చిన దిక్కు లేదు అన్నా కెసిఆర్ రైతులను నట్టేటముంచాడని రైతు ద్రోహి అని రైతు వ్యతిరేకి అని విమర్శించారు.

సుప్రీం కోర్టు తీర్పు అమలు చేయాలి

నవతెలంగాణ-గార్ల/డోర్నకల్

అంగన్ వాడీ టీచర్స్, హెల్పర్స్, మిని వర్కర్‌లకు గ్రాట్యూటి పైన సుప్రీం కోర్టు వెలవడించిన తీర్పును అమలు చేయాలని అంగన్ వాడీ టిచర్స్ యూనియన్ జిల్లా కార్యదర్శి బి.సరోజ కోరారు.అంగన్ వాడి టీచర్స్, సిబ్బంది లకు సుప్రీం కోర్టు వెలువడించిన గ్రాట్యూటి తీర్పు ను అమలు చేయాలని, అంగన్ వాడీల సమస్యల ను పరిష్కరించాలని అంగన్ వాడీ టీచర్స్ అండ్ హెల్పర్స్ యూనియన్ (సిఐటియు) అధ్వర్యంలో శనివారం డోర్నకల్ సిడిపివో ఎల్లమ్మకు వినతిపత్రం అందించారు.ఈ సందర్భంగా సరోజ మాట్లాడుతూ అంగన్ వాడిలకు కనీస వేతనం ఇవ్వాలని, వారిని కార్మికులుగా గుర్తించాలని 25 ఏప్రిల్ 2022న సుప్రీం కోర్టు తీర్పు వెలువడించి సంవత్సరం గడుస్తున్న ప్రభుత్వాలు ఇంతవరకు తీర్పు ను అమలు చేయకపోవడం శోచనీయం అన్నారు.రాష్ట్ర వ్యాప్తంగా అంగన్ వాడీలలో పని చేస్తున్న 70 వేల మంది కి పని ఉద్యోగ భద్రత కల్పించి, వారికి కనీస వేతనాలు అమలు చేయాలని డిమాండ్ చేశారు. వినతిపత్రం అందజేసిన వారిలో నాయకులు జె.తార,యం.జ్యోతి, డి.రూప, కె.విజయలక్ష్మి, యం.మంజుల, బి.అరుణ, జె.కవితా తదితరులు ఉన్నారు.

విద్యా లక్ష్యంగా విద్యార్థులు పోరాటం చేయాలి



నవతెలంగాణ-మహబూబాబాద్

అందరికీ సమాన విద్య లక్ష్యంగా విద్యార్థులు పోరాటం చేయాలి అని జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద అన్నారు. భారత విద్యార్థి ఫెడరేషన్ ఎస్ఎఫ్ఐ మహబూబాబాద్ జిల్లా కమిటీ ఆధ్వర్యంలో జిల్లాస్థాయి విద్య విజ్ఞానిక శిక్షణ తరగతులు శనివారం స్థానిక పెరుమండ్ల జగన్నాథం భవన్‌లో జిల్లా కార్యదర్శి సాయి కుమార్ అధ్యక్షతన నిర్వహించడం జరిగింది. ఈక్లాస్‌లను బోధించడానికి క్లాస్ టీచర్‌గా జనవిజ్ఞాన వేదిక జిల్లా ప్రధాన కార్యదర్శి లింగంపల్లి దయానంద్ శాస్త్రీయ ధృక్పథం-మూఢ నమ్మకాలు విద్యార్థుల కర్తవ్యం అనే అంశం పై బోధించడం జరిగింది.రెండవ క్లాస్ ప్రస్తుత రాజకీయ పరిస్థితులు విద్యార్థులపై ప్రభావం అనే అంశం పై ఎస్ఎఫ్ఐ మాజీ రాష్ట్ర నాయకులు సాదుల శ్రీనివాస్ బోధించడం జరిగింది. ఈ సందర్భంగా లింగంపల్లి దయానంద్ మాట్లాడుతూ దేశంలో రోజురోజుకీ అశాస్త్రీయ ఆలోచనలతో మూఢనమ్మకాల పేరుతో అసాంఘిక కార్యకలాపాలు పెరిగిపోతున్నాయి అని అన్నారు. దేశాన్ని నడిపించేది కేవలం సైన్స్ మాత్రమే అని కొనియాడారు, కావున విద్యార్థులంతా సైన్స్ వైపు నడవాలని పిలుపునిచ్చారు. ప్రస్తుతం కేంద్రంలో ఉన్న మోడీ ప్రభుత్వం డార్విన్ అనే సిద్ధాంతాన్ని పాఠ్య పుస్తకాల్లో నుంచి తీసివేయడం అంటే విద్యార్థుల మూఢనమ్మకాలు పెంచడమే అని అర్థం అన్నారు. డార్విన్ సిద్ధాంతాన్ని తీసివేయడం దారుణమని అన్నారు. సైన్స్ లేకపోతే భవిషత్తు మనుగడ ప్రశ్నార్థకంగా ఉంటుందని అన్నారు. అదేవిధంగా సాధుల శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రస్తుతం ఉన్న రాజకీయ పార్టీలు విద్యార్థుల భవిష్యత్తుతో చెలగాటమాడుతున్నాయని అన్నారు.. దేశంలో రోజురోజుకు నిరుద్యోగం పెరిగిపోయి విద్యార్థుల అవస్థలు పడుతున్నారని అన్నారు.విద్యార్థలు భవిష్యత్తులో పోరాటానికి సిద్ధంగా కావాలని పిలుపునిచ్చారు...ఈ కార్యక్రమంలో ఎస్ఎఫ్ఐ జిల్లా ఉపాధ్యక్షులు మధు,జిల్లా సహాయ కార్యదర్శి గుగులోతు సూర్య ప్రకాష్,వీరబాబు,జ్యోతి బాస్,నాయకులు సింహాద్రి, మురళి, అనూష, శ్రావణి, లావణ్య,ప్రవీణ్,వినోద్ విద్యార్థి నాయకులు పాల్గొన్నారు

ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తి రగిలించిన మేడే

నవతెలంగాణ-కేసముద్రం రూరల్



శ్రమ దోపిడిని నిరసిస్తూ యావత్ ప్రపంచ కార్మికుల్లో స్ఫూర్తిని రగిలిస్తూ వేసిన ముందడుగే మేడే అని సిఐటియు అనుబంధ భవన నిర్మాణ కార్మిక సంఘం మండల అధ్యక్షుడు ముల్క మురళి అన్నారు. 135వ మే డే ఉత్సవాల సందర్భంగా కేసముద్రంలో శనివారం కార్మిక సంఘం జెండా పెద్దలకు రంగులు వేయడం, అరుణ తోరణాలు కట్టడం చేశారు. ఈ సందర్భంగా భవన నిర్మాణ కార్మికుల మండల అధ్యక్షుడు ముల్క మురళి మాట్లాడుతూ 1886లో చికాగో నగరంలో హక్కుల కోసం పోరాడుతున్న కార్మికులపై పోలీసులు కాల్పులు జరపగా అమరులైన కార్మికుల త్యాగాల గుర్తుగా మేడేను జరుపుకుంటున్నామని తెలిపారు. కార్మికుల పోరాటంతో 8 గంటల పని విధానం అమలు చేయాలని ప్రపంచవ్యాప్తంగా ఉద్యమాలు చిలరేగాయని తెలిపారు. మే డే స్ఫూర్తితో జరిగిన పోరాటాల్లో అనేక కార్మిక హక్కులను సాధించుకున్నామని తెలిపారు.ఇలాంటి కార్మిక హక్కులను నేడు కేంద్ర ప్రభుత్వం నాలుగు లేబర్ కోడ్ల తో పెట్టుబడిదారీ వర్గానికి అనుకూలంగా కార్మిక చట్టాలను మార్చిందని ఆరోపించారు. కార్మికుల హక్కులను తిరిగి సాధించుకునేందుకు మేడే స్ఫూర్తి తో పోరాటానికి సిద్ధం కావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో సిపిఎం, అనుబంధ సంఘాల నాయకులు మార్తినేని పాపారావు, తాడబోయిన శ్రీశైలం, వెంకన్న, పంజా ఆంజనేయులు, శ్రీను తదితరులు పాల్గొన్నారు.

జూనియర్ పంచాయితీ కార్యదర్శుల సమ్మె

నవతెలంగాణ-తొర్రూర్ రూరల్

తొర్రూరు డివిజన్ కేంద్రంలోని మండల ప్రజా పరిషత్ కార్యాలయం ముందు రెండవ రోజు కొనసాగుతున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె ఈ సందర్భంగా నల్ల బ్యాడ్జీలతో నిరసన వ్యక్తం చేసిన అనంతరం వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర వ్యాప్తంగా ఉన్న జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నాలుగు సంవత్సరాల ప్రొఫెషనల్ పిరియడ్ ముగిశాక రాష్ట్ర ప్రభుత్వం క్రమబద్ధీకరించి ప్రభుత్వ ఉద్యోగుల గా గుర్తించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే రాష్ట్రవ్యాప్తంగా రెండవ రోజు జూనియర్ పంచాయతీ కార్యదర్శుల నిరవధిక సమ్మె కొనసాగుతుందని వెల్లడించారు రాష్ట్ర ప్రభుత్వం వెంటనే స్పందించి జూనియర్ పంచాయతీ కార్యదర్శులకు పే స్కేల్ జీతభత్యం అందజేసే తమ ఉద్యోగ భద్రత కల్పించాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు లేనిపక్షంలో నిరువధిక సమ్మె ఇలాగే కొనసాగుతుందని గ్రామీణ ప్రాంతాలలో గ్రామపంచాయతీలో బలోపేతనానికి పంచాయతీ కార్యదర్శులుగా కష్టిచేస్తున్నామని తమ వల్ల కేంద్ర ప్రభుత్వం ఇటీవల రాష్ట్ర ప్రభుత్వానికి అవార్డులు ప్రకటించిందని అన్నారు.. ఈ కార్యక్రమంలో జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సుధాకర్, కార్తీక్, లెనిన్ ,నాగరాజు, ఉష, మౌనిక, నీరజ, తదితరులు పాల్గొన్నారు

కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేర్చాలి

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

జూనియర్ పంచాయితీ కార్యదర్శిల పట్లఅసెంబ్లీ సాక్షిగా ముఖ్యమంత్రి కేసీఆర్ ఇచ్చిన హామీ నెరవేర్చాలని గ్రామ పంచాయితీ జూనియర్ కార్యదర్శుల సంఘం డిమాండ్ చేసింది. ఈమేరకు తమను రెగ్యులర్ చేయాలని కోరుతూ గ్రామపంచాయతీ జూనియర్ కార్యదర్శులు సమ్మె ప్రారంభించి శనివారం రెండవ రోజుకు చేరింది. మండల ప్రజా పరిషత్ కార్యాలయం ఎదుట శిబిరం ఏర్పాటు చేశారు. వారి నిరసనకు మద్దతుగా మండలంలోని సముద్రాల గ్రామ సర్పంచ్ గుండె విమల నర్సయ్య సంఘీభావం తెలిపారు.ఈసందర్భంగాజూనియర్ పంచాయితీ కార్యదర్శుల సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు కుందూరు శ్రీ రంగారెడ్డి మాట్లాడుతూమూడు సంవత్సరాలుగా ప్రొహిబిషన్ పీరియడ్‌గా నిర్ణయించిన ప్రభుత్వం అనంతరం మరో సంవత్సరం ప్రొహిబిషన్ పొడిగిస్తూ జీవో విడుదల చేసింది. నాలుగు సంవత్సరాలు పూర్తయినా కూడా ప్రభుత్వం రెగ్యులర్ చేసే చర్యలు చేపట్టడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ మేరకు అధికారులను పట్టుకుని వారి డిమాండ్లను వివరించారు. ప్రభుత్వం తమకు ఇచ్చిన హామీ మేరకు ఉద్యోగాలు రెగ్యులర్ చేయాలని తమ సమస్యలు వెంటనే పరిష్కరించాలని నినాదాలు చేశారు. ఈకార్యక్రమంలో మండల అధ్యక్షులు లకావత్ సంతోష్, తిరుమల్ రెడ్డి, తాళ్ళపల్లి రాజు, ఉపాధ్యక్షుడు ఇల్లందుల సురేందర్, దామెర శారద, వేణు గోపాల్, అనురాధ, శేఖర్, భవాని, అశోక్, నరేష్, గాదె ప్రశాంత్, వెంకటేష్, అజీజ్ పాషా, రాంబాబు, ఇర్ఫాన్, తదితరులు పాల్గొన్నారు.

శ్రీ రామకృష్ణ సేవ ట్రస్ట్ సేవలు అభినందనీయం

నవతెలంగాణ-తాడ్వాయి

శ్రీరామ కృష్ణ సేవా ట్రస్ట్ సేవలు అభినందనీయం అని ములుగు జిల్లా జడ్పీ వైస్ చైర్మన్ బడే నాగజ్యోతి అన్నారు. శనివారం మండలంలోని నార్లాపూర్ గ్రామపంచాయతీ పరిధిలో ఎల్బాక గ్రామంలో తాడిచెట్టు పైనుంచి కిందపడి కాలు, చెయ్యి విరిగిన మొక్క రాజు, కాటాపూర్ గ్రామానికి చెందిన సాహితీ కి ఆపరేషన్ కాగా వారి వైద్య ఖర్చులు నిమిత్తం ఒక్కో కుటుంబానికి 5 వేల రూపాయల చొప్పున, రెండు కుటుంబాలకు పదివేల రూపాయల నగదు శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ బాడిషా నాగ రమేష్, జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి చేతుల మీదుగా అందించారు. ఈ సందర్భంగా ములుగు జడ్పీ వైస్ చైర్మన్ నాగజ్యోతి మాట్లాడుతూ కష్ట సమయంలో ములుగు జిల్లా వ్యాప్తంగా ఆపదలో ఉన్న పేద ప్రజలకు అండగా నిలిచేలా శ్రీ రామకష్ణ సేవ ట్రస్ట్ ద్వారా సేవా కార్యక్రమాలు నిర్వహించడం అభినందనీయమని అన్నారు. శ్రీరామకష్ణ సేవా ట్రస్ట్ చైర్మన్ నాగ రమేష్ మాట్లాడుతూ బడుగు బలహీన వర్గాల పేద ప్రజలకు ఆపద సమయంలో శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ అండగా ఉంటుందని, అదే స్ఫూర్తితో భవిష్యత్తులో కూడా సహాయ సహకారాలు అందిస్తామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు దండుగుల మల్లయ్య, నార్లాపూర్ ఎంపీటీసీ కుక్కల శ్రీను, కోఆప్షన్ నెంబర్ దిలావర్ ఖాన్, సర్పంచులు పుల్లూరి గౌరమ్మ, సిద్దబోయిన చిన్నక్క, గ్రామ కమిటీల అధ్యక్షులు కాయం ఎల్లయ్య, రంగు సత్యనారాయణ, మేడారం ట్రస్ట్ బోర్డు మాజీ చైర్మన్ రేగ నరసయ్య, నాయకులు కొమురయ్య, వొగలబోయిన సహెూదరు,మడ్డి నర్సయ్య, బందెల తిరుపతి, లక్ష్మీ నరసయ్య, మేడారం రఫిక్, సమ్మక్క, శ్రీరామకృష్ణ సేవా ట్రస్ట్ సభ్యులు బాడిషా నవీన్, ప్రవీణ్, మహేష్, వేణు, వీరస్వామి, రమేష్, నరేందర్, జానపట్ల జయరాజు తదితరులు పాల్గొన్నారు.

తూతూ మంత్రంగా మండల సర్వసభ్య సమావేశం

నవతెలంగాణ-కొడకండ్ల

మండల సర్వసభ్య సమావేశం శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీపీ ధారావత్ జ్యోతి అధ్యక్షతన జరిగిన మండల సర్వసభ్య సమావేశం తూతూ మంత్రంగా ముగిసింది. గ్రామాలలో ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలు పరిష్కార దిశగా అధికారులు ప్రజాప్రతినిధులు సమన్వయంతో పనిచేయాల్సి ఉండగా కొంతమంది శాఖ అధికారులు మండల పరిషత్ గైహాజర్ అవగా మండల సర్వసభ్య సమావేశం అధికారులపై చర్యలు గైకొనాలని మండల సభ ఏకగ్రీవంగా తీర్మానం చేయడం జరిగింది. ఈ సందర్భంగా ఎంపీపీ జ్యోతి మాట్లాడుతూ ప్రతిసారి మండల సర్వసభ్య సమావేశంలో వివిధ శాఖలకు చెందిన అధికారులు గజాలు కావడం వల్ల ప్రజల సమస్యలు పరిష్కరించడంలో కొంత జాప్ జరుగుతుందని మరొకసారి ఇటువంటి సంఘటన పురాతన కాకుండా సర్వసభ్య సమావేశానికి అన్ని శాఖల అధికారులు చర్యలు కొనడం జరుగుతుందని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఈజీఎస్ డైరెక్టర్ యాకయ్య వైస్ ఎంపీపీ వీరస్వామి ఎంపీడీవో సురేందర్ నాయక్ వివిధ గ్రామాలకు చెందిన సర్పంచులు ఎంపీటీసీలు అధికారులు పాల్గొన్నారు.

గిరి పల్లెల్లో నీలి విప్లవం : కొమురం ప్రభాకర్

నవతెలంగాణ-మంగపేట

చేపల పెంపకంతో గిరిజనులు ఆర్థిక సాధికారత వైపు పయనిస్తారని ఐటీడీఏ పెసా కో ఆర్డినేటర్ కొమరం ప్రభాకర్ అన్నారు. శనివారం మండలంలోని కొత్తూరు మోట్లగూడెం రాజారాం చెరువులో గిరిజన యువతకు నైపుణ్యత పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా తొండ్యాల లక్ష్మీపురంకు చెందిన 20 మంది, బొమ్మాయిగూడెంకు చెందిన 18 మంది, కొత్తూరు మోట్లగూడెంకు చెందిన 21 మంది సభ్యులకు మత్స్యశాఖ ఆధ్వర్యంలో నైపుణ్యత పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. మత్స్యశాఖ జిల్లా అధికారి శ్రీపతి మాట్లాడుతూ వలలు విసరడం ఈత కొట్టడం వల లాగడం వంటి మూడు రకాల నైపుణ్యత పరీక్షలు నిర్వహించడం జరిగిందన్నారు. తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గిరిజనుల్లో నీలి విప్లవాన్ని ప్రోత్సహిస్తుందని ఉచిత చేప పిల్లలతో పాటు తెప్పలు 75 శాతం రాయితీతో మోటార్ వాహనాలు అందజేస్తున్నట్లు తెలిపారు. జీవిత బీమా పథకం కింద 5 లక్షల రూపాయలు అందజేస్తారన్నారు. క్షేత్ర అధికారి రమేష్, తుడుందెబ్బ రాష్ట్ర నాయకులు కబ్బాక శ్రావణ్ కుమార్, మత్స్య సిబ్బంది క్రిష్ణ పెసా మోబిలైజర్ మంకిడి మహేందర్, బీఎల్ఓ మోహన క్రిష్ణలు పాల్గొన్నారు .

పలు కార్యక్రమాలలో పాల్గొన్న ఎమ్మెల్యే

నవతెలంగాణ-గూడూరు

మండలంలోని 14లబ్ధిదారులకు సీఎం రిలీఫ్ అండ్ చెక్కులను ఎమ్మెల్యే శంకర్ నాయక్ చేతులమీదుగా అందజేశారు. శనివారం మండల పరిషత్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన సమావేశంలో చెక్కులను అందజేయడం జరిగింది తదుపరి గూడూరు మండల కేంద్రంలో తడిసిన ధాన్యాన్ని పరిశీలించారు. రైతులు ధైర్యంగా ఉండాలని సూచించారు. తదుపరి గాజులగట్టు గ్రామంలో ఈరోజు జరిగిన శ్రీ బీరప్ప స్వామి కామరావతి కళ్యాణ మహోత్సవ కార్యక్రమంలో పాల్గొన్నారు. సందర్భంగా యాదవులు ఎమ్మెల్యేలు నాయకులను శాలువాలతో సత్కరించారు. ఈ కార్యక్రమంలో వేరువేరుగా జరిగిన కార్యక్రమాలలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు బీరవెల్లి భరత్ కుమార్ రెడ్డి,తహసిల్దార్ అశోక్ కుమార్, ఎంపీడీవో రోజా రాణి, బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షులు వేం వెంకట్ కృష్ణ రెడ్డి, వైస్ ఎంపీపీ ఆరవీరన్న, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షులు ముక్క లక్ష్మణ్ రావు, మండల ప్రధాన కార్యదర్శి సురేందర్, గుండెంగా ఎంపీటీసీ బోడ కిషన్, సంపత్ రావు, కటార్ సింగ్, వెంకన్న, సర్పంచ్‌లు, ఎంపిటిసిలు, భారాస నాయకులు మరియు తదితరులు ఉన్నారు.

ఎంపీపీ నిధులతో ఐమాక్స్

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండలంలోని కట్కూర్, విఎస్ఆర్ నగర్ దుర్గమ్మ గుడి దగ్గర ఎంపీపీ నిధులతో ఐమాక్స్ లైట్లు ఏర్పాటు చేశారు. ఈ కార్యక్రమాన్ని ఎంపీపీ నాగజ్యోతి కష్టంరాజు ఐమాక్స్ లైట్లు స్విచ్ ఆన్ చేసి ప్రారంభించారు.ఈ కార్యక్రమంలో విఎస్ ఆర్ నగర్ సర్పంచ్ కోనేటి స్వామి, ఉప సర్పంచ్ నరేష్, పోలోజు రామబ్రహ్మం, కమిటీ సభ్యులు గొడుగు శ్రీనివాస్ ,గొడుగు బాలరాజ్, సత్యనారాయణ, సురేందర్ రెడ్డి, బొడ్డు ఐలయ్య, ముసిని శ్రీనివాస్, లైన్మెన్ వెంకట నరసింహారెడ్డి బల్ల దామోదర్ తదితరులు పాల్గొన్నారు.

శ్రీ దుర్గమాత ఆలయంలో ప్రత్యేక పూజలు

నవతెలంగాణ-లింగాలఘనపురం

మండలం జీడికల్ గ్రామంలో దుర్గమ్మ పండుగ సందర్భంగా స్థానిక నాయకుల ఆహ్వానం మేరకు విచ్చేసిన భారాస రాష్ట్ర యువ నాయకులు జెడ్పీటీసీ గుడి వంశీధర్ రెడ్డి శనివారం ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. వారితో పాటుగా నియోజక వర్గ వర్క్స్ కమిటీ చైర్మన్ బొల్లంపల్లి నాగేందర్, మండల అధ్యక్షులు బస్వగాని శ్రీనివాస్ ,దిశ కమిటీ సభ్యులు భాగ్యలక్ష్మి , వైస్ ఎంపీపీ కొండబోయిన కిరణ్, సర్పంచ్‌ల ఫోరం మండల అధ్యక్షులు దూసరి గణపతి, గుమ్మడవెల్లి సర్పంచ్ శ్రీపాల్ రెడ్డి, సీనియర్ నాయకులు సురేందర్ రెడ్డి , స్థానిక గ్రామ శాఖ అధ్యక్షులు లక్ష్మారెడ్డి, స్థానిక ఉప సర్పంచ్ శనిగరం నరేష్, ఆరే రమేష్, కొండబోయిన లక్ష్మణ్, మార్కెట్ డైరెక్టర్ లు బుషిగంపల ఆంజనేయులు, సెవెళ్ళి మధు, గువ్వల రవి , బస్వ బాల మల్లేష్ , జేగ్గం ఆనంద్, తీగల శ్రీనివాస్, ఉప్పల మధు, బోల్లంపల్లి మహేందర్, సైదులు, యువజన నాయకులు వట్టిపల్లి సంపత్, గోపాలదాసు ఉపేందర్, మబ్బు కరుణాకర్, గదేపక విష్ణు, గుగ్గుల శ్రీకాంత్, మారబోయిన సందీప్, సుకేశ్ తదితరులు పాల్గొన్నారు.

బదిలీలు పదోన్నతులు వేసవిలోనే చేపట్టాలి

ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి

నవతెలంగాణ-జనగామ

ఉపాధ్యాయుల బదిలీలు,పదోన్నతులను వేసవిలోనే నిర్వహించి పాఠశాలల్లో సర్వీస్ పర్సన్స్ నియామకం చేపట్టాలని ఉపాధ్యాయ ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి డిమాండ్ చేశారు. శనివారం స్థానిక ఆర్ అండ్ బి గెస్ట్ హౌస్‌లో నిర్వహించిన పాత్రికేయుల సమావేశంలో ఎమ్మెల్సీ మాట్లాడుతూ ఉపాధ్యాయులు ఎంతో కాలంగా ఎదురుచూస్తున్న పదోన్నతులు,బదిలీలు నిర్వహించడం ద్వారా విద్యలో నాణ్యత పెరుగుతుందని అన్నారు. దీని ద్వారా ఉపాధ్యాయులు మరింత ఉత్సహంగా పనిచేస్తారని తెలిపారు.ఇది ఆర్థికంతో ముడిపడిన సమస్యగా చూడరాదని అన్నారు.పాఠశాలల్లో పారిశుధ్యం ఇబ్బందిగా మారిందని మెరుగు పడాలంటే తప్పనిసరిగా సర్వీస్ పర్సన్స్ నియామకమం చేపట్టాలన్నారు.మన ఊరు మన బడి కార్యక్రమంలో పాఠశాలల భౌతిక వనరులు మెరుగుపడుతున్నందున వాటి నిర్వహణ ,పచ్చదనం,పారిశ్యుధ్యం కొరకు తాత్కాలికంగా గ్రామ పంచాయతీ ఉద్యోగులను ఉపయోగించడం వల్ల పెద్దగా ప్రయోజనం లేదన్నారు. ప్రతిపాఠశాలలోసర్వీస్ పర్సన్స్ నియామకం చేపట్టాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.బదిలీలు ,పదోన్నతుల విషయంలో కోర్టో ఉన్న కేసుల విషయంలో ప్రభుత్వం చొరవ చూపాలని ,అధికారులు సాధ్యమైన అన్ని అవకాశాలను పరిశీలించి ఈ వేసవిలోనే పూర్తి చేయాలని కోరారు. ఈ సమావేశంలో టిఎస్ యుటిఎఫ్ జిల్లా అధ్యక్ష ,ప్రధాన కార్యదర్శులు పి.చంద్రశేఖర్‌రావు,ఆకులశ్రీనివాస రావు,జిల్లా కమిటీ సభ్యులు కృష్ణ,కనకయ్య ,మహేష్,ఉప్పలయ్య,నర్సింహులు పాల్గొన్నారు.

రైతులకు నష్టపరిహారం చెల్లించాలి

నవతెలంగాణ-ములుగు

అకాల వర్షాలకు పంట నష్టపోయిన రైతులకు నష్ట పరిహారం చెల్లించాలని బీజేపీ జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. శనివారం ములుగు మండలం అబ్బపూర్ గ్రామంలో మండల అధ్యక్షులు ఇమ్మడి రాకేష్ యాదవ్ ఆధ్వర్యంలో జిల్లా అధ్యక్షులు చింతలపూడి భాస్కర్ రెడ్డి, నియోజకవర్గ కన్వీనర్ సిరికొండ బలరాం, కిసాన్ మోర్చా జిల్లా అధ్యక్షులు జీనుకల కృష్ణాకర్ రావు మండల అధ్యక్షులు భూక్య జవహర్ లాల్ లతో కలిసి దెబ్బతిన్న పంటలను పరిశీలించి రైతుల కష్ట నష్టాల గురించి తెలుసుకున్నారు.అనంతరం అక్కడి నుండే వ్యవసాయ అధికారులతోఫోన్లో మాట్లాడారు.అబ్బపూర్ గ్రామంలో వరి, పత్తి మొక్కజొన్న కూరగాయలపంటలు మొత్తం వడగళ్ళ వానతో నెలకొరిగిందని పంట చేతికొచ్చే సమయంలో అకాల వర్షాలతో రైతులు పెట్టిన పెట్టుబడి అంత నీళ్లపాలయిందన్నారు. వ్యవసాయ అధికారులు క్షేత్ర స్థాయిలో పర్యటించి పంటలను పరిశీలించాలని, పంట నష్టాన్ని అంచనా వేసి రైతులకు నష్టపరిహారం అందేలా చూడాలన్నారు.పంట నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని లేదంటే జిల్లా కేంద్రంలో పెద్ద ఎత్తున రైతులతో కలిసి ఆందోళన కార్యక్రమం నిర్వహిస్తామని హెచ్చరించారు.పంట నష్టంపై కేంద్ర ప్రభుత్వాన్ని అడగక రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వక రైతులను ఇబ్బంది పెడుతున్నారని అన్నారు.ఇకనైనా ప్రభుత్వం కళ్ళు తెరిచి ఫేసల్ భీమా పథకాన్ని రాష్ట్రంలో అమలు చేయాలనీ డిమాండ్ చేసారు.ఈ కార్యక్రమంలో కారుపోతుల యాదగిరి గౌడ్,కిసాన్ మోర్చా జిల్లా కోశాధికారి శీలం రాజి రెడ్డి, యువ మోర్చా జిల్లా కార్య దర్శి బొజ్జ సిధార్థ్, బూత్ అధ్యక్షులు లక్కం శంకర్, రైతులు ఉప్పుల సాంబయ్య, ఉప్పుల సంపత్, వట్టే సురేందర్ రెడ్డి, క్షైరి శంకర్, పోలవేణి సాంబయ్య పోలవేణి రాజు, కంది రాజు, నరేష్, శ్రవణ్, గణపతి, ఇంద్రా రెడ్డి, బానోత్ దేవ్ సింగ్, బొమ్మల రాజు పాల్గొన్నారు.

ఉచిత స్పోకెన్ ఇంగ్లీష్ తరగతులు

నవతెలంగాణ-బచ్చన్నపేట

విద్యార్థులు ఆంగ్ల భాషను నేర్చుకోవడానికి టీఎస్ యుటిఎఫ్ , పూలే అధ్యయన వేదిక ఆధ్వర్యంలో మే 1 నుండి 7 వరకు బచ్చన్నపేట లోని మోడల్ స్కూల్లో ఉచిత శిక్షణను ఇవ్వనున్నట్లు టీఎస్ యుటిఎఫ్ మండల అధ్యక్షుడు మాడిశెట్టి కష్ణమూర్తి తెలిపారు. బచ్చన్నపేట మండల పరిసర ప్రాంత విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవలని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో పి.చంద్రశేఖర రావు, గొట్టే కనకయ్య, మదూరి వెంకటేష్, బెతి శ్రీధర్, తదితరులు పాల్గొన్నారు.

మహిళా శిశు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట

నవతెలంగాణ-స్టేషన్‌ఘన్‌పూర్

మహిళా శిశు సంక్షేమానికి రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట వేస్తోందని సర్పంచ్ తాటికొండ సురేష్ కుమార్ అన్నారు. మండల కేంద్రంలోని 9 అంగన్ వాడీ కేంద్రాలు సంయుక్తంగా స్కూల్ డే సెలబ్రేషన్స్ శనివారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ముఖ్య అతిథిగా సర్పంచ్ పాల్గొని మాట్లాడారు. ఈ ప్రీ స్కూల్ పిల్లలకు ఎంతో ఉపయోగకరంగా ఉన్నదని, తల్లిదండ్రులు వారి పిల్లల ఉన్నతికి సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. అంగన్వాడి కేంద్రాల్లో నిర్వహిస్తున్న పలు కార్యక్రమాల ద్వారా పిల్లల్లో సమగ్ర వికాసం జరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్లు సంధ్యారాణి, వార్డు సభ్యులు రేణుక, మంగ, ఈఓ సత్యనారాయణ, అంగన్ వాడీ టీచర్లు ధనలక్ష్మి, సువర్ణ, లిఖిత, మునిగాల రాణి, ప్రభ, లలిత, సునీత, స్వరూప, మాధవి, రాణి, సరోజ పాల్గొన్నారు.

కార్యదర్శులు సమ్మెకు కాంగ్రెస్ పార్టీ సంపూర్ణ మద్దతు

నవతెలంగాణ-బయ్యారం

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పూర్తి మద్దతు తెలుపుతున్నట్లు కాంగ్రెస్ ఇల్లందు నియోజకవర్గ నాయకులు రాము నాయక్ తెలిపారు. శనివారం మండల పరిషత్ కార్యాలయం ఎదుట జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సంఘీభావం తెలుపుతూ రాష్ట్ర వ్యాప్తంగా 9355 మంది జూనియర్ పంచాయతీ సెక్రెటరీ, ఔట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులు గత 4 సంవత్సరాల నుంచి విధులు నిర్వహిస్తున్నారని, వారిని 3సంవత్సరాలకే రెగ్యులర్ చేస్తామని చెప్పి తెలంగాణ ప్రభుత్వం హామీ ఇవ్వడం జరిగిందని పేర్కొన్నారు. కానీ నేటికి 4 సంవత్సరాలు పూర్తి అయినా కూడా రెగ్యులర్ చేయలేదని, అదనంగా ఒకసంవత్సర కాలం పాటు విధులు నిర్వహించారని, అదనంగా ఉపాధి పనులు కూడా పర్యవేక్షించడం జరిగిందన్నారు. ఏప్రిల్ 11 తేదీకి 4 సంవత్సరాలు పూర్తి అయింది కావున వారు సమ్మెబాట పట్టడం జరిగిందని, పంచాయతీ కార్యదర్శులు 15 రోజుల ముందే ప్రభుత్వానికి సమ్మె నోటీసు ఇచ్చిన నేటికీ వారి సమస్యను పరిష్కరించకపోవటం సిగ్గు చేటని, వారి యొక్క న్యాయమైన డిమాండ్లను వెంటనే పరిష్కరించి వాళ్ళ కుటుంబాలను ఆదుకోవాలని, 4 సంవత్సరాలు కాలాన్ని సర్వీస్ కాలంగా గుర్తించి వారిని రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు జూలకంటి సీతారాం రెడ్డి, రాజేందర్, విక్రమ్, అభిరామ్ తదితరులు పాల్గొన్నారు.

సేవాలాల్ సేన సంపూర్ణ మద్దతు

జూనియర్ పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న సమ్మెకు సేవాలాల్ సేన పూర్తి మద్దతు తెలియజేస్తుందని ఆ సంఘం జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ భూక్య రవి నాయక్ తెలిపారు. శనివారం పంచాయతీ కార్యదర్శులు సమ్మె చేస్తున్న శిబిరాన్ని సందర్శించి తన సంఘీభావం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడారు. రాష్ట్ర వ్యాప్తంగా జూనియర్ పంచాయతీ కార్యదర్శులు సమ్మె బాట పట్టడం వారి యొక్క న్యాయమైన డిమాండ్లను తెలంగాణ ప్రభుత్వం వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

మాయావతి తెలంగాణ భరోసా సభను జయప్రదం చేయండి

నవతెలంగాణ-ములుగు

మాయావతి తెలంగాణ భరోసా సభను జయప్రదం చేయాలని ప్రజా సంఘాల జెఏసి అధ్యక్షులు ముంజల బిక్షపతి గౌడ్ పిలుపునిచ్చారు.ములుగు జిల్లా కేంద్రంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద , బహుజన్ సమాజ్ పార్టీ ములుగు జిల్లా అధ్యక్షులు శనిగరపు నరేష్ కుమార్ ఆధ్వర్యంలో శనివారం తెలంగాణ భరోసా బహిరంగ సభ పోస్టర్ ఆవిష్కరణ చేశారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా విచ్చేసిన ప్రజా సంఘాల జెఏసి చైర్మన్ ముంజాల బిక్షపతి గౌడ్ హాజరై మాట్లాడుతూ బీఎస్పీ తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ ఆధ్వర్యంలో మే నెల ఏడవ తేదీన హైదరాబాద్‌లోని సరూర్నగర్ ఇండోర్ స్టేడియంలో నిర్వహించబోయే తెలంగాణ భరోసా సభను జయప్రదం చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బిఎస్పి జిల్లా ఉపాధ్యక్షులు అన్నం మోహన్ కుమార్, బీసీ నాయకులు గడ్డం మహేష్ గౌడ్, అసెంబ్లీ ఉపాధ్యక్షులు మొహ మ్మద్ సలీం పాషా, అన్నారపు పవన్ కుమార్, జన్ను శ్రీకాంత్, తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే పరామర్శలు



నవతెలంగాణ-కేసముద్రం రూరల్

కేసముద్రం మండలం అర్పణపల్లి గ్రామానికి చెందిన కొనగొండ యాదగిరి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా విషయం తెలుసుకుని వారి ఇంటికి వెళ్లి కుటుంబ సభ్యులను పరామర్శించి 5,000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. కాట్రపల్లి గ్రామానికి జల్లే సంజీవ అనారోగ్యంతో మృతి చెందగా కుటుంబ సభ్యులను పరామర్శించి ఓదార్చి 5,000 రూపాయల ఆర్థిక సహాయం చేశారు. ఈ కార్యక్రమంలో జెడ్పిటిసి రావుల శ్రీనాథ్‌రెడ్డి, మహబూబాద్ సర్పంచ్ల ఫోరం జిల్లా అధ్యక్షులు మాదారపు సత్యనారాయణ రావు, కేసముద్రం బిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షులు నజీర్ అహ్మద్, కముటాం శ్రీను, ముదిరాజ్ రాష్ట్ర మహాసభ కార్యదర్శి నీలం దుర్గేష్, వీరు నాయక్, సర్పంచ్‌లు, భారాస నాయకులు, తదితరులు ఉన్నారు.

డ్రైనేజ్ సమస్య లేకుండా చూస్తాం

నవతెలంగాణ-తొర్రూరు

తొర్రూరు మున్సిపల్ పరిధిలోడ్రైనేజ్ సమస్య లేకుండా చేస్తామని మున్సిపల్ చైర్మన్ మంగళపల్లి రామచంద్రయ్య అన్నారు. శనివారం అన్నారం రోడ్డు రెండో వార్డ్ లోని డ్రైనేజ్ సమస్యను మున్సిపల్ కమిషనర్ సింగారపు కుమార్, వైస్ చైర్మన్ సురేందర్ రెడ్డిలతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మంత్రివర్యులు ఎర్రబెల్లి దయాకర్ రావు సహకారంతో అన్నారం రోడ్ లో గల డ్రైనేజ్ సమస్యను త్వరలోనే పరిష్కరిస్తామని అన్నారు. అన్నారం రోడ్డు పట్టణ ప్రకతి వనం యందు వాలీబాల్ గ్రౌండ్, క్రికెట్ నెట్ ప్రాక్టీస్ గ్రౌండ్ స్థల పరిశీలన చేయడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ ఏఈ రంజిత్, మున్సిపల్ ఫ్లోర్ లీడర్ ఏన్నమనేని శ్రీనివాసరావు, వార్డ్ ఆఫీసర్ కనకరాజు, నాయకులు నల్లపురాజు తదితరులు పాల్గొన్నారు.

యువ మోర్చా అధికార ప్రతినిధిగా నాగేంద్రబాబు

నవతెలంగాణ-గార్ల

భారతీయ జనతా పార్టీ యువ మోర్చా జిల్లా అధికార ప్రతినిధిగా నేలం నాగేంద్రబాబు నియామకం అయ్యారు.బిజెపి జిల్లా కార్యాలయంలో శనివారం బీజేవైఎం జిల్లా అధ్యక్షులు సిరికొండ సంపత్ చేతుల మీదుగా నియామక పత్రాన్ని నాగేంద్రబాబును అందజేశారు. అనంతరం నాగేంద్రబాబు మాట్లాడుతూ బిజెపి విధానాలను అనుసరిస్తూ యువకులను ఐక్యపరచి పార్టీని సంస్థగతంగా విస్తరిస్తూ అన్ని వర్గాలలో మరింత విస్తరించడానికి తమ వంతు కృషి చేస్తానని తెలిపారు. తన పై నమ్మకంతో జిల్లా స్థాయి బాధ్యతలను అప్పగించిన పార్టీ అధిష్టానానికి ధన్యావాదాలు తెలిపారు.నియామక పత్రం అందజేసిన వారిలో ప్రధాన కార్యదర్శులు వీరమల్లు, ప్రేమ్ రాయుడు, రమేష్ తదితరులు ఉన్నారు.

పేదలకు అండగా కాంగ్రెస్ : ఎమ్మెల్యే సీతక్క

నవతెలంగాణ-ములుగు

కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రాగానే 500 కే గ్యాస్ సిలిండర్,మహిళలకు ఉచిత ఆర్టిసి ప్రయాణం అమల్లోకి తెస్తామని కాంగ్రెస్ పార్టీ జాతీయ నేత, ములుగు ఎమ్మెల్యే సీతక్క అన్నారు.కర్ణాటక రాష్ట్రం రాయచూరు జిల్లా మస్కి నియోజక వర్గంలోని జులదరాసి క్యాంప్‌గాలి దుర్గమ్మ క్యాంప్,హిరే దీన్ని క్యాంప్, మలదగుడ్డ క్యాంప్‌లలో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థి బసన్ గౌడని గెలిపించాలని కోరుతూ కాంగ్రెస్ పార్టీ జాతీయ మహిళా ప్రధాన కార్యదర్శి ములుగు ఎమ్మెల్యే సీతక్క శనివారం ప్రచారం నిర్వహించారు.

రేషన్ డీలర్లకు అవగాహన

నవతెలంగాణ-ములుగు

రేషన్ డీలర్లు ఫోర్టిఫైడ్ బియ్యం పై అవగాహన కలిగి ఉండాలని జిల్లా అదనపు కలెక్టర్ వైవి.గణేష్ అన్నారు.శనివారం కలెక్టరేట్ వీడియో కాన్ఫరెన్స్ హాలులో ఫోర్టిఫైడ్ బియ్యం పై రేషన్ డీలర్లతో అవగాహన సమావేశం నిర్వహించారు.ఈ సమావేశంలో పౌరసరఫరాల అదనపు కలెక్టర్ వై.వి. గణేష్, డిప్యూటీ తహశీల్దార్ సివిల్ మర్యాల నితీష్, జిల్లా రేషన్ డీలర్ అధ్యక్షులు జన్ను రవి, ఉపాధ్యక్షులు బండ భాస్కర్, 9 మండలాల అధ్యక్ష, కార్యదర్శులు పాల్గొన్నారు.ఈ సమావేశం అనంతరం ఫోర్టిఫైడ్ రైస్‌కు సంబంధించిన పోస్టర్లు, పుస్తకాలను అదనపు కలెక్టర్ వై.వి.గణేష్ చేతుల మీదుగా ఆవిష్కరించారు.

హనుమాన్ భక్తులకు అన్నదానం

నవతెలంగాణ-బచ్చన్నపేట

మండల కేంద్రంలోని హనుమాన్ భక్తులకు రాజస్థాన్ టీ స్టాల్ నడుపుకునే భక్తుడు చందు అన్నదానం చేశాడు. శనివారం ఆయన మండల కేంద్రంలోని బస్టాండ్ సమీపంలో గల తాను నివాసం ఉంటున్న ఇంటిలో మండల కేంద్రంలోని సుమారు వందమంది హనుమాన్ భక్తులను పిలిచి తన కుటుంబ సభ్యులతో కలిసి అన్నదానం చేశారు.







కొనుగోలు కేంద్రాలతోనే రైతులకు గిట్టుబాటు

నవతెలంగాణ-పర్వతగిరి

ధాన్యం కొనుగోలు కేంద్రాల తోనే రైతులకు గిట్టుబాటు ధర లభిస్తుందని చింత నెక్కొండ సర్పంచ్ గటిక సుష్మ అన్నారు. గ్రామంలో శనివారం ఐకేపి ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రైతులు ఇబ్బందులు పడకుండా స్వతంత్రంగా వారు పండించిన ధాన్యాన్ని విక్రయించుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ దర్నోజు దేవేందర్, బీ ఆర్ ఎస్ గ్రామ పార్టీ అధ్యక్షులు తాశంశెట్టి రఘు,ప్రధాన కార్యదర్శి జీడి ప్రసాద్, రైతు సమన్వయ కమిటీ సభ్యులు గొర్ల మల్లయ్య,పాపారావు, రైతులు మరియు వి ఓ లీడర్లు, హమాలీ కార్మికులు, హమాలీ సంఘం నాయకులు తదితరులు పాల్గొన్నారు.

వాసవిమాత శోభాయాత్రలో పాల్గొనాలి

నవతెలంగాణ-మట్టెవాడ

ఆర్యవైశ్యుల ఆరాధ్య దైవం శ్రీ వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా ఆదివారం సాయంత్రం నిర్వహించే శోభాయాత్రలో ఆర్య వైశ్యులు కుటుంబ సమేతంగా పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులు కావాలని ఆర్యవైశ్య చైతన్య పోరాట సమితి వరంగల్ జిల్లా అధ్యక్షులు గుండా ప్రభాకర్ గుప్త శనివారం కోరారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆర్యవైశ్యుల కులదైవం కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి సందర్భంగా ఆదివారం సాయంత్రం ఐదు గంటలకు వరంగల్ స్టేషన్ రోడ్డులోని పోచమ్మ దేవాలయం నుండి శోభాయాత్ర ప్రారంభం అవుతుందని శోభాయాత్ర అనంతరం అమ్మవారి మహాప్రసాదాన్ని అందించడం జరుగుతుందని అన్నారు. ఆర్యవైశ్యులు అందరినీ ఏకంచేసే (కన్యకా పరమేశ్వరి అమ్మవారి శోభాయాత్రలో పాల్గొనాలని పిలుపునిచ్చారు.

బాధితుడికి ఎమ్మెల్సీ సిరికొండ పరామర్శ

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని ప్రగతి సింగారం గ్రామానికి చెందిన బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు పోతు రమణారెడ్డికి ఇటీవల ప్రమాదవశాత్తు చేయి విరిపోయింది. ఈ విషయం తెలుసుకున్న మాజీ స్పీకర్, ఎమ్మెల్సీ సిరికొండ మధుసూదనాచారి శనివారం సందర్శించి రమణారెడ్డి ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకున్నారు. త్వరగా కోలుకోవాలని ఆకాంక్షించారు. మండలంలోని సూరంపేట గ్రామానికి చెందిన జోనపల్లి ఇందిర ఇటీవల మరణించగా, ఎమ్మెల్సీ సందర్శించి కుటుంబ సభ్యు లకు ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఆయన వెంట మాజీ వైస్ ఎంపీపీ వంగాల నారాయణరెడ్డి, ఎంపిటిసి బాసాని చంద్రప్రకాష్, పిఎసిఎస్ డైరెక్టర్ బగ్గి రమేష్, నాయకులు తోకల సమ్మిరెడ్డి, సిరికొండ యువసేన జిల్లా నాయకులు బేర్గు రాకేష్, గ్రామ శాఖ అధ్యక్షులు దూలం నాగరాజు, మాజీ మండల కో ఆప్షన్ సభ్యులు ఎస్కెగౌస్, ప్రేమ్ సాగర్, రవీందర్, గణేష్, శ్రీను పాల్గొన్నారు.

డబ్ల్యూహెచ్ఆర్ఏ రాష్ట్ర ఈసీ మెంబర్‌గా మున్నా నియామకం

నవతెలంగాణ-శాయంపేట

మండలంలోని పత్తిపాక గ్రామానికి చెందిన తెలంగాణ రాష్ట్ర దివ్యాంగుల ప్రతినిధి మహమ్మద్ మున్నా ను వరల్డ్ హ్యూమన్ రైట్స్ అసోసియేషన్ తెలంగాణ రాష్ట్ర ఈసీ మెంబర్గా నియమించినట్లు ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు జి. సాయి కుమార్ గౌడ్ శనివారం ఉత్తర్వులు జారీ చేశారు. తెలంగాణ రాష్ట్రంలో మానవ హక్కుల పరిరక్షణకు, సామాజిక న్యాయం చేసేందుకు, ప్రతి ఒక్కరికి సహజ సిద్ధమైన గౌరవం, శాశ్వతమైన హక్కులకై తన వంతు కషి చేస్తానని మున్నా ఈ సందర్భంగా తెలిపారు. తన నియామకానికి సహకరించిన తెలంగాణ రాష్ట్ర చైర్మన్, రాష్ట్ర మహిళా చైర్మన్, జిల్లా చైర్మన్ లకు మున్నా కతజ్ఞతలు తెలియజేశారు.

రైతు సంక్షేమమే ప్రభుత్వ ధ్యేయం : ఎంపీపీ

నవతెలంగాణ-పర్వతగిరి



రైతు సంక్షేమమే ధ్యేయంగా టీఆర్ఎస్ ప్రభుత్వం నిరంతరం కషి చేస్తోందని ఎంపీపీ లునావత్ కమల అన్నారు. ప్రాథమిక సహకార సంఘం సొసైటీ కల్లెడ ఆధ్వర్యంలో యాసంగి వరిధాన్యం కొనుగోలు కేంద్రాలను మండలం లోని పెద్ద తండా లో శనివారం ఎంపీపీ కమల ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతులు పండించిన పంటకు గిట్టుబాటు ధర కల్పించడం కోసం ధాన్యం కొనుగోలు కేంద్రాలను ఏర్పాటు చేసిందని చెప్పారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ మోటపోతుల మనోజ్ కుమార్,మాజీ జడ్పీటిసి పంతులు నాయక్, రైతుబంధు సమితి మండల కోఆర్డినేటర్ చిన్నపాక శ్రీనివాస్,మండల కో ఆప్షన్ సభ్యుడు ఎస్.కె షబ్బీర్ అలీ, మండల వ్యవసాయ అధికారి ప్రశాంత్ కుమార్, సి ఈ ఓ చింతకాయల సురేష్ కుమార్, మండల పార్టీ అధ్యక్షుడు రంగు కుమార్, సర్పంచ్ లూనావత్ గణేష్, బొట్ల భాస్కర్ ముఖ్యనాయకులు కార్యకర్తలు రైతులు తదితరులు పాల్గొన్నారు. అలాగే మండలం లోని వడ్లకొండలో పిఏసీఎస్ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ అమడగాని రాజుయాదవ్ ప్రారంభించారు.మండలంలోని ఇస్లా వత్ తండా,చెరువు కొమ్ము తండాలలో సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాలను జెడ్పీ కో-ఆప్షన్ సభ్యుడు మహమ్మద్ సర్వర్ స్థానిక సర్పంచ్‌లు ఇస్లావత్ రమేష్, దేశీరాం నాయక్ లతో కలిసి ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్‌లు పీర్యా నాయక్,బాలాజీ నాయక్ రైతులు పాల్గొన్నారు.అలాగే మండలం లోని జమాల్ పురం లో చౌటపల్లి సొసైటీ ఆధ్వర్యంలో ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని స్థానిక సర్పంచ్ పిడుగు రేణుక,గొరుగుట్ట తండా సర్పంచ్ బానోతు వెంకన్న నాయక్ లు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం రైతు సంక్షేమం కోసం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను ప్రతిఒక్కరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు కార్యక్రమం లో సొసైటీ చైర్మన్ గొర్రె దేవేందర్,స్థానిక రైతులు పాల్గొన్నారు.

మృత దేహానికి నివాళులర్పించిన పెద్ది

నవతెలంగాణ-నెక్కొండ

పెద్దకోర్పుల్ గ్రామంలో కర్ర వెంకటమ్మ అనారోగ్యంతో శుక్రవారం మృతి చెందగా శనివారం నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి వెంకటమ్మ మతి దేహానికి నివాళులర్పించారు. మృతురాలు కూతురు నర్సంపేట ఎంపీపీ కళావతిని కుటుంబ సభ్యులను పెద్ది పరామర్శించాడు. ఈ కార్యక్రమంలో జడ్పీ ఫ్లోర్ లీడర్ పెద్ది స్వప్న నెక్కొండ ఎంపీపీ జాటోత్ రమేష్ నాయక్ మండల పార్టీ అధ్యక్షుడు సంఘాన్ని సూరయ్య సొసైటీ చైర్మన్ మారం రాము స్థానిక సర్పంచ్ పాషా ఎంపిటిసి సుకన్య. రవీందర్ రెడ్డి చెన్నారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబానికి శ్రీనివాస్ పరామర్శ

నవతెలంగాణ-పర్వతగిరి

మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, దామెర సదయ్య తల్లి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా శనివారం కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు జాటోత్ శ్రీనివాస్‌నాయక్ సదయ్య కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతి తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు లచ్చు నాయక్, మండల ఎస్సీ సెల్ అధ్యక్షులు నరకుడు రవీందర్,లింగంపెల్లి కుమార్ రావు, చౌటపల్లి గ్రామ పార్టీ అధ్యక్షులు గడ్డం జనార్దన్, కార్యకర్తలు నరసింహస్వామి,కుమారస్వామి తదితరులు పాల్గొన్నారు.

ఎంఎస్‌పీ మండల కన్వీనర్‌గా రామంచ యేసు

నవతెలంగాణ-వేలేరు

మహజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్పీ) మండల కన్వీనర్ గా మండలం లోని పీచర గ్రామానికి చెందిన రామంచ యేసు మాదిగను నియమించినట్లు ఆపార్టీ జిల్లా ఇంఛార్జి మంద రాజు మాదిగ తెలిపారు. ఈసందర్భంగా రామంచ యేసు మాదిగ మాట్లాడుతూ వేలేరు మండలం లోని ప్రజల సమస్యలపై నిరంతరం పోరాటం చేస్తానని తెలిపారు. అలాగే మహజన సోషలిస్టు పార్టీని బలోపేతం చేసేందుకు కషి చేస్తానని తెలిపారు. నాపై నమ్మకం తో మండల కన్వీనర్ గా నియమించిన పార్టీ అధ్యక్షుడు మంద కష్ణ మాదిగ, జిల్లా ఇంఛార్జి రాజు మాదిగలకు కతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో ధర్మసాగర్, వేలేరు మండలాల ఇంఛార్జులు శాంతిసాగర్ మాదిగ, కనకం రాజయ్య మాదిగ, అక్కల శంకర్ మాదిగ, కళ్యాణ్ మాదిగ తదితరులు పాల్గొన్నారు.

అంగన్వాడి సెంటర్లలో ప్రీ స్కూల్ డే కార్యక్రమం

నవతెలంగాణ-నడికూడ

మండలంలోని చర్లపల్లి గ్రామంలో అంగన్వాడి కేంద్రం 1,2 సెంటర్లలో ప్రీ స్కూల్‌డే కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా గ్రామ సర్పంచ్ చాడ తిరుపతిరెడ్డి హాజరయ్యారు. ప్రీస్కూల్ డే సందర్భంగా అభివృద్ధి పుస్తకాన్ని గ్రామ సర్పంచ్ చేతుల మీదుగా ప్రీస్కూల్ పిల్లలకు అందజేశారు. ఈ అభివద్ధి పుస్తకం పిల్లల అభివద్ధి పెరుగుదల ఎలా ఉన్నది అని తెలుపుతుంది. ప్రీస్కూల్ పిల్లల అభివద్ధిని 3 మూడుసార్లు పరిశీలిస్తారు. ప్రీస్కూల్ విద్య ఉద్దేశం పిల్లల సంపూర్ణ అభివద్ధి, మేధస్సు పెంపొందించడం, బడికి సంసిద్ధులను చేయడం అని అంగన్వాడీ టీచర్స్ వివరించారు. ఈ కార్యక్రమానికి అంగన్వాడీ టీచర్స్ భీముడి లక్ష్మి, నందిపాటి సంధ్యారాణి, కమిటీ సభ్యులు తల్లులు, ఆయాలు పాల్గొన్నారు.

క్షేత్రపర్యటనకు వెళ్లిన ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు

నవతెలంగాణ-సుబేదారి

ఆర్ట్స్ కళాశాల విద్యార్థులు క్షేత్ర పర్యటనకు వెళ్లినారని ప్రిన్సిపాల్ బన్న ఐలయ్య తెలిపారు. శనివారం హనుమకొండ సుబేదారిలోని కాకతీయ విశ్వవిద్యాలయం ఆర్ట్స్అండ్‌సైన్స్ కళాశాల లోని తెలుగు విభాగం ఆధ్వర్యంలో తెలుగు కవుల స్వస్థలాల సందర్శన అంశంపై విద్యార్థులకు తెలుగు కవులపై అవగాహన పెంపొందించడానికి వారి జీవిత చరిత్రను అధ్యయనం చేయడానికి క్షేత్ర పర్యటన ఎంతగానో దోహద పడుతుందని ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల ప్రిన్సిపల్ ఆచార్య బన్న ఐలయ్య అన్నారు. నేటి విద్యార్థులకు కవులు ,వారి రచనలు, జీవన విధానం పై పూర్తి అవగాహన పెంపొందించడం కోసం పాలకుర్తి లోని బొమ్మెర పోతన స్వస్థలానికి వెళ్తున్న విద్యార్థుల పర్యటనను ప్రిన్సిపల్ శనివారం జెండా ఊపి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలుగులో మహాకవి బమ్మెర పోతన అదేవిధంగా పాలకుర్తి సోమనాథుడు సంచరించిన స్వస్థలం బమ్మెరకు వెళ్లి విద్యార్థులు పోతన నివాసం అతని జీవిత చరిత్రను అధ్యయనం చేయడానికి ఈ పర్యటన ఎంతగానో ఉపయోగపడుతుందని, విద్యార్థులు కవుల రచనలు, బొమ్మెర పోతన సామాజిక కోణంలో రచించిన అనేక రచనలను ఆయన జీవన వ్యవస్థపై విద్యార్థులు క్షుణ్ణంగా తెలుసుకోవాలని నొక్కి చెప్పారు. ఈ పర్యటన లో తెలుగు విభాగం అధ్యాపకులు డాక్టర్ చిర్రా రాజు, డాక్టర్ సదాశివ్ వందమంది విద్యార్థులు పాల్గొనడంలో ఉన్నారు.

అర్హులైన ప్రతి ఒక్కరికి ఇళ్ల పట్టాలు అందిస్తాం : ఎమ్మెల్యే అరూరి



నవతెలంగాణ-కాశిబుగ్గ

జీవో 58 ద్వారా అర్హులైన ప్రతి ఒక్కరికి ఉచితంగా ఇళ్ల పట్టాలు అందిస్తామని వర్ధన్నపేట ఎమ్మెల్యే, బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షుడు ఆరూరి రమేష్ అన్నారు. శనివారం గ్రేటర్ వరంగల్ 14వ డివిజన్ లోని కారల్ మార్క్స్ నగర్, చాకలి ఐలమ్మ నగర్, సుందరయ్య నగర్ లలో ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నిరుపేదల సంక్షేమమే బిఆర్ఎస్ ప్రభుత్వ లక్ష్యమన్నారు. 58,59 జీవోల ద్వారా గుడిసె వాసులందరికీ పట్టాలిస్తామని అన్నారు. అందరూ మీసేవ సెంటర్ లో అప్లై చేసుకునే విధంగా చూడాలని స్థానిక నాయకులను ఆదేశించారు. 14వ డివిజన్ విస్తీర్ణంలో చాలా పెద్దదని, ఇక్కడ పేదలు ఎక్కువగా నివసిస్తారని అందువల్ల ప్రత్యేక శ్రద్ధ వహించి కోట్లాది రూపాయల నిధులతో అభివద్ధి పనులు చేసినట్లు తెలిపారు. మెయిన్ రోడ్డు నుండి సుందరయ్య నగర్ కాలనీకి వచ్చే రోడ్డు నిర్మాణానికి రూ.70 లక్షలు మంజూరు చేసినట్లు తెలిపారు. ఇప్పటికే దాదాపు అన్ని కాలనీలలో సిసి రోడ్లు, డ్రైన్లు, ఇంటింటికి మిషన్ భగీరథ నల్లా కనెక్షన్లు, ఇంటి నెంబర్లు ఏర్పాటు చేశామని తెలిపారు. గుడిసె వాసుల సొంతింటి కలను సహకారం చేసే దిశగా నావంతు కషి చేస్తానని, అందుకు మీరంతా అండగా నిలవాలని కోరారు.

కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్య డివిజన్ అధ్యక్షుడు ముడుసు నరసింహ, నాయకులు దుబ్బ శ్రీనివాస్, గంద్రతి భాస్కర్, కేతిరి రాజశేఖర్, జంగం రాజు, కొంగర సుదర్శన్, ఈర్ల రాజేందర్, విజయ, పత్రి సుభాష్, పస్తం యాదగిరి, తాడేం బాబు, కూరతోట సాంబయ్య, కనుకుంట్ల రవి, కుమారస్వామి, నరేష్, రాజు, ముఖేష్, తదితరులు పాల్గొన్నారు.

కాసం సంస్థల మోసాలపై సీబీఐ విచారణ జరిపించాలి

బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్

నవతెలంగాణ-హన్మకొండ



చేనేత వస్త్రాలు అంటూ మిల్లు వస్త్రాలపై నేసిన చీరలను సినీతారలచే మితిమీరిన ప్రచారాన్ని కొనసాగిస్తూ అనేక ఆఫర్లతో మహిళలను, పేద ప్రజలను మోసగిస్తూ మభ్యపెడుతూ ప్రజా ధనాన్ని లూటీ చేస్తున్న కాసం వెడ్డింగ్ మాల్ వారి అనుబంధ వస్త్ర వ్యాపార సంస్థలపై వెంటనే సిబిఐ చేపట్టాలని బీసీ రాజ్యాధికార సమితి వ్యవస్థాపక అధ్యక్షులు దాసు సురేష్ డిమాండ్ చేశారు. శనివారం ఆయన వరంగల్ ప్రెస్‌క్లబ్‌లో విలేకరుల సమావేశంలో మాట్లాడారు. కాసం వెడ్డింగ్ వారి అనుబంధ సంస్థలపై ఢిల్లీలోని చేనేత జౌళిశాఖ కమిషనర్ కు ఫిర్యాదు చేయడంతో అధికార యంత్రాంగం కదిలి గురువారం వరంగల్లోని కాసం వెడ్డింగ్ మాల్ లో తనిఖీలు చేపట్టారని నేరాన్ని అధికారుల సమక్షంలో యాజమాన్యం ఒప్పుకుందని దాసురేష్ తెలిపారు. తాము ఖరీదు చేసిన పోచంపల్లి, ఇక్కత్ చీరను చేనేత వస్త్రం అంటూ నమ్మించి అమ్మినందుకు సంబంధించిన కొనుగోలు రసీదును సహితం అధికారులకు అందించామని అధికారుల సమక్షంలో మాత్రం ఇది మిల్లు వస్త్రం అని కాసం వెడ్డింగ్ యాజమాన్యం అంగీకరించడాన్ని చూస్తే వారు ప్రజలను ఎంత దారుణంగా మోసం చేస్తున్నారనేది తేలికగా అర్థం అవుతుందని తెలిపారు. గడచిన తొమ్మిది సంవత్సరాల కాలంలో కాసం వెడ్డింగ్ మాల్ యాజమాన్యం రాష్ట్రవ్యాప్తంగా అనేక అనుబంధ సంస్థలను నెలకొల్పడం సినీ తారలచే ప్రచారం చేయించడం వార్తా పత్రికలు,టివిలు, హోర్డింగులతో కోట్ల రూపాయల ఖర్చు పెట్టడం ఎలా సాధ్యమవుతుందని ప్రజలు గమనించాలని కోరారు. ప్రజా ప్రయోజనాల దృష్టిలో పెట్టుకొని రాష్ట్ర హైకోర్టు సుప్రీంకోర్టు కూడా ఈ కేసును సుమోటాగా తీసుకుని వెంటనే సిబిఐ దర్యాప్తుకు ఆదరించాలని డిమాండ్ చేశారు. అపరిమిత ఆదాయాన్ని అక్రమంగా సంపాదిస్తున్న కాసం షాపింగ్ యాజమాన్యంపై ఇన్కమ్ టాక్స్ అధికారులు కూడా దాడులు చేయాలని కోరారు. రాష్ట్రంలో ఇంత అవినీతి జరుగుతున్న రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోవడం పట్ల పలు అనుమానాలకు తావిస్తుందని సంబంధిత మంత్రి కేటీఆర్ ప్రతి సోమవారం తాను తొడుగుతున్న చేనేత వస్త్రాలు అసలువో, నకిలీవో చూసుకోవాలని కోరారు. ఇప్పటికైనా ఈ అవినీతి దందాపై రాష్ట్ర ప్రభుత్వం విచారణ జరిపి కాసం వెడ్డింగ్ మాల్ పై చర్యలు తీసుకోవాలని కోరారు లేని పక్షంలో దోసెలు ఎంతటి వారైనా వదిలేలేదని హెచ్చరించారు.

దుద్దిళ్ల కుటుంబాన్ని విమర్శిస్తే ఊరుకోం

మహిళ కాంగ్రెస్ అధ్యక్షురాలు కొండ రాజమ్మ

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిల్ల శ్రీధర్ బాబు,శ్రీపాద ట్రస్ట్ చైర్మన్ శ్రీనుబాబు లపై పై అనుచిత వ్యాఖ్యలు చేసిన మహాదేవపూర్ మండల కేంద్రానికి చెందిన ఓ మహిళ వెంటనే దుద్దిళ్ల కుటుంబానికి క్షమాపణ చెప్పాలని,దుద్దిళ్ల కుటుంబాన్ని విమర్శిస్తే ఊరుకోమని మండల మహిళ కాంగ్రెస్అధ్యక్షురాలు కొండ రాజమ్మ శనివారం ఒకప్రకటనలో పేర్కొన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడారు నిజాయితీ కలిగిన రాజకీయ నాయకుడు దుద్దిళ్ల శ్రీధర్ బాబుని,మతిస్థిమితం కొల్పయి ఆ మహిళ అలా మాట్లాడటం ఆమె విజ్ఞతకే వదిలేస్తున్నట్లుగా తెలిపారు. నోరు ఉందని ఇష్టం వచ్చినట్లు మా నాయకుడు మీద మాట్లాడితే ఊరుకునే ప్రసక్తి లేదని హెచ్చరించారు.సమాజంలో మహిళలకు తమ నాయకుడు గౌరవం ఇస్తున్నారు కాబట్టే ఈరోజు నీ మీద ప్రెస్ మీట్ కాకుండా ప్రెస్ నోట్ తో సరిపెడుతున్నామని చెప్పారు. మాట్లాడిన వాక్యాలను వెంటనే ఉపసంహరించుకోవాలని డిమాండ్ చేస్తున్నాం. లేనియెడల మహిళా కాంగ్రెస్ ఆధ్వర్యంలో నువ్వు మాట్లాడిన మాటలే నీకు రిటర్న్ గిఫ్టుగా ఇస్తామని హెచ్చరించారు.

పంచాయతీ కార్యదర్శులను పర్మినెంట్ చేయాలి

నవతెలంగాణ-ఆత్మకూర్

రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ మేరకు జూనియర్ మరియు అవుట్ సోర్సింగ్ పంచాయితీ కార్యదర్శులను ఎటువంటి షరతులు లేకుండా పర్మినెంట్ చేసి కార్యదర్శులకు న్యాయం చేయాలని రాష్ట్ర సర్పంచుల ఫోరం నాయకులు పర్వతగిరి రాజు ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. శనివారం ఆత్మకూరు మండల కేంద్రంలో విలేకరుల సమావేశంలో పర్వతగిరి రాజు మాట్లాడుతూ పంచాయితి కార్యదర్శులను పర్మినెంట్ చేసి ఉద్యోగ భద్రత కల్పించి పిఆర్సి ప్రకటించాలని, గ్రామ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను పరిష్కరించాలని ఆయన డిమాండ్ చేసారు. శుక్రవారం నుండి జూనియర్ పంచాయితీ కార్యదర్శుల శాంతియుత నిరవధిక సమ్మెకు కాంగ్రెస్ పార్టీ పక్షాన సంపూర్ణ మద్దతు ప్రకటిస్తున్నాట్లు తెలిపారు.గ్రామల్లో అన్ని రకాల సేవలు అందిస్తు ప్రజలకు అందుబాటులో ఉంటున్న గ్రామ పంచాయితీ కార్యదర్శుల సమస్యలను రాష్ట్ర ప్రభుత్వం పట్టించుకోకపోవడంసిగ్గుచేటని మండిపడ్డారు.

అనేక గ్రామల్లో గ్రామపంచాయితీ కార్యదర్శుల సేవలను కేంద్ర ప్రభుత్వం గుర్తించి అనేక అవార్డులు వచ్చాయని అన్నారు.గ్రామలకు అవార్డులు రావడానికి పంచాయితీ కార్యదర్శుల పని తీరేనని గుర్తు చేసారు.వీరికి పనికితగ్గ ప్రతిఫలం ఇవ్వాలని తక్షణమే వీరితో చర్చలు జరిపి న్యాయమైన కోరికలు పరిష్కరించలని అయన ప్రభుత్వాన్ని డిమాండ్ చేసారు. కార్యదర్శులు అధైర్య పడొద్దని రానున్నది కాంగ్రెస్ ప్రభుత్వమేనని రేవంత్ రెడ్డి నాయకత్వంలో కార్యదర్శులను పర్మినెంట్ చేస్తామని భరోసానిచ్చారు.

ఈ కార్యమంలో పాక్స్ చైర్మన్ ఏరుగొండ రవీందర్, ఓబీసీ జిల్లా కోఆర్డినేటర్ చిమ్మని దేవరాజు,మత్స్య శాఖ సొసైటీ చైర్మన్ బయ్యా తిరుపతి,డైరెక్టర్ జయపాల్ రెడ్డి,వర్కింగ్ ప్రసిడెంట్ పరికిరాల వాసు,కుమారస్వామి, కడబోయిన రవి, పూజారి రాము, తనుగుల సందీప్,శ్యామ్,రమేష్, రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలి : జీఎస్ఆర్

నవతెలంగాణ-చిట్యాల



క్రీడాకారులు గెలుపోటములను సమానంగా స్వీకరించాలని గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. చిట్యాల మండల కేంద్రంలో చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ ఆధ్వర్యంలో గత 25 రోజుల నుండి నిర్వహించిన భూపాలపల్లి జిల్లా స్థాయి క్రికెట్ పోటీల ముగింపు కార్యక్రమంలో ముఖ్య అతిథిగా ఆయన పాల్గొని క్రీడాకారులకు మొదటి రెండవ మూడవ బహుమ తులను స్పాన్సర్స్ చేసి రూ.60వేల నగదు బహుమతులను అందజేశారు. జయశంకర్ భూపాలపల్లి జిల్లా స్థాయి చిట్యాల క్రికెట్ ప్రీమియర్ లీగ్ (సీసీపీఎల్) ఫైనల్ మ్యాచ్ శనివారం రాంనగర్ (చిట్యాల) వర్సెస్ సుభాష్ కాలనీ (భూపాలపల్లి)మధ్య జరిగిన పోటీలోరామ్ నగర్ జట్టుపై సుభాష్ కాలనీ(భూపాలపల్లి) జట్టు ఘనవిజయం సాధించింది. ఇందులో మొదటి బహుమతి గెలుచుకున్న సుభాష్ కాలనీ హిట్టర్స్ (భూపాలపల్లి)కి రూ.30వేలు నగదు బహుమతి అందజేశారు. అదేవిధంగా ద్వితీయ బహుమతి గెలుచుకున్న రాంనగర్ లెవన్‌హిట్టర్స్ (చిట్యాల) జట్టుకు రూ.20 వేలు నగదు అందజేశారు. మూడో బహుమతి కొంపల్లి లిటిల్ మాస్టర్స్ (భూపాలపల్లి రూరల్) జట్టుకు రూ.10వేలుఅందజేశారు. అనంతరం గండ్ర సత్యనారాయణరావు మాట్లాడుతూ ఆటలు మానసిక ఉల్లాసానికి దోహదపడతాయని అన్నారు. క్రీడల్లో గెలుపోటములను సమానంగా స్వీకరించాలని కోరారు. ప్రతీ ఓటమి కూడా గెలుపుకు తొలి మెట్టు అని అన్నారు. అనంతరం టోర్నమెంట్ నిర్వాహకులు గండ్ర సత్యనారాయణరావుకు శాలువాతో ఘనసన్మానం చేశారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు గూట్ల తిరుపతి, కాంగ్రెస్ పార్టీ మహిళా జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి, మాజీ జడ్పీటీసీ సభ్యుడు ఓరం సమ్మయ్య, జిల్లా నాయకులు, సీఆర్ పల్లి సర్పంచ్ మోకిరాల మధువంశీకష్ణ, మండల యూత్ కాంగ్రెస్ ప్రెసిడెంట్ బానోత్ శ్రీనివాస్ నాయక్, యూత్ కాంగ్రెస్ ఉపాధ్యక్షులు అల్లకొండ కుమార్ ముఖ్య నాయకులు దొడ్డి కిష్టయ్య, చిలుకల రాజ కొమురు తదితరులు పాల్గొన్నారు.

అంగరంగా వైభవంగా బాలాజీ కళాశాల దినోత్సవ వేడుకలు

నవతెలంగాణ-నర్సంపేట



బాలాజీ విద్యా సంస్థల కళాశాల దినోత్సవ వేడుకలు అంగరంగా వైభవంగా సాగాయి. శనివారం మండలంలోని లక్నెపెల్లి గ్రామంలోని కళాశాల ఆవరణంలో నిర్వహించిన 'ట్రెడిషన్ డే' వేడుకలకు బాలాజీ విద్యా సంస్థల చైర్మన్ డాక్టర్ ఏ.రాజేంద్రప్రసాద్ రెడ్డి, కార్యదర్శి డాక్టర్ జీ.రాజేశ్వర్ రెడ్డి ముఖ్య అతిథిలుగా హాజరైయ్యారు. ఈ వేడుకల్లో విద్యార్థులు, ఉపాధ్యాయులు తెలంగాణ సంస్కృతి సంప్రదాయాలను ప్రతిబింబించేలా బోనాలు, దండియా నృత్య ఆట పాటల ప్రదర్శనలు చేశారు. ఉత్సాహ భరితంగా సాగిన ఈ వేడుకల్లో విభాగాల వారిగా ప్రతిభ కనపర్చిన విద్యార్థులకు పతకాలను బహుకరించారు. వివిధ క్రీడల్లో విజేతలకు బహుమతులను ప్రధానం చేశారు. ఈ కార్యక్రమంలో కళాశాల కోశాధికారి డాక్టర్ జీ.వనజ రెడ్డి, ఏవో ఎస్.సురేష్, అకాడమి కోఆర్డినేటర్ వీ.నారాయణ, ప్రోగ్రాం కన్వీనర్, బిమ్స్ ప్రిన్సిపాల్ డాక్టర్ ఎల్.సంపత్, ఫార్మసీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఏ.శ్యామ్ సుందర్, బీఎడ్ కళాశా ప్రిన్సిపాల్ కే.శ్రీనివాసులు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ భానురేఖ, ప్రొగ్రామ్ కోఆర్డినేటర్ ఎస్.ఫణీంద్ర వివిధ విభాగాధిపతులు, ఫ్యాకల్టీ, విద్యార్థి తల్లిదండ్రులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యే అరూరిని సన్మానించిన పెయింటర్స్ ప్రతినిధులు

నవతెలంగాణ-కాశిబుగ్గ



వర్ధన్నపేట ఎమ్మెల్యే ఆరూరి రమేష్ ను శనివారం రుద్రమదేవి పెయింటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు ఘనంగా సన్మానించారు. 14వ డివిజన్ లోని వలు కాలనీల సందర్శనకు వచ్చిన ఎమ్మెల్యే ఆరూరిని అసోసియేషన్ ప్రతినిధులు సుందరయ్య నగర్ లో కలుసుకొని పెయింటర్స్ ఎదుర్కొంటున్న సమస్యలపై వినతి పత్రం సమర్పించారు. అనంతరం ఎమ్మెల్యే ఆరూరిని స్థానిక కార్పొరేటర్ తూర్పాటి సులోచన సారయ్యలను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో రుద్రమదేవి పెయింటర్స్ అసోసియేషన్ ప్రతినిధులు అడ్డగట్ల రాజేష్,ఎండి.గౌస్, సాత్పాటి సంతోష్, పోలేపాక రమేష్, రంజిత్, శ్రావణ్, వెంకటేష్, సురేష్, తదితరులు పాల్గొన్నారు.

గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్, ఎంఎస్పీ బలోపేతం

నవతెలంగాణ-వేలేరు

గ్రామ స్థాయిలో ఎమ్మార్పీఎస్, మహజన సోషలిస్టు పార్టీలను బలోపేతం చేస్తున్నట్లు ఆపార్టీ జిల్లా ఇంఛార్జి మంద రాజు మాదిగ తెలిపారు. శనివారం వేలేరు మండల కేంద్రంలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ (మిషన్ 50 డేస్) 50 రోజులు పల్లె పల్లెకు కార్యక్రమంలో భాగంగా ప్రతి పల్లెకు వెళ్లి ఎమ్మార్పీఎస్ కమిటీలను వేసి, పార్టీ బలోపేతం చేస్తున్నట్లు తెలిపారు. 29 సంవత్సరాలుగా కొనసాగుతున్న ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ ఉద్యమ ప్రస్థానంలో దేశంలోని అన్ని రాజకీయ పార్టీలు మోసం చేసిన విషయాన్ని గుర్తుపెట్టుకొవాలని మాదిగలను కోరారు. ఇక నుండి మాదిగ, మాదిగ ఉపకులాలను చైతన్యపరిచి ఎస్సీ రిజర్వేషన్ల వర్గీకరణ సాధన, రాజ్యాధికారం దిశగా ఉద్యమం చేస్తామని తెలిపారు. అనంతరం మండలంలోని వివిధ గ్రామాల్లో ఎమ్మార్పీఎస్ గ్రామ కమీటీలను నియమించినట్లు తెలిపారు. గుండ్ల సాగర్ గ్రామ ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా టేకుల శివ, ఎంఎస్పీ అధ్యక్షుడు గా టేకుల రవి, వేలేరు ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడుగా గొర్రె నవీన్ లను నియమించినట్లు తెలిపారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్, వేలేరు మండల ఇంఛార్జిలు బొడ్డు శాంతిసాగర్, కనకం రాజయ్య, ఎంఎస్పీ వేలేరు మండల కన్వీనర్ రామంచ ఏసు,ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ మండల కో కన్వీనర్ కొట్టే కళ్యాణ్, ఎమ్మార్పీఎస్ ధర్మసాగర్ గ్రామశాఖ అధ్యక్షుడు చిలుక రాజు తదితరులు పాల్గొన్నారు.

మృతుల కుటుంబాలకు కడియం పరామర్శ

నవతెలంగాణ-వేలేరు



మండలంలోని మల్లికుదుర్ల లో జడ్పీటీసీ చాడ సరిత అత్త చాడ వినోద, బోల్లెపల్లి కూమారస్వామి, బట్టు మౌనిక ఇటీవలే అనారోగ్యంతో మృతిచెందారు. విషయం తెలిసుకున్న ఎమ్మెల్సీ కడియం శ్రీహరి శనివారం చాడ సరిత విజేందర్‌రెడ్డి, కూమారస్వామి, బట్టు మౌనిక ల కుటుంబాలను పరామర్శించి వారికి తన ప్రగాఢసానుభూతి, సంతాపం తెలిపారు. అనంతరం మతుల చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సర్పంచ్ గొదెల రాజిరెడ్డి, గుజ్జుల రాంగోపాల్‌రెడ్డి, సర్పంచ్ జోడుముతల రమేష్, ఎంపీటీసీ బాల్లె వెంకటేశ్వర్లు, మాజీ సర్పంచ్‌లు విజయపురి మల్లికార్జున్, ఏలూరి వీరయ్య, శంకర్ రావు,మాజీ ఎంపీపీ రవీందర్ యాదవ్, పీఏసీఎస్ డైరెక్టర్ బైరబోయిన గట్టయ్య, మాజీ ఉపసర్పంచ్ లు మారబోయిన రాజు, అంబీరు రవీందర్, నాయకులు ఆవునూరి శ్యామ్ తదితరులు పాల్గొన్నారు.

రోళ్ళకల్‌లో సివిల్ రైట్స్ డే

నవతెలంగాణ-పర్వతగిరి



మండలంలోని రోళ్ళకల్ గ్రామంలో శనివారం పౌర హక్కుల దినోత్సవం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలోని ఎస్సీ కాలనీలో ఉన్నటువంటి నివాస గహాలకు ప్రతి ఒక్కరు కరెంటు మీటర్ అమర్చు కోవాలని తెలిపారు.అలాగే అంటరానితనం చట్టరీత్య నేరం అవుతుందని, ఎవరూ అలాంటి ఆలోచనలకు దూరంగా ఉండాలి అని,సమానత్వ పరిరక్షణకు కషి చేయాలని తెలిపారు.అలాగే ఎస్సీ కాలనీలో పేరుకు పోయిన సమస్యలు ఏవైనా వున్నా సంబంధిత అధికారుల దృష్టికి తీసుకువస్తే సత్వరమే పరిష్కారం దిశగా ముందుకు వెళ్లవచ్చని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కోమి అజ్మీరా, ఎంపిఓ పాక శ్రీనివాస్, ఏపీవో సుశీల్ కుమార్, ఏపిఎం తోటకూరి కృష్ణమూర్తి, ఉప సర్పంచ్, గ్రామ వార్డు సభ్యులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

సివిల్ రైట్స్ డే పేరుతో కాలయాపన...

ప్రతి నెల చివరి రోజున అధికారుల ఆధ్వర్యం లో నిర్వహిస్తున్న సివిల్ రైట్స్ డే కేవలం పేరుకు మాత్రమే అని,కాలయాపన కోసమే తప్పా ఒరిగిందేమీ లేదని విమర్శలు వస్తున్నాయి.ఇప్పటివరకు ఏ గ్రామంలో నైనా ఎస్సీ కాలనీల్లో సమస్యల పరిష్కారం కాలేదని ఎస్సీ కాలనీలో ఉన్న ప్రజలు ఆరోపిస్తున్నారు.ఇప్పటికైనా సంబంధిత అధికారులు పూర్తి స్థాయిలో దష్టి సారించి సమస్యల పరిష్కారం కోసం కృషి చేయాలని,తాత్కాలిక ఏర్పాట్లు కాకుండా పకడ్బందీగా నిర్వహించేందుకు అధికారులు కృషి చేయాలని ఆయా గ్రామాల ప్రజలు కోరుతున్నారు.

గ్రామాల అభివృద్ధి ప్రధాత ఎమ్మెల్యే పెద్ది

నవతెలంగాణ-నల్లబెల్లి

మండలంలోని ప్రతి గ్రామాన్ని 100శాతం సిసి రోడ్ల గ్రామాలుగా తీర్చిదిద్దుతున్న అభివద్ధి ప్రదాత నర్సంపేట ఎమ్మెల్యే పెద్ది సుదర్శన్ రెడ్డి అని మామిండ్ల వీరయ్యపల్లి సర్పంచ్ అమరేందర్, నాగరాజుపల్లి సర్పంచ్ గోనె శ్రీదేవి అన్నారు. మండలంలోని మామిండ్ల వీరయ్య పల్లి గ్రామంలో శనివారం ఎమ్మెల్యే పెద్ది చొరవతో రూ.36 లక్షల నిధులు సమకూర్చి 600 మీటర్ల సిసి రోడ్డు నిర్మాణ పనులను ప్రారంభించారు. అనంతరం మాట్లాడుతూ నర్సంపేట నియోజకవర్గ ఎమ్మెల్యే పెద్ది అన్నిరంగాలలో నర్సంపేట నియోజకవర్గాన్ని అభివద్ధి పదం వైపు నడిపిస్తున్నాడని, ప్రభుత్వం ప్రవేశపెడుతున్న సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు, వార్డుసభ్యులు పాల్గొన్నారు.

దీర్ఘకాలిక చికిత్సతో అదుపులో మధుమేహం

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా

మధుమేహం కలిగిన వారు దీర్ఘకాలిక చికిత్స తీసుకో వడం ద్వారా అదుపులో ఉంచు కోవచ్చునని డాక్టర్ కూరపాటి రమేశ్ తెలిపారు. మధుమేహ హనుమకొండలో వ్యాధిగ్రస్తులకు అవగాహ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ. కాలికి మానని గాయాలైతే చికిత్స నిర్లక్ష్యం చేయడం వలన కాలిని పూర్తిగా తీసివేయడం వంటి విషయాలపై వివరించారు. హైదరాబాద్ నుంచి వచ్చిన ప్రముఖ వాస్కులర్ సర్జన్ డాక్టర్ వెంకటేశ్ బొల్లినేని మాట్లాడుతూ మధుమేహ వ్యాధిగ్రస్తులు కాలికి ఏర్పడిన మానని పుండ్లకి ఇటీవల కాలంలో వచ్చిన నూతన వైద్య విధానంతో నయం చేయవచ్చునని తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో ప్రముఖ ప్లాస్టిక్ సర్జన్ డాక్టర్ లక్ష్మణ్ సాంబారి, డయాబెటాలిస్టు, ఎండ్రోకైనాలజిస్ట్, ఎముకల వైద్య నిపు ణులు, జనరల్ సర్జన్లు, అనస్తీషియా వైద్యులు, జనరల్ ఫిజిషియన్స్ పాల్గొన్నారు.

బాధిత రైతులను వెంటనే ఆదుకోవాలి

నవతెలంగాణ-దామెర

ఇటీవల కురిసిన వడగండ్ల వర్షానికి పలు పంటలు నష్టపోయిన రైతులను వెంటనే ఆదుకోవాలని కాంగ్రెస్ మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి డిమాండ్ చేశారు. మండలంలోని ఓగులాపూర్ గ్రామంలో కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి ఆయన దెబ్బతిన్న పంటలను పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ 2021లో పంటలు నష్టపోయిన రైతులకు ఇటీవల పంపిణీ చేస్తున్న చెక్కులలో ఎన్నో అవకతవకలు జరిగాయని ఈసారైనా సమగ్రంగా సర్వే జరిపించి నిజమైన రైతులకు ఎకరానికి రెండు మూడు వేలు కాకుండా ఎకరానికి 25 వేల రూపాయల చొప్పున నష్టపరిహారం చెల్లించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి దురిశెట్టి బిక్షపతి, సీనియర్ నాయకులు పోచయ్య, దామెర శంకర్, దుబాసి రాజేందర్, కిన్నెర కోటి, కిరణ్ తదితర నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు.

కర్ణాటక ఎన్నికల పరిశీలకునిగా డాక్టర్ రామకృష్ణ

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



కర్ణాటక శాసనసభఎలక్షన్స్ సమీపిస్తున్న తరుణంలో ఎలక్షన్ క్యాంపెనింగ్ నిమిత్తమై ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ద్వారా తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమి టీ గుర్తింపు మేరకు హనుమకొండ జిల్లా ఎస్సీ విభాగం అధ్యక్షులు, పార్ల మెంట్ నాయకులు డాక్టర్ పెరుమాండ్ల రామకృష్ణ కర్ణాటక కుడచి కుడాచి నియో జకవర్గానికి ఎలక్షన్ పరిశీలకునిగా ఎంపిక చేయబడ్డారు.

దీనికి డాక్టర్ రామ కృష్ణ స్పందిస్తూ తెలంగాణ ప్రదేశ్ కాంగ్రెస్ కమిటీ పిసిసి ఆల్ ఇండియా కాంగ్రెస్ కమిటీ ఏఐసీసీనా మీద ఉంచిన నమ్మకాన్ని నిలబెట్టుకుంటూ కర్ణాటకలో కాంగ్రెస్ పార్టీ గెలుపే లక్ష్యంగా నా వంతు బాధ్యతలు చిత్తశుద్ధితో నిర్వహిస్తానని అన్నారు. ఈ బాధ్యతలలో నియమించిన రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే కొప్పుల రాజు రాజేష్ లిలోతియా , రేవంత్ రెడ్డి , బట్టి విక్రమార్క , నాగరి ప్రీతం , నాయిని రాజేందర్ రెడ్డి మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలుపుకుంటున్నానని చెప్పారు.







మత్స్యగిరి ఆంజనేయునికి చందనాభిషేకం

నవతెలంగాణ-శాయంపేట



మండల కేంద్రంలోని మచ్చర్లయ్య గుట్టపై వెలసిన మత్స్యగిరి ఆంజనేయ స్వామికి శనివారం హనుమాన్ భక్తులు చందనాభిషేకం చేశారు. స్వామివారికి ప్రత్యేక పూజలు చేసే నైవేద్యాలు సమర్పించారు. అతి త్వరలో మత్స్యగిరి స్వామి ఉత్సవాలను పురస్కరించుకొని ముందస్తుగా స్వామివారికి చందనం వేసినట్లు భక్తులు తెలిపారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ స్వాములు వడ్డేపల్లి శ్రీనివాస్, రాజు, తిరుపతి, నరేందర్, కుమారస్వామి, తదితరులు పాల్గొన్నారు.

నగరంలో గ్యాంగ్ రేప్ కలకలం

నవతెలంగాణ-హన్మకొండ

హనుమకొండ జిల్లా నగర పరిధిలో వివాహితపై గ్యాంగ్ రేప్ జరిగినట్లు తెలుస్తోంది. హసన్ పర్తి మండలం భీమారం ఏరియా చెందిన ఇద్దరు వ్యక్తులు వివాహిత మహిళను బలవంతంగా ఆటోలో ఎక్కించుకొని నిర్మానుష్య ప్రదేశం తీసుకెళ్లి బలవంతంగా అత్యాచారానికి పాల్పడినట్లు సమాచారం బాధిత మహిళ వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని హన్మకొండ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో వెంటనే స్పందించిన పోలీసులు ఆటో డ్రైవర్ తో పాటు మరో ఇద్దరిని అరెస్టు చేసినట్లు సమాచారం. దీనిపై పోలీసులను వివరణ కోరగా గ్యాంగ్ రేప్ జరిగింది నిజమేనని ఇద్దరూ వ్యక్తులని అరెస్టు చేసి కేసు దర్యాప్తు చేస్తున్నామని తెలిపారు.

నగరంలో నడి బొడ్డున కల్తీ పెట్రోల్ కలకలం

మీడియాపై దురుసుగా వ్యవహరించిన ఇన్చార్జి రాజు

నవతెలంగాణ-హనుమకొండ చౌరస్తా



హనుమకొండ నగరంలో నయింనగర్ ప్రాంతంలో హిందుస్థాన్ పెట్రోలియం పెట్రోల్ కల్తీ.వివరాలు అడుగుతున్న క్రమంలో మీడియా పట్ల దురుసుగా వ్యవహరించిన ఇంచార్జి రాజు నయిమ్‌నగర్‌లోని హెచ్ పీ పెట్రోల్ పంపులో శుక్రవారం రాత్రి 7.30గంటలకు వందరూపాయల పెట్రోల్ పాయించుకున్న ద్వి చక్ర వాహన దారుడు శనివారం ఉదయం నుంచి మొరాయిస్తుండటంతో బైక్ మెకానిక్ చూంస్తే చెక్ చేసిన అనంతరం పెట్రోల్ లో కల్తీ జరిగిందని చెప్పారు.పెట్రోల్ పంపు యాజమాన్యం దృష్టి కీ తీసుకొనిపోయిన వినియోగదారుడు వినియోగదారుడి కీ నిర్లక్ష్యంగా సమాధానం చెప్పిన యాజమాన్యందీనితో ఆందోళనకు దిగిన వినియోగదారుడు ఇదే పెట్రోల్ పంపులులో ఇంతకుముందు కూడా కల్తీ పెట్రోల్ ఘటనజరిగింది, పట్టించుకోని పెట్రోలియం అధికారులు ఇలాగైతే సామాన్యంగా ప్రజలకు చాలాఇబ్బందులకు గురవుతున్నారు ఇలాంటి సంఘటనలు పునరావృతం కాకుండా పెట్రోలియం అధికారులు తగిన చర్యలు తీసుకోవాలి లేకుంటే ఈ ఈ పెట్రోల్ బంకును కును మూసి వేయవలసి వస్తుందని బాధ్యత ఆవేదన.

ఓటర్ జాబితా రూపకల్పనకు అఖిలపక్ష పార్టీ నాయకుల సమావేశం

నవతెలంగాణ-మహాదేవపూర్

రెవెన్యూ డివిజనల్ అధికారి, మంథని ఆదేశాల మేరకుశనివారంఅఖిలపక్ష పార్టీలు నాయకులతో తహశీల్దార్ కార్యాలయంలో మహాదేవపూర్ లో నిర్వహించడం జరిగినది. దీని ముఖ్య ఉద్దేశం నూతన ఓటరు జాబిత-2023 లో నుంచి చనిపోయిన వారి పేర్లను, డబుల్ ఓటర్లను, అదేవిధంగా వేరొక గ్రామంలో నివాసం ఉంటున్న వారి పేర్లను మరియు వివాహము చేసుకుని వెళ్లిపోయిన వారు మొత్తం 629 పేర్లను ఓటర్ల జాబితా నుంచి తొలగించడం జరిగినది ఇట్టి విషయంలో ఏమైనా అభ్యంతరాలు ఉన్నచో తెలియజేయడం కోసం అన్ని పార్టీలతో కోఆర్డినేషన్ సమావేశం నిర్వహించడం జరిగిందిఈ కార్యక్రమంలో తాసిల్దార్ పీ మాధవిడిప్యూటీ తాసిల్దార్ కృష్ణఅఖిలపక్ష నాయకులు పాల్గొన్నారు.

గోవిందరాజుల గుట్ట గోశాలలో ఘనంగా పశుపాలన

నవతెలంగాణ-మట్టెవాడ

మనిషి మనుగడకు ముఖ్య ముఖ్య భూమిక వహించిన పశువులు ఆ ప్రబల్యాన్ని కోల్పోతున్నాయని పశుసంవర్ధక వైద్యులు గద్దల కుమార్ స్వామి అన్నారు. శనివారం గోవిందరాజుల గుట్ట ప్రధాన పూజారులు వరయోగుల శ్రీనివాస స్వామి ఆధ్వర్యంలో ప్రపంచ పశుపాలన దినోత్సవం పురస్కరించుకొని గోవింద రాజుల గుట్ట గోశాలలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆయన పశువులకు ఆహారాన్ని అందించి పశువుల ప్రాముఖ్యాన్ని వివరించారు. ప్రపంచ వ్యాప్తంగా పశువుల ద్వారా పాల ఉత్పత్తితో, ఆరోగ్యాన్ని అందిస్తూ, ఆహార భద్రతకు, ఆర్థిక వ్యవస్థకు ముఖ్య భూమిక వహిస్తున్నాయని అన్నారు. అలాంటి పాడిరంగం పశువుల అనాధారణతో రాను రాను ప్రబా తగ్గిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో గుట్ట గోశాల వ్యవస్థాపకులు వరయోగుల లక్ష్మణస్వామి, కోమల జటబోయిన ప్రభాకర్, యాకయ్య, రాజు, సురేష్ దురిశెట్టి రాగోలు, శ్రీనివాస్ నారాయణ తదితరులు పాల్గొన్నారు.

పోగొట్టుకున్న సెల్‌ఫోన్‌ని తిరిగి అప్పగించిన పోలీసులు

నవతెలంగాణ-నడికూడ

సీఇఆర్ అప్లికేషన్ ద్వారా పోగొట్టుకున్న సెల్ ఫోన్లను తిరిగి బాధితులకు అప్పగించిన పరకాల పోలీస్. వివరాలలోకి వెళ్తే నడకూడ మండలం ధర్మారం గ్రామానికి చెందిన గడల రమేష్ మొబైల్ ఫోన్ పోగొట్టుకోగా సిపి రంగనాథ్ ఇచ్చిన పత్రిక ప్రకటన చూసి అట్టి మొబైల్స్ పోయిందని పరకాల పోలీస్ స్టేషన్లో మీసేవ ద్వారా అప్లికేషన్ చేసుకోగా తెలంగాణ డీజీపీ కొత్తగా లాంచ్ చేసిన సిఈఐఆర్(సెంట్రల్ ఎక్విప్మెంట్ ఐడెంటిటీ రిజిస్టర్) అప్లికేషన్ ద్వారా సిపి రంగనాథ్ ఆదేశాల మేరకు పోగొట్టుకున్న సెల్ ఫోన్ లను కొద్ది క్షణాల్లోనే గుర్తించి బాధితులకు పరకాల సిఐ కిషన్ ఆదేశాల మేరకు ఎస్ ఐ శివకృష్ణ తన చేతుల మీదుగా బాధితునికి సెల్ ఫోన్ అప్పగించారు. పరకాల పోలీసులను అభినందించి కతజ్ఞతలు తెలిపారు. ఈ సందర్భంగా సీపీ ఏవి రంగనాథ్ పర్యవేక్షణలో వరంగల్ కమిషనరేట్లో ఎవరైనా సెల్ ఫోన్ పోగొట్టుకున్నట్లయితే దాని గురించి దిగులుపడవద్దని వెంటనే సిఈఐఆర్ లో డీటైల్స్ నమోదు చేసుకొని పోగొట్టుకున్న సెల్ ఫోన్స్ నీ తిరిగి పొందవచ్చని పరకాల సిఐ కిషన్ తెలిపారు. పరకాల పోలీస్ స్టేషన్ పరిదిలో ఎవరైనా మొబైల్ పోగొట్టుకుంటే వెంటనే మీసేవ ద్వారా దరఖాస్తు అప్లై చేసుకుంటే సిఈఐఆర్ అప్లికేషన్ ద్వారా వెంటనే గుర్తించి ఇస్తామని తెలిపినారు. ఈ కార్యక్రమంలో పరకాల ఎస్ ఐ శివకృష్ణ, కానిస్టేబుల్ రవి,రాజకుమార్ లు పాల్గొన్నారు.

సఖి కేంద్రం సేవలను మహిళలు ఉపయోగించుకోవాలి

నవతెలంగాణ-వేలేరు

సఖి వన్ స్టాప్ సెంటర్ ఆధ్వర్యంలో శనివారం గొల్ల కృష్ణంపల్లిలోని అంగన్వాడీ సెంటర్లో అవగాహన సదస్సు ను నిర్వహించడం జరిగింది. సఖి సెంటర్ వేలేరు కేస్ వర్కర్ వి వినీల మాట్లాడుతూ సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ వారి ఆధ్వర్యంలో సఖి వన్ స్టాఫ్ సెంటర్ నిర్వహించబడుతుందని తెలిపారు. విడిపోయే భార్యాభర్తలను కౌన్సిలింగ్ ద్వారా ఒకటిగా కలపడం చేస్తున్నదని, వరకట్న వేధింపులు, లైంగిక వేధింపులు,ఆడపిల్ల వద్దని అకారణంగా గర్భవిచ్ఛిత్తి చేపించాలని వేధింపులకు గురి చేయడం, ఇతర వేధింపుల పట్ల మానసికంగా కంగి పోయే మహిళలకు,బాలికలకు రక్షణ కల్పించడం కోసం సఖి వన్ స్టాఫ్ కేంద్రం కృషి చేస్తున్నదని తెలిపారు. సమస్యలపై సహాయం కోసం సఖి కేంద్రంకు వచ్చిన మహిళలకు ఉచితంగా కౌన్సిలింగ్ సహాయం , న్యాయ సహాయం, పోలీస్ సహాయం ,వైద్య సహయం, తాత్కాలిక వసతి వంటివి సఖి కేంద్రం ద్వారా అందించ బడుతున్నదని తెలియచేశారు. ఈ అవకాశాన్ని సమస్యల్లో ఉన్న మహిళలు, బాలికలు ఉపయోగించుకోవాలని, అందుకోసం ఫోన్ నెంబర్స్ 0870-2452112 లేదా టోల్ ఫ్రీ నెంబర్ 181 కు ఫోన్ చేయగలరని మహిళలను,పాఠశాల బాలికలకు తెలియజేశారు. ఈ సమావేశంలో ఐసిడిఎస్ సూపర్వైజర్ రమాదేవి, పారామెడికల్ సిబ్బంది కే కరుణ, అంగన్వాడి టీచర్లు, మహిళలు పాల్గొన్నారు.

అంగన్వాడీలో చిన్నారుల సందడి

నవతెలంగాణ-కాటారం

కాటారం మండలం గంగారం గ్రామపంచాయతీ పరిధి అంగన్వాడి కేంద్రం లో శనివారం గ్రాడ్యుయేషన్ డే ను నిర్వహించారు. ఈ సందర్భంగా చిన్నారుల వివిధ వేషధారణ సందడి ఆకట్టుకున్నాయి. ఐసిడిఎస్ సిడిపిఓ రాధిక, అంగన్వాడి సూపర్వైజర్ వీణ సూచనల మేరకు కార్యక్రమం నిర్వహించినట్లు అంగన్వాడి టీచర్లు తెలిపారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మూడు నుండి ఆరు సంవత్సరాల పిల్లలకు అంగన్వాడి కేంద్రాలలో చేర్పించి వారు బడికి వెళ్ళే విధంగా మానసిక శారీరక ఉత్సాహాన్ని కేంద్రాలలో నేర్పింపబడుతుందని వారు తమ ప్రతిభను పెంపొందించుకునేందుకు అంగన్వాడి కేంద్రాలు దోహదపడుతున్నాయని అన్నారు. రెండు సంవత్సరాల పిల్లలను అందరిని అంగన్వాడి కేంద్రాలకు పంపి నట్లయితే అంగన్వాడీలో ఆట పాటల ద్వారా విద్య అందించడం జరుగుతుందని అన్నారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు పిల్లలకు పోషక లోపం లేకుండా నాణ్యమైన విద్యను గర్భిణులకు బాలింతలకు పౌష్టికాహారం అందించేందుకు అంగన్వాడి కేంద్రాలు బలోపేతం చేస్తున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడి టీచర్లు సిహెచ్ సులోచన, ఎస్ వజ్రా దేవి, ఎస్ పుష్పలత, పి సునీత, ఆశాలు కవిత, కాంత, తల్లులు తదితరులు పాల్గొన్నారు.

మహిళ కాంగ్రెస్ కమిటీ ఎన్నిక

నవతెలంగాణ-మల్హర్‌రావు

జాతీయ కాంగ్రెస్ పార్టీ కార్యదర్శి, మంథని ఎమ్మెల్యే దుద్దిళ్ల శ్రీదర్ బాబు ఆదేశాల మేరకు మండల కాంగ్రెస్ పార్టీ మహిళ అధ్యక్షురాలు కొండ రాజమ్మ ఆధ్వర్యంలో మండలంలోని ఆన్ సాన్ పల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ మహిళ నూతన కమిటీ వేసినట్లుగా తెలిపారు.అధ్యక్షురాలుగా దూలం సులోచన, ఉపాధ్యక్షురాలుగా సీలవంతుల స్వరూపం , ప్రధాన కార్యదర్శిగా కోడారి కొమురక్క , కోశాధికారిగా బూడిద భాగ్యమ్మ కార్యదర్శిగా ఐలక్క,అధికారప్రతినిదిగా యదక్క, సలహాదారులుగా వినోద సమ్మక్క, కార్యవర్గ సభ్యులు ఎన్నికయ్యారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు బడితేల రాజయ్య, జిల్లా అధ్యక్షురాలు గుమ్మడి శ్రీదేవి,రాష్ట్ర కార్యదర్శి తిరుపతమ్మ, మహాదేవ్ పూర్ జెడ్పిటిసి గుడాల అరుణ,ఎంపిటిసి స్వప్న, సర్పంచ్ జగన్ నాయక్,భిక్షపతి, మమత పాల్గొన్నారు.

డార్విన్ సిద్ధాంతం తొలగింపు అంటే సైన్స్‌ను సమాధి చేయడమే

డీవైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షులు కోట రమేష్



నవతెలంగాణ-భూపాలపల్లి

డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం అంటే సైన్సును సమాధి చేయడమేనని డివైఎఫ్ఐ రాష్ట్ర అధ్యక్షుడు కోట రమేష్ అన్నారు. శనివారం జిల్లా కేంద్రంలోని శ్రామిక భవనంలో జరిగిన డివైఎఫ్ఐ జిల్లాస్థాయి సమావేశానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరై మాట్లాడారు. పదవ తరగతి సీబీఎస్ ఈ పాఠాల నుండి డార్విన్ సిద్ధాంతాన్ని తొలగించడం అంటే న్సు సమాధి చేయడమేననిమానవ పరిణామ క్రమాన్ని తప్పబట్టి ప్రజల్లో విద్యార్థుల్లో యువజనల్లో ఢవిశ్వాసాలనుపెంపొందించే విధంగా బిజెపి మోడీ ప్రభుత్వం కుట్ర చేస్తుందని మండిపడ్డారు. విద్యారంగంపై ఆర్ఎస్ఎస్ డైరెక్షన్లో బిజెపిమోడీ ప్రభుత్వం దాడి చేస్తుందని దేశాన్ని మూఢత్వం లోకి నెట్టి విద్య కాషాయీకరణ వైద్య ప్రైవేటీకరణ చేస్కొర్తి యువకుల్ని ఉన్మాదులుగా తయారుచేసి ఈ దేశాన్ని అజ్ఞానం వైపు నడిపించే కుట్ర చేస్తుందనిఆయన అభిప్రాయం వ్యక్తం చేశారు. సైన్స్ పాఠాలు లేకపోతేదేశం మూఢత్వం వైపు నడుస్తుందని సైన్స్ చరిత్రలను వాస్తవాలను మళ్లీ తిరిగి పాఠాలలో పునరుద్ధరణ చేయాలని సైన్స్ పై జరుగుతున్న దాడిని మేధావులు, ప్రజాస్వామికవాదులు విద్యార్థియువజన సంఘాల నాయకులు ఖండించాలని పిలుపునిచ్చారు. భవిష్యత్ తరాలను విజ్ఞానం వైపు నడిపించేందుకు కేంద్ర బిజెపి మోడీ సర్కారుకు బుద్ధి చెప్పే విధంగా ప్రతి ఒక్కరు కృషి చేయాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో డివైఎఫ్ఐ జిల్లా అధ్యక్ష కార్యదర్శులు పసుల వినయ్, శ్రీకాంత్, నాయకులు నవీన్, ప్రవీణ్, స్వర్ణలత ,కవిత, నీలిమ, రజిత ,కళ్యాణి ,సుజాత, హకీంసరిత ,లావణ్య ,స్రవంతి, దేవరాజు వెంకటరమణ, క్రాంతి, రఘు తదితరులు పాల్గొన్నారు.

మహిళలు అన్నిరంగాల్లో రాణించాలి : ఎమ్మెల్యే గండ్ర

నవతెలంగాణ-రేగొండ

మహిళలు సాధికారత సాధిస్తూ అన్ని రంగాల్లో రాణించాలని భూపాలపల్లి ఎమ్మెల్యే గండ్ర వెంకటరమణరెడ్డి అన్నారు. శనివారం మండలంలోని దమ్మన్నపేట రైతు వేదిక భవనంలో స్థానిక సర్పంచ్ నడిపెల్లి శ్రీనివాసరావు ఆధ్వర్యంలో నేషనల్ అకాడమీ ఆఫ్ కన్స్ట్రక్షన్ సంస్థ ఆధ్వర్యంలో రాయపల్లి, దమ్మన్నపేట మహిళలకు మూడు నెలల కుట్టు మిషన్ శిక్షణ అనంతరం కుట్టు మిషన్లు సర్టిఫికెట్ల పంపిణీ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా ఎమ్మెల్యే గండ్ర హాజరై మహిళలకు కుట్టు మిషన్లు సర్టిఫికెట్లు అందజేశారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే గండ్ర మాట్లాడుతూ మగవారికి సమానంగా మహిళలు ఈరోజు అన్ని రంగాల్లో రాణిస్తున్నారని అన్నారు. టైలరింగ్ రంగంలో మహిళలు నైపుణ్యతతో ఎదిగి ఆర్థికంగా బలపడాలని సూచించారు. ఈరోజు మార్కెట్లో రెడీమేడ్ దుస్తులకు ఉన్న డిమాండ్‌వేరే వాటికి లేదన్నారు. మహిళలు కుట్టు మిషన్, ఎంబ్రాయిడరీ, జాకెట్లపై డిజైన్లతో నైపుణ్యత ఉన్నచో ఈరోజు ఆర్థికంగా సంపాదించుకోవచ్చని సూచించారు. ఐదుగురు మహిళలు కలిసి టైలరింగ్ షాప్ ఏర్పాటు చేసుకుని ఇతర మహిళలకు కుట్టు మిషన్లు నేర్పించడంతోపాటు, రెడీమేడ్ దుస్తుల కంపెనీ నుండి ఆర్డర్లపై కుట్టి ఇచ్చే సౌకర్యం ఏర్పడుతుందని అన్నారు. ప్రభుత్వం మహిళలకు కల్పిస్తున్న అవకాశాలను ప్రతి మహిళ సభ్యులు సద్వినియోగం చేసుకోవాలని ఆయన అన్నారు. డిగ్రీ చదువుతున్న పిల్లలు కూడా కుట్టు మిషన్ నేర్చుకోవడం చాలా సంతోషదాయకంగా ఉందని అన్నారు. మహిళలకు కుట్టు మిషన్ నేర్పి వారికి కుట్టుమిషన్లతోపాటు సర్టిఫికెట్లు అందించిన నాక్ సంస్థ సభ్యులను



ఎమ్మెల్యే గండ్ర అభినందించారు. రానున్న రోజుల్లో మండలంలో మరికొన్ని గ్రామాలలో ఇలాంటి కార్యక్రమాలను చేపట్టాలని సూచించారు.

ఈ కార్యక్రమంలో ఎంపీపీ లక్ష్మీ రవి పిఎసిఎస్ చైర్మన్ నడిపెల్లివిజన్ రావు, రైతు సమన్వయ సమితి జిల్లా కోఆర్డినేటర్ మహేందర్ జెడ్పి కోఆప్షన్ సభ్యులు రహీం, ఎంపీటీసీలు శ్రీధర్ గౌడ్, ప్రతాపరెడ్డి, రేగొండ గోరుకొత్తపల్లి మండల అధ్యక్షులు అంకం రాజేందర్ మట్కా సంతోష్, సర్పంచులు నారాయణరెడ్డి సంతోష్ నాక్ సంస్థ సభ్యులు జగదీష్ కుమార్, వినోద, రమేష్ బి ఆర్ఎస్ నాయకులు కొలెపాక బిక్షపతి, రజినీకాంత్, భద్రయ్య రాజయ్య రవి సామ్రాట్ రమణారెడ్డి, ప్రశాంత్ వివిధ గ్రామాల సర్పంచులు ఎంపీటీసీలు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

నిధులన్నీ కేంద్రానివే : బీజేపీ



నవతెలంగాణ-భూపాలపల్లి

తెలంగాణ రాష్ట్రంలో అభివద్ధికి కేటాయించే నిధులు అన్ని కేంద్రానివేనని బిజెపి రాష్ట్ర కార్యవర్గ సభ్యురాలు చందుపట్ల కీర్తి రెడ్డి అన్నారు. శనివారం బిజెపి జిల్లా కార్యాలయంలో బిజెపి జిల్లా అధ్యక్షుడు కన్నం యుగంధర్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆమె మాట్లాడారు. సబ్కా సాత్ సబ్కా వికాస్‌అనే నినాదంతో బిజెపి ప్రభుత్వం దేశ ప్రజలందరినీ కలుపుకుపోతుందన్నారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్ర అభివద్ధికి నిధులను కేటాయించడం లేదని అసత్యపు ఆరోపణలు చేస్తున్నదని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం రాష్ట్రంలోని అంగన్వాడి, ప్రైమరీ హెల్త్ సెంటర్లకు ప్రత్యేక నిధులను కేటాయిస్తున్నారని వివరించారు. కేంద్రం సింగరేణి కార్మికుల కోసం 1680 కోట్లను కేటాయించిందని పేర్కొన్నారు. సింగరేణి ని కేంద్ర ప్రభుత్వం ప్రైవేటీకరణ చేస్తుందంటూ టిఆర్ఎస్ నాయకులు అబద్ధపు ప్రచారాలు చేస్తుందన్నారు. పండిత్ సర్వేపల్లి రాధాకృష్ణ జయంతి సందర్భంగా ప్రధానమంత్రి నరేంద్ర మోడీ దేశవ్యాప్తంగా స్కూల్ ఫర్ రైజింగ్‌పథకం పేరట 1450 కోట్ల రూపాయలను కేటాయించారని వివరించారు. ఈ మేరకు జయశంకర్ జిల్లాలోని ఆరు స్కూళ్లకు గాను 9 కోట్లను కేటాయించారని తెలిపారు. కెసిఆర్ ప్రభుత్వం ఆర్భాటంగా ప్రవేశపెట్టిన మన ఊరు మన బడి కార్యక్రమం ఏమైందని ప్రశ్నించారు. గొప్పలు చెప్పుకున్న ముఖ్యమంత్రి జిల్లాకు ఎన్ని నిధులు కేటాయించాలో చెప్పాలని డిమాండ్ చేశారు.

జిల్లాకు ఒక మెడికల్ కాలేజీ ప్రకటించినంత మాత్రాన అభివద్ధి జరిగినట్టు కాదని, విద్యార్థుల సౌకర్యం కోసం పక్కా భవనాలు లేకుండా అరకోరా వసతులతో కాలేజీని ప్రారంభిస్తే విద్యార్థుల భవిష్యత్తు ఏంటని ప్రశ్నించారు. జిల్లా కేటాయించిన మెడికల్ కాలేజీ తో పాటు వంద పడకల ఆసుపత్రికి కేంద్రం నిధులు వస్తున్నాయని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం కేటాయించిన నిధులను రాష్ట్ర ప్రభుత్వం పక్కదారి పట్టిస్తుందని ఆరోపించారు. పీఎం నరేంద్ర మోడీ ప్రత్యక్షంగా దేశ ప్రజలతో మమేకమయ్యే మన్‌కీబాత్ 100వ ఎపిసోడ్ కార్యక్రమాన్ని ప్రజలందరూ చూసి విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. నరేంద్ర మోడీ చేపట్టిన మణికీ బాత్ కార్యక్రమం ప్రపంచంలోనే గొప్పగా నిలిచిపోతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో నాయకులు దొంగల రాజేందర్, ఎరుకల గణపతి, మధుసూదన్ రెడ్డి, నిశీధర్ రెడ్డి, వేషాల సత్యవతి, రామ్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిల నెత్తిన పనిభారం. ..చాలీచాలని వేతనంతో సతమతం



నవతెలంగాణ-నర్సంపేట

పంచాయతీరాజ్ వ్యవస్థను బలోపేతం చేయడంలో కీలకంగా వ్యవహరిస్తున్న జూనియర్ పంచాయతీ కార్యదర్శిలు పని భారంతో సతమతమవుతున్నారు. చాలీచాలని వేతనంతో కుటుంబ పోషణ కష్టతరంగా మారిందని జూనియర్ కార్యదర్శిలు వాపోతున్నారు.. పెరిగిన బాధ్యతల భారం కంటి మీద కునుకు లేకుండా చేస్తుందని, దీనికి తోడూ ఊళ్లలో రాజకీయాల ప్రభావం మానసిక ఒత్తిడికి గురిచేస్తుందని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. గ్రామ స్వరాజ్యం నెలకొల్పడంలో మూల స్థంభాలుగా నిలుస్తూ విధులను చేపట్టడంలో సమర్థత చాటుతున్న జేపీఎస్‌లపై రాష్ట్ర ప్రభుత్వం సవితి తల్లి ప్రేమ చూపుతుందనే విమర్శలు వెలువడుతున్నాయి..36 రకాల విధులను చేపడుతూ సేవలందిస్తున్నా పేస్కేల్ చేయడంలో నిర్లక్ష్యం వహించడం ఎంతవరకు సమంజసమని జేపీఎస్‌లు ప్రశ్నిస్తున్నారు. రాష్ట్ర వ్యాప్తంగా మొదటి నోటిఫికేషన్ ద్వారా నియామకమైన 9,355 మంది జేపీఎస్‌లలో 4 వేల మంది పైగా ఈ నెల ఏప్రిల్ 12 నాటికి నాలుగు సంవత్సరాల ప్రొబేషనరీ కాలం పూర్తి చేసుకున్న వారు ఉన్నారు. మిగతా జేపీఎస్‌ల ప్రొబేషనరీ కాలం మరో కొద్ది నెలల్లో పూర్తి కానుంది. ప్రొబేషనరీ కాలం ముగిసి నాలుగేండ్లు గడిచినా డిక్లరేషన్ ప్రకటించి రెగ్యూలరైజ్ చేయకుండా ప్రభుత్వం కాలయాపన చేస్తుండడంపై సర్కార్‌పై ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. ఉద్యోగ నియామకం సమయంలో చేసుకున్న ఒప్పందం ప్రకారం ప్రొబేషనరీ కాలం ముగిసిన వెంటనే పేస్కేల్ వర్తింపజేయాలి. ఇప్పటి వరకు ప్రభుత్వం విధానపరమైన నిర్ణయం ప్రకటన చేసింది లేదు.

ఈ నేపథ్యంలో రెగ్యూ లరైజ్ చేసి పేస్కేల్ వర్తింపజేయాలనే ప్రధాన డిమాండ్‌పై రాష్ట్ర వ్యాప్తంగా తెలంగాణ పంచాయతీ సెక్రటరీ ఫెడరేషన్ (టీపీఎస్ఎఫ్) ఆధ్వర్యంలో జేపీఎస్‌లు సమ్మె బాట పట్టారు. ప్రభుత్వం తక్షణమే జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్‌లను పరిష్కరించాల ని పలు ఉద్యోగ సంఘాలు కూడా మద్దతు ప్రకటించాయి.

మోపడంతా పని భారంతో సతమతం..

రాష్ట్ర ప్రభుత్వ మార్గనిర్దేశకత్వంలో 5 విడతలుగా విజయవంతంగా నిర్వహించి పల్లెల రూపురేఖలు మార్చుటలో కార్యదర్శిల పాత్ర కీలకమనే చెప్పాలి. పల్లె ప్రగతి కార్యక్రమాలను విజయవంతంగా కొనసాగడానికి జేపీఎస్‌లు విధులను సమర్థవంతంగా చేపడుతున్నారు.పెరిగిన పని భారం.. సరైన వేతనం కొరవడి..పెరిగన రాజకీయ ఒత్తిళ్ల వెరసి జేపీఎస్‌లు మానసిక ఆందోళనకు గురైఉద్యోగాలు అర్థాంతరంగా విడిచి నిరుద్యోగులుగా మారుతున్నారు.

జేపీఎస్‌ల విధులు-బాధ్యతలు

హౌస్‌టాక్స్ కలెక్షన్, సానిటేషన్, వాటర్ మెయింటెనెన్స్, స్ట్రీట్ లైట్స్ మెయింటెనెన్స్, గ్రామ సభలు నిర్వహణ, పంచాయతీ సమావేశాలు, ధృవీకరణ పత్రాలు జారీ (డెత్, బర్త్, మ్యారేజ్.. పా టు ధ్రువీకరణ పత్రాలు), రికార్డుల నిర్వహణ(జీపీ-42 రిజిష్టర్స్, హరితహారం-7, ఎంజీఎన్ఆర్ ఈజీఎస్-7, ఆర్వోఎఫ్ఆర్-4) ప్లాంటేషన్, వాటరింగ్, ఉపాధి హామీ వర్క్స్, నర్సరీ మెయింటెన్, క్రీడా ప్రాంగణం ఏర్పాట్లు, పల్లె వనం మెయింటెన్, క్రిమాటోరియ, డంపింగ్ యార్డ్ మెయింటనెన్స్, కంపోస్ట్ ప్రిపరేషన్ చేపించడం, గ్రామంలో సమస్యలు...తీర్చడం, పెన్షన్ ఇవ్వడం, చెక్కుల జారీ, మండల, జిల్లా స్థాయి సమావేశాలకు హాజరు, ఆడిట్ వర్క్స్ (ఈజీఎస్,జీపీ), వివిధరకాల అనుమతిల జారీ (భవన నిర్మాణాలు), ఆన్‌లైన్ వర్క్స్, ఇతర జీపీ పనులు, కంటివెలుగు కార్యక్రమంతో పాటు, గిరివికాస్ లాంటి ఎన్నో పథకాలకు డాకుమెంట్స్ కలెక్షన్, స్వచ్ సర్వేక్షన్ (ఎస్‌బీఎం), ప్రభుత్వం నిర్దేశించిన ఇతర సర్వేలు, పోడు భూముల సర్వే, వోడీఎ ఫ్ పనులు, బీఎల్‌వోల విధులు, మేనేజ్‌మెంట్ డ్యూటీస్, వరద ప్రభావిత ప్రాంతాలలో తగు చర్యల డ్యూటీలు, బతుకమ్మ చీరల పంపిణీ, ఇందిరా క్రాంతి పథకం పనులు, సీజనల్ వ్యాధులపై అవగాహన-క్యాంప్‌ల ఏర్పాట్లు, డ్రై డే నిర్వహణ 33.టీచ్ వన్ ఈచ్‌వన్, డ్రాప్ అవుట్ సర్వే ఎన్నికల విధులు, ఇతర అత్యవసర, సాధారణ శాఖల పనుల బాధ్యతలు..

ప్రొబేషనరీ కాలం డిక్లరేషన్ ప్రకటించాలి..రెగ్యూలరైజ్ చేయాలి-వాసం శ్రీధర్, అకులతండా జేపీఎస్, నర్సంపేట మండలం

రాష్ట్ర పంచాయతీరాజ్ శాఖ జారీ చేసిన నోటిఫికేషన్ ద్వారా నియామకమయ్యాం.. గ్రామాలను అభివృద్ధి పర్చడంలోనూ అప్పగించిన అన్ని రకాల బాధ్యతలను నిర్వహించాం. అగ్రిమెంట్ ప్రకారం మూడేండ్లు ప్రొబేషనరీ కాలం పూర్తి చేశాము, తదుపరి యేడాది పొడిగించగా కూడా విధులను నిర్వర్తించాము. ఇప్పటి వరకు డిక్లరేషన్ చేయలేయకపోవడం సరైంది కాదు. వెంటనే ప్రభుత్వం రెగ్యూలర్ ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్ వర్తింపజేయాలి. పొడిగించినయేడాది అదనంకాలాన్ని సర్వీసులో చేర్చాలి.

పల్లె ప్రగతిలో జేపీఎస్‌ల సేవలను గుర్తించి రెగ్యూలరైజ్ చేయాలి-ఎండీ.శంశూద్దిన్, పాతముగ్దుపురం, నర్సంపేట మండలం

ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పల్లె ప్రగతి కార్యక్రమాన్ని జేపీఎస్‌లుగా విజయవంతం చేస్తూ సేవలను సమర్థవంతంగా అందిస్తూ గ్రామాభివృద్ధిలో కీలకపాత్ర పోషిస్తున్నాం.పని ఒత్తిడి వల్ల మానసికంగా ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. సరైనవేతనం లేదు. ఎంతకాలం ప్రొబేషనరీ ఉద్యోగు లుగా విధులు చేపట్టాలి..? వెంటనే జేపీ ఎస్‌లను రెగ్యూలర్ ఉద్యోగులుగా గుర్తించి పేస్కేల్ ప్రకటించాలి.

జేపీఎస్‌ల న్యాయమైన డిమాండ్‌లను సాధించే వరకు సమ్మె- కాసుల రాంబాబు, జేపీఎస్‌ల సంఘం ఖానాపురం మండల అధ్యక్షులు

గ్రామాభివృద్ధికై పాటుపడుతూ అనేక సేవలను అందిస్తున్న జేపీఎస్‌ల పట్ల ప్రభుత్వం చిన్నచూపుగా వ్యవహరించడం సరైంది కాదు. చాలీచాలని వేతనం, పని భారంతో ఇబ్బందులు ఎదుర్కొంటున్నాం. గ్రామంలో మంచినీటి సరఫరా, విద్యుత్ దీపాలు, పారిశుధ్యం, గ్రీనరీ, డంపింగ్ యార్డు, క్రిమిటోరియం వంటి నిర్వహనతో పాటు ప్రభుత్వం అప్పగించిన అనేక విధులను చేపడుతున్నాం. నాలుగేండ్లు పూర్తిఅయినా ఇంకా ప్రొబేషనరీ డిక్లరేషన్ చేయలేదు. వెంటనే రెగ్యూలరైజ్ చేసి పేస్కేల్ ప్రకటించి, అగ్రిమెంట్‌కు భిన్నంగా పొడిగించిన యేడాది అదనపు కాలాన్ని కూడా సర్వీసులో వర్తింపజేయాలి. పరిష్కరించే వరకు సమ్మె కొనసాగుతుంది.

సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ అమలు చేయాలి : జీఎం

నవతెలంగాణ-కోల్‌బెల్ట్



సింగరేణిలో గని ప్రమాదాల నివారణకు సేఫ్టీ మేనేజ్మెంట్ ప్లాన్ (ఎస్ఎంపి)ని అమలు చేయాలని కే. గురవయ్య జీఎం అన్నారు. శనివారం జయశంకర్ జిల్లా కేంద్రంలోని సింగరేణి భూపాలంపల్లి ఏరియా జీఎం కార్యాలయంలో జీఎం బళ్లారి శ్రీనివాసరావు అధ్యక్షతన అన్ని రీజియన్ల సేఫ్టీ జీఎం లతో నిర్వహించిన సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా అన్ని ఏరియాల రక్షణ, సింగరేణి ఉద్యోగులు ప్రమాదవశాత్తు ప్రమాదానికి గురై ఆసుపత్రిలో చికిత్స పొందుతున్నప్పుడు వారి పరిస్థితులు ఎప్పటికప్పుడు తెలుసుకోవడం, తదుపరి చర్యలు తీసుకోవడం అంశాలపై సమీక్షించారు. అనంతరం గురువయ్య మాట్లాడుతూ సింగరేణి అన్ని విషయాల్లో పురోగతి సాధించినప్పటికీ రక్షణ విషయంలో మాత్రం వెనుకబడి ఉందని, ప్రమాద రహిత సింగరేణిగా సంస్థను తీర్చిదిద్దడానికి ఉద్యోగులంతా సమిష్టిగా కృషి చేయాలని, జీరో హాని- జీరో యాక్సిడెంట్ పొటెన్షియల్ సాధించడానికి తీసుకోవాల్సిన చర్యలపై విస్తత చర్చ జరిపారు. ఈ కార్యక్రమంలో జాన్ ఆనంద్ (జీఎం సేఫ్టీ బెల్లంపల్లి), ఎస్ సాంబయ్య (జీఎం సేఫ్టీ రామగుండం), ఆర్ నాగేశ్వరరావు (జీఎం సేఫ్టీ కొత్తగూడెం), జీఎల్ ప్రసాద్ ఏఎస్ఓ భూపాలపల్లి, అన్ని ఏరియాలో సేఫ్టీ ఆఫీసర్లు, యాక్సిడెంట్ ఓపి డాక్టర్లు పాల్గొన్నారు.

జేపీఎస్, ఓపీఎస్ లను వెంటనే రెగ్యుల రైజ్ చేయాలి

నవతెలంగాణ-టేకుమట్ల

జూనియర్, అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణ రావు అన్నారు. పంచాయతీ కార్యదర్శులను రెగ్యులరైజ్ చేయాలని మండలంలో పంచాయతీ కార్యదర్శులు చేస్తున్న నిర్వాదిక సమ్మె శనివారానికి రెండవ రోజుకు చేరింది. ఈ సందర్భంగా పంచాయతీ కార్యదర్శులకు భూపాలపల్లి నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జి గండ్ర సత్యనారాయణరావు మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పల్లెల అభివద్ధికి నిత్యం కృషి చేస్తున్న జూనియర్, అవుట్సోర్సింగ్ పంచాయతీ కార్యదర్శుల పట్ల ప్రభుత్వం నిర్లక్ష్యం సరికాదని నాలుగు సంవత్సరాల ప్రొబేషనర్ సర్వీసును గుర్తించి తక్షణమే రెగ్యులరైజ్ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు.

సుమారుగా రాష్ట్రవ్యాప్తంగా తొమ్మిది వేల మంది పంచాయతీ కార్యదర్శులు ఉన్నారని జీవో నంబర్ 26 ప్రకారం వారి అందరిని రెగ్యులర్ ఉద్యోగులుగా గుర్తించాలన్నారు. ప్రభుత్వ కార్యక్రమాలైనా జాతీయ ఉపాధి హామీ పనులు, డంపింగ్ యార్డ్, ఇంకుడు గుంతలు, మరుగుదొడ్లు, పల్లె ప్రకతి వనాలు, క్రీడా ప్రాంగణాలు, స్వచ్ఛభారత్ పనుల్లో గ్రామాలను అభివద్ధి పతంలో నడిపి జాతీయ, రాష్ట్ర,జిల్లా స్థాయిలో అవార్డు అందుకోవడంలో ముఖ్య భూమిక పోషించిన పంచాయతీ కార్యదర్శులను ప్రభుత్వం వెంటనే రెగ్యులరైజ్ చేయాలని కాంగ్రెస్ పార్టీ ఎల్లవేళలా పంచాయతీ కార్యదర్శులకు రెగ్యులరైజ్ అయ్యేంతవరకు అండ ఉంటుందని ఆయన అన్నారు.

ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు కోటగిరి సతీష్ గౌడ్, యువజన కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు బండ శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల నాయకులు ఓరం సమ్మయ్య, మోతె రాజమౌళి, తిప్పనమేని బాలయ్య, శాస్త్రాల కిరణ్, యువజన కాంగ్రెస్ నాయకులు బోండ్ల మహేష్,వైనాల యశ్వంత్, కొడగాని అనిల్,రాజేష్ తదితరులు పాల్గొన్నారు.

సంతకాల ఫోర్జరీలో ఇద్దరు రైల్వే అధికారుల బదిలీ

నవతెలంగాణ-కాజీపేట

కాజీపేట రైల్వే జంక్షన్ పరిధిలోని రైల్వే క్రెడిట్ కో- ఆపరేటివ్ సొసైటీలో ఫోర్జరీ సంతకాలతో లోన్ ఋణాలు ఇవ్వడం జరిగిందని ఇద్దరి ఉద్యోగులను బాధ్యులను చేస్తూ సంబంధిత అధికారులు బదిలీలు చేసిన సంఘటన ఆలస్యంగా వెలుగు చూసింది. రైల్వే కార్మికుల విశ్వసనీయ సమాచారం మేరకు సికింద్రాబాద్లో సీ అండ్ డబ్ల్యు రైల్వే డిపోలో విధులు నిర్వర్తించే ఓ కార్మికుడు ఫోర్జరీ సంతకాలలతో ఫిబ్రవరి 18న స్థానిక సీసీఎస్ లోన్ (ఋణం) పొందాడన్నారు. అట్టి కార్మికుడికి షష్యూరిటీగా ఉన్న మరో కార్మికుడు తాను ఎవ్వరికి లోను షష్యూరిటీ పడలేదని ఇట్టి విషయం పై విచారణ జరుపాలని ఇటీవల రైల్వే విజిలెన్స్ అధికారులకు ఫిర్యాదు చేశారని తెలిపారు. దీంతో విచారణ జరిపిన రైల్వే విజిలెన్స్ అధికారులు ఫోర్జరీ సంతకాలతో లోను (ఋణం) ఇవ్వడం నిజంగానే జరిగిందని నిర్ధారణకు వచ్చారని చెప్పారు. ఆ రిపోర్టును సంబంధిత అధికారులకు పంపించడంతో కాజీపేట సీసీఎస్ లో విధులు నిర్వర్తిస్తున్న ఒక రైల్వే ఓఎస్, మరోకరు క్లర్క్ ను ఇద్దరిని ఫోర్జరీ లోను బాధ్యులు చేస్తూ ఈ నెల 27న సంబంధిత అధికారులు సస్పెండ్ చేశారని తెలిపారు. ఆ అధికారులు తిరిగి సస్పెండన్ను రద్దు పరిచి ఒకరిని తిరుపతికి, మరోకరిని గుంతకల్లు రైల్వే డివిజన్ కు బదిలీ చేసినట్లు సమాచారం.

వివాహ వేడుకలకు హాజరైన జెడ్పీ చైర్మన్లు

నవతెలంగాణ-మహదేవపూర్



కాటారం బీఎల్ఎం గార్డెన్‌లో మహదేవపూర్ బీఆర్ ఎస్ పార్టీ మండల యూత్ అధ్యక్షుడు ఎండి.అలీమ్‌ఖాన్ వివాహ రిసెప్షన్ వేడుకల్లోశుక్రవారం రాత్రి పాల్గొన్న మంథని నియోజకర్గ బీఆర్ ఎస్ పార్టీ ఇంఛార్జి, పెద్దపల్లి జిల్లా పరిషత్ చైర్మన్ పుట్ట మధూకర్, బి.శైలజ, భూపాలపల్లి జిల్లా పరిషత్ చైర్‌పర్సన్ జక్కు శ్రీ హర్షిని రాకేష్‌లు, మహాదేవపూర్ మండల అధ్యక్షులు కాళేశ్వరం దేవస్థానం చైర్మన్ లింగంపల్లి శ్రీనివాసరావు, కాటారం మార్కెట్ కమిటీ చైర్మన్ మమతమనోహర్, మహాదేవపూర్ సర్పంచి శ్రీపతి బాబు, మంథని నియోజక మహిళ అధ్యక్షురాలు గీతాబాయి, మండల అధ్యక్షురాలు స్వప్న మల్లారెడ్డి, పలిమల అధ్యక్షులు తిరుపతి, ఎంపీటీసీలు, సర్పంచులు, నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

టిఏజీఎస్ రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయండి : పోలం రాజేందర్

నవతెలంగాణ-కాటారం

భద్రాచలం పట్టణంలో మే 5, 6న జరిగే తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం (టి ఏజీఎస్) రాష్ట్ర మూడవ మహాసభలను జయప్రదం చేయాలని తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జయశంకర్ భూపాలపల్లి జిల్లా కార్యదర్శి పోలం రాజేందర్ పిలుపునిచ్చారు. శనివారం కాటారం మండలంలోని మద్దులపల్లి గ్రామపంచాయతీ పరిధిలో గ్రామ సర్పంచి గుండపు రమేష్ తో కలిసి గోడ ప్రతులను ఆవిష్కరించారు. , ఈ సందర్భంగా పోలం రాజేందర్ మాట్లాడుతూ దేశంలో, రాష్ట్రంలో ఆదివాసి హక్కుల రక్షణ, రాజ్యాంగం హక్కుల సాధనకై తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం అనుబంధ జాతీయ సంఘం ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ నిరంతరం పోరాడుతుందని వారు తెలియజేశారు. కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి ఆదివాసి ప్రాంతాలలోని అడవులను, సహజ వనరులను, ఖనిజ సంపదను ప్రైవేటు కార్పోరేట్ శక్తులకు దారాదత్తం చేయాలని చూస్తుందని అన్నారు. ఆదివాసుల కన్న తల్లి లాంటి అడవి నుండిదూరం చేసేందుకు నిరంతరం దాడిని కొనసాగిస్తుంది అన్నారు దేశవ్యాప్తంగా అనేక రాష్ట్రాలలో ఆదివాసి హక్కులను కాలరాస్తూ ప్రశ్నించిన వారిని దేశ ద్రోహ కేసులు పెట్టి జైలలో బంధించి వేధిస్తుందని అన్నారు.

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన నుండి పోడు భూములకు హక్కు పత్రాలు ఇస్తామంటూనే ఫారెస్ట్ అధికారులతో దాడులు నిత్యం కొనసాగిస్తూ పోడు భూముల నుంచి ఆదివాసి పేద రైతులను గెంటివేస్తుందని వారు మండిపడ్డారు. కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల ఆదివాసి వ్యతిరేక విధానాలపై చర్చించి ఈ రాష్ట్ర మహాసభలలో కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల విధానాలకు వ్యతిరేకంగా పోరాటాలు రూపకల్పన చేయనున్నట్లు వారు తెలియజేశారు ఈ మహాసభలకు ఆదివాసి అధికార రాష్ట్రీయ మంచ్ జాతీయ నాయకులు బందాకరత్, మీడియం బాబురావు, ముఖ్య అతిథులుగా పాల్గొననున్నట్లు వారు తెలియజేశారు. ఈ జిల్లా నుండి ఆదివాసీ సాంస్కృతిక బందాలు వెళ్ళనున్నట్లు వారు తెలిపారు, రాష్ట్ర మహాసభలకు ముందు రెండు రోజులపాటు మే 3,4తేదీలలో జరిగే సాంస్కృతిక కళా ఉత్సవాలు నిర్వహిస్తున్నామని ఉత్సవాలకు జయశంకర్ భూపాలపల్లి జిల్లాలోని ఆదివాసులందరూ అధిక సంఖ్యలో పాల్గొని జయప్రదం చేయాలని వారు విజ్ఞప్తి చేశారు.

ఈ కార్యక్రమంలో మద్దులపల్లి గ్రామ సర్పంచ్ గుండా రమేష్, తుడుం దెబ్బ జిల్లా ఉపాధ్యక్షులు శంకర్ మల్లేష్, గుండప్ప సంజీవ్, తెలంగాణ ఆదివాసి గిరిజన సంఘం జిల్లా కమిటీ సభ్యులు మద్దుకూరి శ్రీను, ఆదివాసి విద్యార్థి సంఘం నాయకులు కాపుల విజయ్, రమేష్ పోలం ,మహేష్, గోస్కుల సమ్మయ్య గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.